# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## పదిహేనవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 15

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430



islamhouse.com

15

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

قَالَ رَسُوۡلُ اللّٰه: خَيۡرُكُمۡ مَنۡ تَعَلَّمَ الۡقُرۡآنَ وَ عَلَّمَه‘ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)

Reg. No. 2164

# పదిహేనవ భాగం - సుబ్ హానల్లజీ

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

**15**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

قَالَ رُسُوْلُ اللّٰه: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَ عَلَّمَه‘ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వారే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)

Reg. No. 2164

# పదిహేనవ భాగం - సుబ్ హానల్లజీ

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ అజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

**Phone : 94407 24403**

## సూరహ్ బనీ ఇస్రాయీల్

సూరహ్ బనీ ఇస్రాయీల్ మక్కాలో అవతరించింది. ఇందులో 111 వాక్యాలు 12 రుకూలు వున్నాయి.

పరిచయం : ఇస్రాయిల్ అంటే అల్లాహ్ దాసుడు అని అర్థం. ఇది యాఖూబ్ (అ) బిరుదు. ఇతని సంతానాన్ని ''బనీ ఇస్రాయిల్'' అంటారు. ప్రస్తుతం వీరిని యూదులు అంటారు. ఈ సూరాలో యూదులను గురించి ప్రస్తావించ బడింది. మేము అల్లాహ్‌కు ప్రియమైన వారము అందువల్ల అల్లాహ్ మమ్మల్ని శిక్షించడు. మమ్మల్ని నరకంలో ప్రవేశింపచేయడు. మా పాపాలన్నీ క్షమించివేస్తాడు. ఎందుకంటే మా వంశంలో పెద్ద పెద్ద ప్రవక్తలు-ఉద్భవించారు. వారు మా గురించి సిఫారుసు చేస్తారు. అనే ధీమాలో ఉండేవారు.

అల్లాహ్ వారికి ఈ విధంగా సమాధానం ఇచ్చాడు. ''అల్లాహ్ వద్ద వంశాలకు కుటుంబాలకు, ఎలాంటి ప్రాముఖ్యత లేదు. ఎవరైనా సరే విశ్వసించి సత్కార్యాలు చేస్తే సాఫల్యం లభిస్తుంది. విశ్వసించనివారు, సత్కార్యాలు చేయనివారు నరకంలో ప్రవేశిస్తారు. ఇలాంటివారిని ఎవరూ రక్షించలేరు. దీనికి సాక్ష్యంగా అల్లాహ్(త) ప్రపంచంలోనే యూదులను శిక్షించాడు. వారిని ఒకసారి కోతులుగా, పందులుగా మార్చి వేశాడు. యూదులు ప్రపంచంలో ఉపద్రవాలు సృష్టించినప్పుడల్లా అల్లాహ్(త) వారిని శిక్షించాడు.

ఈ సూరాలో యూదులను ముహమ్మద్ (స) ని విశ్వసించమని, ఖుర్ఆన్‌ని విశ్వసించమని, ఖుర్ఆన్ మీకు రుజుమార్గం చూపుతుందని, ఇందులోనే ఉభయలోకాల సాఫల్యం ఉందని బోధించబడింది.

<u>అవిశ్వాసులు, విగ్రహారాధకులు:</u> అవిశ్వాసులను, విగ్రహారాధకులను ఏకత్వంవైపు ఆహ్వానించబడింది. అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని అల్లాహ్ తప్ప సహాయకులెవరూ లేరని విశదపర్చ బడింది. అయినా అవిశ్వాసులు, విగ్రహారాధకులు అల్లాహ్‌కు సాటి కల్పించేవారు. దైవదూతలను అల్లాహ్ కుమార్తెలుగా భావించేవారు. దైవదూతలు అల్లాహ్ కుమార్తెలు కారని, భాగస్వాములు కారని వారు అల్లాహ్ దాసులని సేవకులని విశదపర్చబడింది. ఎల్లప్పుడూ వారు అల్లాహ్‌కు భయపడుతూ ఉంటారని.

అరబ్‌దేశానికి చెందిన అవిశ్వాసులు, విగ్రహారాధకులు అమ్మాయిలను హీన దృష్టితో చూసేవారు. వారిలో ఎవరికైనా అమ్మాయి పుడితే సజీవ ఖననం చేసేవారు. ఇది ఎలాంటి న్యాయం అని అల్లాహ్ ప్రశ్నిస్తున్నాడు ''కుమార్తెలంటే మీ కిష్టం లేదు. మరి అల్లాహ్‌కు అంటగడుతున్నారు. తమ కొరకు కుమారులను ఇష్టపడుతున్నారు. మరి అల్లాహ్‌కొరకు కుమార్తెలను, ఇదెలాంటి న్యాయం ?

### మేరాజ్ సంఘటన

మక్కా చివరి దశలో మేరాజ్ సంఘటన జరిగింది. మక్కా చివరిదశలో ఖదీజతుల్ కుబ్‌రా మరణించారు. అదే విధంగా చిన్నాన్న అబూతాలిబ్ కూడా మరణించారు. వీరిద్దరూ ప్రవక్త(స)కు ఎంతో సహాయం చేసేవారు. వీరిద్దరి అండవల్ల ఎవరూ ప్రవక్త(స)పై చేయి చేసుకునేవారు కాదు.

అబూతాలిబ్ మరణించిన తర్వాత అబూలహబ్ బనూహాషిమ్ నాయకుడని అయిపోయాడు. ముహమ్మద్‌ని నేను నా కుటుంబంనుండి తీసివేశానని, ఎవరైనా అతన్ని కొట్టవచ్చని, మేము అతని వెంటలేమని అబూలహబ్ ప్రకటించాడు.

ఇలాంటి పరిస్థితుల్లో మక్కాలో ప్రవక్త(స) [illegible] సహకారాలందించేవారు ఎవరూ లేకపోయారు. అందువల్ల ప్రవక్త(స) తాయిఫ్ వెళ్ళారు. కాని తాయిఫ్ [illegible] ప్రవక్త(స)పై రాళ్ళ వర్షం కురిపించారు. దానివల్ల ప్రవక్త (స) గాయపడి స్పృహ కోల్పోయారు. మళ్ళీ మక్కా [illegible]. చాలా ఆందోళన చెందేవారు. ఇలాంటి పరిస్థితుల్లో మేరాజ్ సంఘటన జరిగింది. ఇందులో అల్లాహ్(త) [illegible](స) ను ఓదార్చాడు. ఇంకా ప్రవక్త(స)కు సాఫల్య శుభవార్తను తెలియచేశాడు.

మేరాజ్ సంఘటనలో మరియు బైతుల్ ముఖద్దస్ ముస్లిముల ఆధిపత్యం వస్తుందని, కాబతుల్లాహ్ బాధ్యతలను విగ్రహారాధకుల నుండి వెనక్కి తీసుకొని, [illegible] కాబతుల్లా మరియు బైతుల్ ముఖద్దస్ బాధ్యతలను యూదులనుండి వెనక్కి తీసుకొని ముస్లిములకు అప్పగించడం జరుగుతుందని, ముస్లిములు సాఫల్యం పొందుతారని, అవిశ్వాసులు, విగ్రహారాధకులు, యూదులు ఓటమి చవి [illegible] శుభవార్త ఇవ్వబడింది.

## 1-22 అనువాదం :

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో.

ఒక రాత్రిమస్జిదెహరామ్ నుండి మస్జిదె [illegible] తీసుకుపోయిన ఆయన పరిశుద్ధుడు. దాని [illegible] మేము శుభవంతం చేసి ఉంచాము. మేము [illegible] కొన్ని సూచనలను చూపడానికి, నిస్సందేహంగా ఆయన అన్నీ వినేవాడు. అన్నీ చూసేవాడూను. (2) మేము ఇంతకుముందు మూసాకు గ్రంధాన్ని [illegible]. దానిని ఇస్రాయిల్ సంతతికి మార్గదర్శక [illegible] చేశాము. మీరు నన్ను తప్ప మరెవ్వరినీ [illegible] చేసుకోవద్దు అనే ఆజ్ఞతో (3) మేము [illegible] పాటు ఓడలోనికి ఎక్కించిన వారి సం[illegible]. నిస్సందేహంగా అతను ఒక కృతజ్ఞతగల [illegible] (4) మేము గ్రంధంలో ఇస్రాయిల్ సంతతిని [illegible] రండుసార్లు సంక్షోభాన్ని సృష్టిస్తారు. [illegible] ప్రదర్శిస్తారు. అనే విషయాన్ని గు[illegible] హెచ్చరించాము. (5) చివరకు వారిలో [illegible] ధురహంకారం వ్యక్తమయినపుడు [illegible] ఎదుర్కొనడానికి మేము మహాబలవం[illegible] దాసులను లేపాము. వారు మీ దేశంలో [illegible] అన్నివైపులా వ్యాపించారు. ఇదొక వాగ్దానం [illegible] సరిగా నెరవేర్చబడవలసి వుండింది. (6) [illegible] మేము మీకు వారిపై ప్రాబల్యం వహించే [illegible] కల్పించాము. సంపదతోనూ, సంతానంతో [illegible] సహాయపడ్డాము. మీ సంఖ్యను పెంచాము. (7) [illegible]



మంచిని చేస్తే అది మీకే మంచిది. చెడును చేస్తే అది మీకు మీరే చెడును చేసుకున్నట్లు. రెండవ వాగ్దానం నెరవేర్చ వలసిన సమయం ఆసన్నమైనప్పుడు మేము ఇతర శత్రువులను మీపైకి పంపాము. వారు మీ ముఖాలు వికృతం చేయడానికి మస్జిద్‌లోకి పూర్వం శత్రువులు చొరబడిన విధంగా చొరబడడానికి వారిచేతికందిన ప్రతిదానినీ ధ్వసం చేయడానికి. (8) బహుశా మీ ప్రభువు మీపై ఇప్పుడు కరుణ చూపవచ్చు. కాని ఒకవేళ మీరు మీ పాత వైఖరిని తిరిగి అవలంబిస్తే మేము కూడా మా శిక్షను తిరిగి విధిస్తాము. అనుగ్రహాలను పొంది కృతఘ్నులైన ప్రజలకు మేము నరకాన్ని కారాగారంగా చేసి ఉంచాము. (9) యదార్థంగా ఈ ఖుర్ ఆన్ సరియైన, సవ్యమైన మార్గాన్ని చూపుతోంది. తనను విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి గొప్ప ప్రతిఫలం ఉంది అనే శుభవార్తను అందచేస్తుంది. (10) పరలోకాన్ని విశ్వసించని వారికి మేము వ్యధాభరితమైన శిక్షను సిద్ధపరచి వుంచాము అనే వార్తను వినిపిస్తోంది. (11) మానవుడు మేలును అర్థించినట్లు కీడును అర్థిస్తాడు. మానవుడు నిజంగానే తొందరపాటు కలవాడు, ఓర్పులేని వాడు. (12) చూడండి, మేము రాత్రి పగలునూ రెండు సూచనలుగా చేశాము. రాత్రి సూచనను మేము కాంతి హీనం చేశాము, పగటి సూచనను కాంతి వంతం చేశాము. మీరు మీ ప్రభువు అనుగ్రహాన్ని అన్వేషించ గలగడానికి, ఇంకా నెలల, సంవత్సరాల లెక్కను తెలుసుకో గలగడానికి, ఇదేవిధంగా మేము ప్రతి విషయాన్ని వేరువేరుగా స్పష్టపరచి ఉంచాము. (13) ప్రతి మనిషి జాతకాన్ని మేము అతని మెడకే వ్రేలాడగట్టాము. తీర్పు దినంనాడు మేము ఒక పుస్తకాన్ని అతని కొరకు బయటకి తీస్తాము. అతడు దాన్ని ఒక తేరచిన గ్రంథం వంటిదని తెలుసుకుంటాడు. (14) చదువు నీ కర్మల పత్రాన్ని, ఈనాడు నీ లెక్క కట్టడానికి స్వయంగా నీవే చాలు. (15) రుజుమార్గాన్ని అవలంబించేవాని రుజువర్తనం స్వయంగా వానికే ప్రయోజన కరం. మార్గం తప్పినవాడు తన మార్గభ్రష్టత్వంయొక్క దుష్ఫలితాన్ని తానే అనుభవిస్తాడు. బరువు మోసేవాడెవడూ ఇతరుల బరువును మోయడు. ఒక సందేశహరుణ్ణి పంపనంతవరకూ మేము ఎవరినీ శిక్షించము.(16) మేము ఒక పట్టణాన్ని నాశనం



إِنْ أَحْسَنتُمْ أَحْسَنتُمْ لِأَنفُسِكُمْ ۖ وَإِنْ أَسَأْتُمْ فَلَهَا ۚ
فَإِذَا جَاءَ وَعْدُ الْآخِرَةِ لِيَسُوءُوا وُجُوهَكُمْ وَلِيَدْخُلُوا
الْمَسْجِدَ كَمَا دَخَلُوهُ أَوَّلَ مَرَّةٍ وَلِيُتَبِّرُوا مَا عَلَوْا
تَتْبِيرًا ۝ عَسَىٰ رَبُّكُمْ أَن يَرْحَمَكُمْ ۚ وَإِنْ عُدتُّمْ
عُدْنَا ۘ وَجَعَلْنَا جَهَنَّمَ لِلْكَافِرِينَ حَصِيرًا ۝ إِنَّ هَٰذَا
الْقُرْآنَ يَهْدِي لِلَّتِي هِيَ أَقْوَمُ وَيُبَشِّرُ الْمُؤْمِنِينَ
الَّذِينَ يَعْمَلُونَ الصَّالِحَاتِ أَنَّ لَهُمْ أَجْرًا كَبِيرًا ۝
وَأَنَّ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ أَعْتَدْنَا لَهُمْ عَذَابًا
أَلِيمًا ۝ وَيَدْعُ الْإِنسَانُ بِالشَّرِّ دُعَاءَهُ بِالْخَيْرِ ۖ وَ
كَانَ الْإِنسَانُ عَجُولًا ۝ وَجَعَلْنَا اللَّيْلَ وَالنَّهَارَ آيَتَيْنِ
فَمَحَوْنَا آيَةَ اللَّيْلِ وَجَعَلْنَا آيَةَ النَّهَارِ مُبْصِرَةً
لِّتَبْتَغُوا فَضْلًا مِّن رَّبِّكُمْ وَلِتَعْلَمُوا عَدَدَ السِّنِينَ وَ
الْحِسَابَ ۚ وَكُلَّ شَيْءٍ فَصَّلْنَاهُ تَفْصِيلًا ۝ وَكُلَّ
إِنسَانٍ أَلْزَمْنَاهُ طَائِرَهُ فِي عُنُقِهِ ۖ وَنُخْرِجُ لَهُ يَوْمَ
الْقِيَامَةِ كِتَابًا يَلْقَاهُ مَنشُورًا ۝ اقْرَأْ كِتَابَكَ كَفَىٰ
بِنَفْسِكَ الْيَوْمَ عَلَيْكَ حَسِيبًا ۝ مَّنِ اهْتَدَىٰ فَإِنَّمَا
يَهْتَدِي لِنَفْسِهِ ۖ وَمَن ضَلَّ فَإِنَّمَا يَضِلُّ عَلَيْهَا ۚ
وَلَا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ۗ وَمَا كُنَّا مُعَذِّبِينَ
حَتَّىٰ نَبْعَثَ رَسُولًا ۝ وَإِذَا أَرَدْنَا أَن نُّهْلِكَ قَرْيَةً

اَمَرْنَا مُتْرَفِيْهَا فَفَسَقُوْا فِيْهَا فَحَقَّ عَلَيْهَا الْقَوْلُ
فَدَمَّرْنٰهَا تَدْمِيْرًا ﴿١٦﴾ وَكَمْ اَهْلَكْنَا مِنَ الْقُرُوْنِ
مِنْۢ بَعْدِ نُوْحٍ ؕ وَكَفٰى بِرَبِّكَ بِذُنُوْبِ عِبَادِهٖ خَبِيْرًاۢ
بَصِيْرًا ﴿١٧﴾ مَنْ كَانَ يُرِيْدُ الْعَاجِلَةَ عَجَّلْنَا لَهٗ
فِيْهَا مَا نَشَآءُ لِمَنْ نُّرِيْدُ ثُمَّ جَعَلْنَا لَهٗ جَهَنَّمَ ۚ
يَصْلٰىهَا مَذْمُوْمًا مَّدْحُوْرًا ﴿١٨﴾ وَمَنْ اَرَادَ الْاٰخِرَةَ وَ
سَعٰى لَهَا سَعْيَهَا وَهُوَ مُؤْمِنٌ فَاُولٰٓئِكَ كَانَ سَعْيُهُمْ
مَّشْكُوْرًا ﴿١٩﴾ كُلًّا نُّمِدُّ هٰٓؤُلَآءِ وَهٰٓؤُلَآءِ مِنْ عَطَآءِ رَبِّكَ ؕ
وَمَا كَانَ عَطَآءُ رَبِّكَ مَحْظُوْرًا ﴿٢٠﴾ اُنْظُرْ كَيْفَ فَضَّلْنَا
بَعْضَهُمْ عَلٰى بَعْضٍ ؕ وَلَلْاٰخِرَةُ اَكْبَرُ دَرَجٰتٍ وَّاَكْبَرُ
تَفْضِيْلًا ﴿٢١﴾ لَا تَجْعَلْ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ فَتَقْعُدَ مَذْمُوْمًا
مَّخْذُوْلًا ﴿٢٢﴾ ع

చెయ్యదలచుకొన్నప్పుడు అందులో స్థితిమంతులకు మొట్టమొదట ఒక ఆజ్ఞను పంపుతాము. వారు ఆ ఆజ్ఞ విషయంలో అవిధేయతకు గురవుతారు. అప్పుడు శిక్షా నిర్ణయానికి ఆ పట్టణం అర్హత పొందుతుంది. మేము దానిని మేము సర్వనాశనం చేసి వేస్తాము. (17) నూహ్ తర్వాత మా ఆజ్ఞ ప్రకారం నాశనమైన తరాలు ఎన్నో వున్నాయి. నీ ప్రభువునకు తన దాసుల పాపాల గురించి పూర్తిగా తెలుసు. ఆయన అన్నీ చూస్తున్నాడు. (18) ఇహలోకంలో లాభాలను కోరుకునే వారికి ఇక్కడే వాటిని మేము ఇచ్చివేస్తాము. ఎవరికి ఎంత ఇవ్వదలచుకుంటామో. అంతవరకు తరువాత అతని జాతకంలో నరకం వ్రాసేస్తాము. అందులో అతడు దహింపబడతాడు. దూషింపబడి కారుణ్యానికి దూరమైన వాడై (19) పరలోకాన్ని కోరుకొని దానికై కృషిచెయ్యవలసినవిధంగా కృషిచేసివాడు అయితే, పైగా అతడు విశ్వాసి కూడా అయి ఉంటే అటువంటి ప్రతివ్యక్తి కృషీ గుర్తింపబడుతుంది. (20) వీరికీ, వారికీ ఉభయపక్షాలవారికీ మేము జీవన సామాగ్రిని ఇస్తూ పోతున్నాము. ఇది నీ ప్రభువు ప్రసాదించినది. నీ ప్రభువు ప్రసాదించిన దానిని ఆపగలిగేవాడెవడూ లేడు. (21) కాని చూడండి ప్రపంచంలో మేము ఒక వర్గానికి మరొక వర్గంపై ఎటువంటి ఆధిక్యాన్ని ప్రసాదించామో. పరలోకంలో మరింత గొప్పస్థానాలు గొప్ప ప్రత్యేకతలు ఉంటాయి. (22) నీవు అల్లాహ్‌తోపాటు ఇతరుల్ని ఆరాధ్యుడుగా చేసుకోకు. అలా చేసుకుంటే నిందలపాలౌతావు. స్నేహితుడూ, సహాయకుడూ, ఎవడూ లేనివాడవై పోతావు.

## 1-22 వాక్యాల వాఖ్యానం :

సుబహాన్ అంటే సమస్త లోపాలకు అతీతుడు. అంటే ప్రజలకు ఇది ఎంత విడ్డూరంగా కనిపించినా, అల్లాహ్‌కి ఇది ఎంతమాత్రం కష్టం కాదు. ఎందుకంటే అల్లాహ్ ఆజ్ఞాపించగానే రెప్పపాటులో అయిపోతుంది. కారణాలు,వనరులు కేవలం మానవుల కొరకు మాత్రమే అల్లాహ్ (త) వీటన్నిటికీ అతీతుడు. (అహ్‌సనుల్ బయాన్)

దీనికి సరైన ఉదాహరణమే రాజ్ సంఘటన. అల్లాహ్ తన దాసున్ని రాత్రియొక్క ఒక్క భాగంలోనే మస్జిదెహరామ్ నుండి మస్జిదె అఖ్సా తీసుకువెళ్ళాడు. అయితే ఇది నలభై రోజుల ప్రయాణం. అబ్ద్ అంటే ప్రవక్త (స). ఈ వాక్యం ద్వారా మేరాజ్ రాత్రి ప్రవక్త (స) మస్జిదెహరామ్‌నుండి తీసుకువెళ్ళబడ్డారు. ఒక అభిప్రాయం ప్రకారం ఉమ్మెహాని(ర) ఇంటినుండి

తీసుకువెళ్ళబడ్డారు. ఫజర్‌కి ముందు తిరిగి రావడం జరిగింది. ఒక అభిప్రాయం ప్రకారం అతని గుండెను జమ్‌జమ్ జలం ద్వారా శుభ్రపరచడం జరిగింది. అల్లాహ్(త) మస్జిదె అఖ్సాలో ప్రవక్త లందరినీ చేర్చాడు. ప్రవక్త(స) ప్రవక్తలందరికీ నమాజు చేయించారు. ఈ విధంగా ప్రవక్తలందరి ఇమామ్‌గా పేరు గాంచారు.

ఈ వాక్యంలో మస్జిదె అఖ్సా గురించి ప్రస్తావించబడింది. అంటే దాని పరిసరాలను శుభప్రదం చేయబడింది. అక్కడ గొప్ప గొప్ప ప్రవక్తలు ఉద్భవించారు. అక్కడ గొప్ప పుణ్యాత్ములు, మహానుభావులు ఉండేవారు ఇంకా అక్కడ అనేక రకాల పళ్ళు, ఫలాలు పండుతాయి.

దీని ఉద్దేశం అల్లాహ్ (త) తన దాసునికి తన మహిమల్ని చూపటానికి చేపట్టడానికే రాత్రి ఒక్క భాగంలోనే 40 రాత్రుల దూరాన్ని వెళ్ళి వచ్చుట. బైతుల్ ముఖద్దస్‌ని సందర్శించుట, ప్రవక్తలందరితో కలుసుకొనుట, వారికి నమాజు చదివించుట, ఇంకా ఆకాశ ద్వారాలు తెరువబడుట, స్వర్గనరకాలను దర్శించుట మొదలైనవి.

వలసపోవటానికి ఒక సంవత్సరం ముందు మేరాజ్ సంఘటన జరిగింది. జోహ్‌రీ, ఇబ్నెస అద్‌లు ఇదే విధంగా అభిప్రాయపడుతున్నారు. ఇంకా ఇమామ్ నవవీదీన్ని సమర్థిస్తున్నారు. అదే విధంగా దీని తేదలు, నెలల్లో అభిప్రాయ బేధాలు ఉన్నాయి. కొందరు రబీఉల్ అవ్వల్ 17 అనీ, మరికొందరు 27 అనీ, మరికొందరు మరోనెల అని అంటున్నారు.

ప్రవక్త (స) శారీరకంగా బైతుల్ ముఖద్దస్ మరియు ఆకాశాలను సందర్శించారని చాలా మంది అభిప్రాయం. ఇదే బలమైన అభిప్రాయం.

ఖుర్ ఆన్ వాక్యాల ద్వారా ప్రామాణిక హదీసుల ద్వారా ఇది రుజువవుతుంది. మేరాజ్ హదీస్‌లో ప్రవక్త (స) ప్రవక్తలందరినీ నమాజు చేయించారనీ, జిబ్రయీల్ (అ) బుర్రాఖ్ తీసుకొని వచ్చారనీ, ఆకాశం వైపు వెళ్ళారనీ, అతని కొరకు ఆకాశద్వారాలు తెరువబడ్డాయనీ, నమాజు విధించబడినపుడు దాని గురించి మూసా (అ) తో సంప్రదింపులు జరిపారని ఉంది. ఇంకో ఉల్లేఖనలో ఇలా ఉంది ''ప్రవక్త(స) ఇలా అన్నారు: ''జిబ్రాయిల్‌నా చేయి పట్టుకొని ఆకాశంవైపు ఎక్కారు. ఒకచోట కలముతో వ్రాస్తున్న శబ్దము వచ్చింది. ఆ తరువాత ప్రవక్త (స) సిద్‌రతుల్‌మున్‌తహా వరకు వెళ్ళారు. స్వర్గంలో ప్రవేశించారు. (తైసీరుర్రహ్మాన్)

2- పైన మేరాజ్ సంఘటన గురించి ఉంది. ఈ వాక్యంలో కలీముల్లాహ్ గురించి ఉంది. ఖుర్ ఆన్‌లో ఇద్దరు ప్రవక్తల గురించి వారి గ్రంధాల గురించి ఒకే చోట ప్రస్తావించబడింది. ఇస్రాయీలు సంతతివారిని తన అనుగ్రహాలు గుర్తుచేసి అల్లాహ్‌నే ఆరాధించమని, ఇతరులను అతనికి సాటి కల్పించరాదని బోధించడం జరిగింది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

12- అంటే రాత్రిని కాంతి హీనంగా చేయడం జరిగింది. అందులో అలసటవల్ల విశ్రాంతి, నిద్రపోవాలని, పగలును కాంతి వంతంగా చేయడం జరిగింది. అందులో శ్రమించాలని, ఆహార అన్వేషణ చేయాలని, రాత్రీ, పగలవల్ల వారాలు, నెలలు, సంవత్సరాలు లెక్కించవచ్చు. ఒకవేళ కేవలం రాత్రే వున్నా లేదా కేవలం పగలే వున్నా మానవ జీవనం దుర్భరమై పోతుంది.

అంటే మానవజీవితానికి సంబంధించిన, ధర్మానికి సంబంధించిన విషయాలన్నింటినీ స్పష్టంగా వివరించడం జరిగింది. మానవులు వాటివల్ల లాభం పొందాలని, తమ ఇహపరాల జీవితం సిద్ధం చేసుకోవాలని.

13- అంటే మానవుని జాతకం అతని మెడలోనే వ్రేలాడుతూ ఉంటుంది. సత్కార్యాలు, దుష్కార్యాలు అని అర్థం. అతని ప్రతి కర్మ వ్రాయబడుతుంది. ఆ కర్మల చిట్టా ప్రకారం తీర్పు దినాన అతని నిర్ణయం జరుగుతుంది.

దీన్ని ఇమామ్ షౌకాని మానవుని [illegible] భావించారు. అల్లాహ్ (త) తన జ్ఞానంద్వారా ముందే వ్రాసి ఉంచాడు. పుణ్యాత్ములెవరో, పాపాత్ములెవరో [illegible] బాగాతెలుసు. ఈ అదృష్టం, దురదృష్టం మానవుని వెంట ఉంటాయి. దీన్ని అనుసరించే కార్యాలు జరుగుతాయి. దీన్ని అనుసరించే తీర్పు జరుగుతుది. (అహ్‌సనుల్ బయాన్)

15. పైన పేర్కొన్న విషయాలవల్ల ఎవరు సన్మార్గం అనుసరిస్తారు ఎవరు అల్లాహ్‌ను ప్రవక్తను, తీర్పుదినాన్ని, స్వర్గనరకాలను విశ్వసిస్తారు, ఎవరు సత్కార్యాలు చేస్తారు ఎవరు పాపాలకు దూరంగా ఉంటారు అన్నవి స్పష్టంగా తెలిసిపోతాయి. అయితే లాభంకూడ [illegible] చేకూరుతుంది. మార్గభ్రష్టతకు గురయినవారు, ప్రవక్త (స) ని తిరస్కరించినవారు, సాటికల్పించేవారు [illegible] మట్టు ముట్టుతుంది. ఇలాంటివారినివాసం నరకం అవుతుంది. అందుకే అల్లాహ్ (త) తీర్పుదినంనాడు ఒకరి [illegible] ఇంకొకరు ఎంత మాత్రం బాధ్యులుకారని హెచ్చరించి ఉన్నాడు.

వాక్యం చివరిన అల్లాహ్(త) మానవులపై తన అనుగ్రహాలను, న్యాయాన్ని, ధర్మాన్ని గుర్చి వివరించాడు. ఇంకా ఒకజాతి వద్దకు ప్రవక్తను పంపనంతవరకు ఆజాతిని శిక్షించటం జరగదని స్పష్టపరిచాడు. తన ప్రవక్తను పంపి సత్యాసత్యాలను తెలియ పరుస్తాడు. అయినప్పటికీ [illegible] అంగీకరించకపోతే వారిపై శిక్షను అవతరింపజేస్తాడు. సూరే తాహాలో ఇలా ఆదేశించటం జరిగింది. ఒకవేళ మేము దానికి [illegible] పూర్వమే వారిని ఏదైనా శిక్షద్వారా నాశనం చేసిఉంటే, వారే తరువాత ఇలాఅని ఉండేవారు. 'ఓ మాప్రభూ! నీవు మావద్దకు ప్రవక్తను ఎందుకు పంపలేదు? అగౌరవ,అవమానాల పాలవకముందే మేము నీ ఆదేశాలను అనుసరించి ఉండేవారము కదా!. వివిధ వాక్యాలద్వారా అర్థమయ్యేదేమిటంటే ప్రవక్తను పంపకుండా అల్లాహ్ (త) ఈలోకంలోగాని, పరలోకంలోగాని శిక్షించడు (తైసీరుర్రహ్మాన్)

16. ఇందులో కొన్ని నియమాల గురించి ప్రస్తావించబడింది. వాటి నతిక్రమించే జాతులను శిక్షించే నిర్ణయం తీసుకోబడుతుంది. వారిలోని గొప్పవాళ్ళు అల్లాహ్ (త) ఆదేశాలను తిరస్కరిస్తారు. ఇతరులుకూడ వారిని అనుసరిస్తారు. ఈ విధంగా ఆజాతిలో దైవతిరస్కారం సర్వసాధారణమై పోతుంది. ఆజాతి దైవశిక్షకు అర్హతపొందుతుంది.

(అహ్‌సనుల్ బయాన్)

18-19. ఆచరణ ఫలితాల పరంగా మానవుల్లో రెండు వర్గాలు ఉన్నాయి. ఒక వర్గం భూలోకమనోకాంక్షలనే కోరు కుంటుంది. రెండవ వర్గం ఇహపరాలను [illegible] కోరుకొంటుంది. అయితే రెండు వర్గాల కొరకు మేము మా అనుగ్రహాల ద్వారాలను తెరచి ఉంచాము. కాని మొదటి వర్గం సాఫల్యం పొందదు. రెండవ వర్గం సాఫల్యం పొందుతుంది. 19వ వాక్యంలో సాఫల్యానికి కావలసిన షరతుల [illegible] ప్రస్తావించటం జరిగింది. 1) పరలోక సాఫల్యానికి కృషిచేయాలి. అదీ అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) ఆదేశాల ప్రకారం. 2) అల్లాహ్‌పై విశ్వాసం, ఈరెంటివల్లే సాఫల్యం సాధ్యం అవుతుది. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్)

22. తీర్పు దినంనాడు అధికారం అల్లాహ్‌కే ఉంటుంది. ఆనాడు మానవ వ్యవహారాలన్నీ సమాప్తమయి ఉంటాయి. అల్లాహ్‌ను వదిలి ఇతరులను ప్రార్థించినవారికి ఆనాడు వారు ఎలాంటి సహాయము చేయలేరు. అల్లాహ్‌కు సాటికల్పించి ఆయన ఆగ్రహానికి గురయినవాడు ఎటువంటి సహాయము పొందలేడు. (తైసీరుల్ ఖుర్‌ఆన్)

<u>23 నుండి 48 వరకు అనువాదం.</u>

23. నీప్రభువు ఇలా నిర్ణయించాడు: మీరు కేవలం ఆయనను తప్ప మరెవరినీ ఆరాధించకండి. తల్లిదండ్రులతో మంచితనం తో వ్యవహరించండి. ఒకవేళ మీవద్ద వారిలో ఒక్కరుగాని, ఇద్దరుగాని ముసలివారై ఉంటే, వారి ముందు విసుగ్గా ఛీ అనికూడా అనకండి. వారిని కసురుకొంటూ సమాధానం ఇవ్వకండి. వారితో మర్యాదగామాట్లాడండి. 24. మృదుత్వము, దయాగుణం కలిగి వారిముందు వినమ్రులై ఉండండి. ఇలా ప్రార్థిస్తూ ఉండండి. 'ప్రభూ! వారిపై కరుణ చూపుము. బాల్యంలో వారు నన్ను కారుణ్యంతో, వాత్సల్యంతో పోషించినట్లు 25. మీహృదయములలో ఉన్నది ఏమిటో మీ ప్రభువునకు బాగాతెలుసు. మీరు గనుక మంచివారుగా నడుచుకుంటే, తను తప్పులను గ్రహించి దాస్యవైఖరిని అవలంబించే వారందరిని ఆయన మన్నిస్తాడు. 26. బంధువుల పట్ల మీవిధులను నిర్వహించండి. పేదవారిపట్ల, బాటసారులపట్ల, మీవిధులను నిర్వర్తించండి. వృధాఖర్చు చేయకండి. 27. వృధా ఖర్చు చేసేవారు షైతాను సోదరులు. షైతాను తన ప్రభువునకు కృతఘ్నుడు. 28. మీరు ఆశించే అల్లాహ్ కారుణ్యాన్ని మీరు ఇంకా అన్వేషిస్తూ ఉన్నందువల్ల, మీరు వారిని తప్పించుకోవలసి ఉంటే, వారికి మృదువుగా సమాధానం ఇవ్వండి. 29.మీ చేతిని మెడకు బంధించి ఉంచకండి. దీనిని పూర్తిగా స్వేచ్ఛగానూ వదలి పెట్టకండి. అలా చేస్తే నిందల పాలౌతారు. దిక్కులేనివారౌతారు. 30. నీప్రభువు తన ఇష్టప్రకారం కొందరి ఉపాధిని సమృద్ధం చేస్తాడు, మరికొందరి ఉపాధిని పరిమితం చేస్తాడు. ఆయన తన దాసుల స్థితిని బాగా ఎరుగును. ఆయన వారిపై దృష్టి కలిగి ఉన్నాడు. 31. పేదరికానికి భయపడి మీరు మీసంతానాన్ని హతమార్చకండి. మేము వారికి ఉపాధిని ఇస్తాము. మీకూ ఇస్తాము. వాస్తవంగా వారిని హత్యచేయటం ఒక ఘోరమైన నేరం. 32. వ్యభిచారం దరిదాపులకు కూడా వెళ్ళకండి. అది అతిదుష్టకార్యం, బహు చెడ్డమార్గం. 33. ఏప్రాణిని హతమార్చకండి, న్యాయంగా తప్ప. దానిని హతమార్చటాన్ని అల్లాహ్ నిషేధించాడు. అన్యాంగా

وَقَضٰى رَبُّكَ اَلَّا تَعْبُدُوْٓا اِلَّآ اِيَّاهُ وَبِالْوَالِدَيْنِ
اِحْسَانًا ۭ اِمَّا يَبْلُغَنَّ عِنْدَكَ الْكِبَرَ اَحَدُهُمَآ اَوْ كِلٰهُمَا
فَلَا تَقُلْ لَّهُمَآ اُفٍّ وَّلَا تَنْهَرْهُمَا وَقُلْ لَّهُمَا قَوْلًا
كَرِيْمًا ۝ وَاخْفِضْ لَهُمَا جَنَاحَ الذُّلِّ مِنَ الرَّحْمَةِ
وَقُلْ رَّبِّ ارْحَمْهُمَا كَمَا رَبَّيٰنِيْ صَغِيْرًا ۝ رَبُّكُمْ اَعْلَمُ
بِمَا فِيْ نُفُوْسِكُمْ ۭ اِنْ تَكُوْنُوْا صٰلِحِيْنَ فَاِنَّهٗ كَانَ
لِلْاَوَّابِيْنَ غَفُوْرًا ۝ وَاٰتِ ذَا الْقُرْبٰى حَقَّهٗ وَالْمِسْكِيْنَ
وَابْنَ السَّبِيْلِ وَلَا تُبَذِّرْ تَبْذِيْرًا ۝ اِنَّ الْمُبَذِّرِيْنَ
كَانُوْٓا اِخْوَانَ الشَّيٰطِيْنِ ۭ وَكَانَ الشَّيْطٰنُ لِرَبِّهٖ كَفُوْرًا ۝

وَاِمَّا تُعْرِضَنَّ عَنْهُمُ ابْتِغَاۗءَ رَحْمَةٍ مِّنْ رَّبِّكَ تَرْجُوْهَا
فَقُلْ لَّهُمْ قَوْلًا مَّيْسُوْرًا ۝ وَلَا تَجْعَلْ يَدَكَ مَغْلُوْلَةً
اِلٰى عُنُقِكَ وَلَا تَبْسُطْهَا كُلَّ الْبَسْطِ فَتَقْعُدَ مَلُوْمًا
مَّحْسُوْرًا ۝ اِنَّ رَبَّكَ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَاۗءُ وَيَقْدِرُ
اِنَّهٗ كَانَ بِعِبَادِهٖ خَبِيْرًۢا بَصِيْرًا ۝ وَلَا تَقْتُلُوْٓا اَوْلَادَكُمْ
خَشْيَةَ اِمْلَاقٍ ۭ نَحْنُ نَرْزُقُهُمْ وَاِيَّاكُمْ ۭ اِنَّ قَتْلَهُمْ
كَانَ خِطْاً كَبِيْرًا ۝ وَلَا تَقْرَبُوا الزِّنٰىٓ اِنَّهٗ كَانَ فَاحِشَةً
وَسَاۗءَ سَبِيْلًا ۝ وَلَا تَقْتُلُوا النَّفْسَ الَّتِيْ حَرَّمَ اللّٰهُ
اِلَّا بِالْحَقِّ ۭ وَمَنْ قُتِلَ مَظْلُوْمًا فَقَدْ جَعَلْنَا لِوَلِيِّهٖ
سُلْطٰنًا فَلَا يُسْرِفْ فِّي الْقَتْلِ ۭ اِنَّهٗ كَانَ مَنْصُوْرًا ۝

హతమార్చబడిన వ్యక్తి వారసునికి మేము ఖిసాస్‌ను కోరే హక్కును ప్రసాదించాము. కాని ఆవారసుడు హత్యలోహద్దులుమీరకుండా ఉండాలి. అప్పుడే అతనికి సహాయం చయ్యటం జరుగుతుంది. 34. సరైన పద్ధతిలో తప్ప అనాధుని సొమ్మజోలికి పోకండి. అతడు యుక్తవయస్సుకు చేరేవరకు. చేసిన వాగ్దానాన్ని నేరవేర్చండి. నిస్సంహంగా వాగ్దానం విషయంలో మీరు సామాధానం ఇవ్వవలసి ఉంటుంది. 35. కొలపాత్రతో ఇస్తే, పూర్తిగా నింపి ఇవ్వండి. తూచితే సరైన తూనిక ద్వారా తూయండి. ఇదే మంచి పద్ధతి, పర్యవసానాన్నిబట్టికూడా ఇదే ఉత్తమం. 36. మీకు తెలియని విషయాల వెనుక పడకండి. నిస్సందేహముగా కళ్ళు, చెవులూ, మనస్సు అన్నింటి విషయంలోనూ విచారించటం జరుగుతుంది. 37. భూమిపై విర్రవీగుతూ తిరగకండి. మీరు భూమిని చీల్చలేరు, పర్వతాల ఎత్తుకు చేరనూలేరు. 38. ఈ ఆదేశాలలో ఏ ఒక్కదానిని అతిక్రమించినా అది నీప్రభువుకు అయిష్టమైనది. 39. ఇవి వివేకంతో నిండి ఉన్న విషయాలు. వాటిని నీప్రభువు నీకు వహీ ద్వారా తెలియజేశాడు. చూడు! అల్లాహ్‌తోపాటు ఇతరులను ఆరాధ్యులుగా చేసుకోకు, అలా చేస్తే నిందలపాలౌతావు. ప్రతిమేలుకూ దూరమౌతావు. నరకంలో వెయ్యబడతావు. 40. మీప్రభువు మీకు కొడుకులను ప్రసాదించాడా, తాను మాత్రం దైవదూతలను తనకు కూతుళ్ళుగా చేసుకున్నాడా? ఎంత విచిత్రం! మీరు చెప్పే ఈ విషయం పరము అసత్యం. 41. మేము ఈ ఖుర్‌ఆన్‌లో ప్రజలకు రకరకాలుగా బోధించాము. వారు స్పృహలోకి రావాలని. కాని వారు సత్యానికి మరింత దూరంగానే పారిపోతున్నారు. 42. ప్రవక్తా! వారితో ఇలా పలుకు 'ఒకవేళ అల్లాహ్‌తో పాటు, వారు అనేవిధంగా ఇతర ఆరాధ్యులుకూడా ఉంటే, వారు సింహాసనాధీశుని స్థానానికి చేరే ప్రయత్నం తప్పకుండా చేస్తా. 43. ఆయన పరిశుద్ధుడు వారు చెప్పే మాటలకు ఎంతో అతీతుడు. ఎంతో ఉన్నతుడు. 44. ఆయన పరిశుద్ధతను సప్తాకాశాలు, భూమి, భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ కొనియాడుతున్నాయి. ఆయన స్తోత్రంతోపాటు ఆయన పరిశుద్ధతను కొనియాడనటు

وَلَا تَقْرَبُوا مَالَ الْيَتِيمِ إِلَّا بِالَّتِي هِيَ أَحْسَنُ حَتّٰى
يَبْلُغَ أَشُدَّهُ ۖ وَأَوْفُوا بِالْعَهْدِ ۖ إِنَّ الْعَهْدَ كَانَ
مَسْئُولًا ﴿٣٤﴾ وَأَوْفُوا الْكَيْلَ إِذَا كِلْتُمْ وَزِنُوا بِالْقِسْطَاسِ
الْمُسْتَقِيمِ ۚ ذٰلِكَ خَيْرٌ وَأَحْسَنُ تَأْوِيلًا ﴿٣٥﴾ وَلَا تَقْفُ
مَا لَيْسَ لَكَ بِهِ عِلْمٌ ۚ إِنَّ السَّمْعَ وَالْبَصَرَ وَالْفُؤَادَ
كُلُّ أُولٰئِكَ كَانَ عَنْهُ مَسْئُولًا ﴿٣٦﴾ وَلَا تَمْشِ فِي
الْأَرْضِ مَرَحًا ۖ إِنَّكَ لَنْ تَخْرِقَ الْأَرْضَ وَلَنْ تَبْلُغَ
الْجِبَالَ طُولًا ﴿٣٧﴾ كُلُّ ذٰلِكَ كَانَ سَيِّئُهُ عِنْدَ رَبِّكَ
مَكْرُوهًا ﴿٣٨﴾ ذٰلِكَ مِمَّا أَوْحَىٰ إِلَيْكَ رَبُّكَ مِنَ الْحِكْمَةِ ۗ
وَلَا تَجْعَلْ مَعَ اللَّهِ إِلٰهًا آخَرَ فَتُلْقَىٰ فِي جَهَنَّمَ مَلُومًا
مَدْحُورًا ﴿٣٩﴾ أَفَأَصْفَاكُمْ رَبُّكُمْ بِالْبَنِينَ وَاتَّخَذَ مِنَ
الْمَلَائِكَةِ إِنَاثًا ۚ إِنَّكُمْ لَتَقُولُونَ قَوْلًا عَظِيمًا ﴿٤٠﴾ وَلَقَدْ
صَرَّفْنَا فِي هٰذَا الْقُرْآنِ لِيَذَّكَّرُوا وَمَا يَزِيدُهُمْ إِلَّا
نُفُورًا ﴿٤١﴾ قُلْ لَوْ كَانَ مَعَهُ آلِهَةٌ كَمَا يَقُولُونَ إِذًا
لَابْتَغَوْا إِلَىٰ ذِي الْعَرْشِ سَبِيلًا ﴿٤٢﴾ سُبْحَانَهُ وَ
تَعَالَىٰ عَمَّا يَقُولُونَ عُلُوًّا كَبِيرًا ﴿٤٣﴾ تُسَبِّحُ لَهُ السَّمٰوٰتُ

منزل۴

వంటిది ఏదీలేదు. కాని మీరు వాటిస్తుతిని గ్రహించలేరు. యదార్ధానికి ఆయన అత్యంత సౌమ్యమనస్కుడు. మన్నించేవాడునూ 45. నీవు ఖుర్ఆన్‌ను పఠించేటప్పుడు మేము నీకూ పరలోమును విశ్వసించనివారికీ మధ్య ఒక తెరను అడ్డుగా నిలుపుతాము. 46. వారి హృదములకు గలేబులు తొడుగుతావు. ఇకవారు ఏమీ అర్ధం చేసుకొనలేరు. వారి చెవులను మొద్దుబార జేస్తాము. నీవు ఖుర్ఆన్ పఠిస్తూ నీ ఏకైక ప్రభువుగూర్చి మాత్రమే ప్రస్తావించినప్పుడు, వారు అసహ్యించుకొంటూ ముఖాలను ప్రక్కకు త్రిప్పుకుంటారు. 47. నీమాటను చెవియొగ్గి విన్నప్పుడు అసలు వారు ఏమి వింటారో, కూర్చుండి పరస్పరం గుసగుసలాడు కొన్నప్పుడు ఏమిచెప్పుకుంటారో మాకు చెలుసు. ఈ దుర్మార్గులు పరస్పరం ఇలా చెప్పుకుంటారు మీరు అనుసరిస్తున్న ఈవ్యకి మంత్రప్రభావానికి గురిఅయినవాడు. 48. చూడు, వారు ఎటువంటి మాటలను న్ను గురించి కల్పిస్తున్నారో! వారు మార్గం తప్పారు, కాబట్టి వారికి సరైన మార్గం దొరకదు .

سُبْحٰنَ الَّذِيْٓ ١٥ ٣٩٩ بني اسرآءيل ١٧

السَّبْعُ وَالْاَرْضُ وَمَنْ فِيْهِنَّ ؕ وَاِنْ مِّنْ شَيْءٍ اِلَّا يُسَبِّحُ
بِحَمْدِهٖ وَلٰكِنْ لَّا تَفْقَهُوْنَ تَسْبِيْحَهُمْ ؕ اِنَّهٗ كَانَ
حَلِيْمًا غَفُوْرًا ۝٤٤ وَاِذَا قَرَاْتَ الْقُرْاٰنَ جَعَلْنَا بَيْنَكَ
وَبَيْنَ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ حِجَابًا مَّسْتُوْرًا ۝٤٥ وَّ
جَعَلْنَا عَلٰى قُلُوْبِهِمْ اَكِنَّةً اَنْ يَّفْقَهُوْهُ وَفِيْٓ اٰذَانِهِمْ
وَقْرًا ؕ وَاِذَا ذَكَرْتَ رَبَّكَ فِي الْقُرْاٰنِ وَحْدَهٗ وَلَّوْا عَلٰٓى
اَدْبَارِهِمْ نُفُوْرًا ۝٤٦ نَحْنُ اَعْلَمُ بِمَا يَسْتَمِعُوْنَ بِهٖٓ اِذْ
يَسْتَمِعُوْنَ اِلَيْكَ وَاِذْ هُمْ نَجْوٰٓى اِذْ يَقُوْلُ الظّٰلِمُوْنَ
اِنْ تَتَّبِعُوْنَ اِلَّا رَجُلًا مَّسْحُوْرًا ۝٤٧ اُنْظُرْ كَيْفَ ضَرَبُوْا
لَكَ الْاَمْثَالَ فَضَلُّوْا فَلَا يَسْتَطِيْعُوْنَ سَبِيْلًا ۝

<u>వాక్యాల సంబంధం</u> :-సాఫల్యం అన్నది జాతి, వంశాల ఆధారంగా లభించదని పరలోక సాఫల్యం విశ్వాసం, సత్కార్యముల ఆధారంగా జరుగుతుందని, ఎవరి వద్ద విశ్వాసం, సత్కార్యాలు ఉంటాయో వారు తప్పకుండా సాఫల్యం పొందుతారని పోర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో విశ్వాసి యొక్క గుణములను గూర్చి ప్రస్తావించబడింది. విశ్వాసి నమాజ్ స్థాపిస్తాడు. తల్లిదండ్రుల సేవ చేస్తాడు. ఇంకా సంతోషంగా ఉంచుతాడు. బంధువులపట్ల మంచిగా ప్రవర్తిస్తాడు. పేదలకు, అనాథలకు సహాయం చేస్తాడు. హత్యయలకు, వ్యభిచారానికి దూరంగా ఉంటాడు. అనాధల సోమ్ము అన్యాయంగా తనడు. కొతల్లో, తూనికల్లో మోసం చేయడు. ఒక వ్యక్తి తనను విశ్వాసిగా ప్రకటించుకున్నా అతనిలో నమాజ్ లేదంటే, తల్లిదండ్రుల సేవలేదంటే అతను నరకానికి పోతాడు. అతనికి సాఫల్యం సిద్ధించదు.

<u>23 నుండి 48 వరకు వాక్యాల వ్యాఖ్యానం</u>

ప్రార్ధనకు తోడుగా, తల్లి దండ్రుల సేవ చేయాలని, మంచిగా ప్రవర్తించాలని అల్లాహ్ ఆదేశించాడు ( సూరతుల్ లుఖ్మాన్ 14-31. వారిని అసహ్యించుకోరాదు. వారి ముందు అసభ్యకరంగా ప్రవర్తించరాదు. వారిని గౌరవంగా ఆదరించాలి. వినయ విధేయతలతో ప్రవర్తించాలి. 24 - తల్లిదండ్రులపట్ల మంచిగా ప్రవర్తిచాలి. ఎల్లప్పుడూ వారిని గురించి ప్రార్ధించాలి. అయితే అవిశ్వాసి గురించి మాత్రం ప్రార్ధించరాదు (9-113). తల్లి దండ్రుల ఆజ్ఞాపాలన, ప్రవర్తనల గురించి ఖుర్ఆన్, హదీస్‌లలో ఎన్నో ఆదేశాలు ఉన్నాయి.

ఒక హదీస్‌లో ప్రవక్తపై దరూద్ పంపనివాన్ని, రమజాన్ ఉపవాసాలు ఆచరించనివాన్ని, దల్లిదండ్రుల ఓవ చేయనివాన్ని విమర్శించ బడినది. దానికి జిబ్రఈల్ (అ), ప్రవక్త (స) ఆమీన్ అన్నారు. ఇంకో హదీసులో అనాధముస్లిం

యువకుడ్ని పెంచి పెద్ద చేసినవారిని సర్గం తప్పకుండా లభిసుగిందని, ఇంకా ఒక ముస్లిం బానిసను స్వాతంత్రం ప్రసాదించిన వాడ్ని నరకం నుండి రక్షించడం జరుగుతుందని, ఇంకో హదీసులో తల్లిదండ్రులను పొందికూడ నరకంలో వెళ్లాడు, దైవకారుణ్యానికి దూరమవుగాక అని ఉంది (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

2 పేదలకు సహాయంచేసి, నిస్సహాయులకు సహాయంచేసి వారిని ఎతిగిపొడవరాదు. ఎందుకంటే ఇది వారిపై దయ ఎంతమాత్రం అవదు. ఎందుకంటే ధనవంతుల ధనంలో పేదల హక్కు ఉన్నది. దీన్ని ఆచరించని పక్షంలో అతడు అల్లాహ్ ఆగ్రహానికి గురవుతాడు. అంటే ఇది విధి అన్నమాట. ఇదేవిధంగా బంధువుల హక్కులను నిర్వరిగించుట, ఆదుకొనుట ఇవన్నీ బంధుత్వం యొక్క విధులు. విటిని గురించవి ఇస్లాం అధికప్రాధాన్యతనిసూగి ఆదేశించింది.

31. అల్లాహ్ (త) ప్రాణులన్నిటి ఆహారానికి బాధ్యుడు. అందువల్లే పేదరికానికి, కరవుకు భయపడి హత్య చేటాన్ని నిషేధించాడు. అజ్ఞానకాలంలో ప్రజలు పేదరికానికి భయపడి తమ సంతానాన్ని చంపేవారు. మీ అందరికీ ఆహారం ప్రసాదిసాగిమని అల్లాహ్ అభయ హసగిం ప్రకటించాడు. ఇలాచేయడం మహాపాపమని ఘోరఅపరాధమని హితభోధచేశాడు.

32. ఈ వాక్యంలో వ్యభిచారాన్ని నిషేధించటం జరిగింది. ఇది మానవ వినాశనానికి దారితీసుగిందని హెచ్చరించబడింది. వ్యభిచారం నికృష్టమైన కార్యం. దీన్ని ఏవిధంగా చూసినా ఘోరపాపంగానూ సమాజంపై దాని భయంకర ప్రభావం పడే ఆస్కారం ఉందనేది యదార్థం అని కాలం సాక్ష్యం ఇసుగింది. దీనివల్ల ముస్లిముల పాన్ ప్రాణాలకు రక్షణ ఉండదు. వారి కుటుంబాలు, వంశాలు చిక్కులో పడతాయి. పరిశుద్ధ సమాజం అనైతిక ప్రభావానికి గురవుతుంది. ఇలాటి వారి జీవితం దుర్భరం అవుతుంది. మరణానంతరం పరలోకంలో నరకాన్ని చవి చూడవలసి ఉంటుంది.

వాటి తరువాత అన్యాయంగా హత్య చేయటాన్ని నిషేధించబడింది. ధర్మబద్ధంగా హత్యచేయ వచ్చును, ఉదాః- మార్గ భ్రష్టుడైనా, వ్యభిచారానికి పాల్పడిన వివాహితుడు, అన్యాయముగా చంపినవాన్ని, వేదు పరిహారం తీసికొని విడిచిపెట్టడం. ప్రతీకారానికి అతిగా ప్రవరిగించరాదు. హంతకుడిని వదలి ఇతరుల్ని హత్య చేయరాదు. హంతకుడు ఒకలైతే, ఎక్కువమందిని హత్యచేయరాదు. అల్లాహ్ (త) పరిహారం నిర్ణయించి హత్యచేయబడిన వ్యకిగి బంధువులకు సహాయంచేసాడు.

34. ఈవాక్యంలో ధనం గురించి భోధించబడుతుంది. అనాధలకు అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరి ఆధారం ఉండదని, అతని ధనంపై ఇతరుల కళ్ళు పడతాయని, అందుకే అన్నిటికంటే ముందు అతని ధన సంరక్షణ గురించి ఆదేశించబడింది. అనాధల సొమ్ము దరిదాపులకుకూడా పోవద్దని ఆదేశించబడింది. సంరక్షించే నిమిత్తగిం సహాయం చేయచ్చని అభివృద్ధి పరిచే నిమిత్తం వ్యాపారంలో పెట్టవచ్చని యుక్త వయస్సుకు రాగానే అనాధలసొమ్ము వారికి అప్పగించాలని ఆదేశించబడింది.

ఆతరువాత ప్రజలతో ఉన్న వ్యవహారాలను, లావాదేవీలను, ఒప్పందాలను, ప్రమాణాలను పాటించండి. మోసగించటానికి ప్రయత్నించకండి. ఎందుకంటే తీర్పుదినంనాడు వాటన్నిటి గురించి ప్రశ్నించబడుతుందని, శిక్షను చవిచూడవలసి ఉంటుందని హచ్చరించబడింది.

35. ఈ వాక్యంలో కొలతల్లో తూనికల్లో మోసం చేయరాదని ముస్లిములను ఆదేశించడం జరిగింది. ఇదేమంచిదని, ఇందులోనే లాభం ఉందని హితబోధ చేయబడింది. వ్యవహారాల్లో సత్యసంధతవల్ల అల్లాహ్ (త) ఆహారంలో శుభాన్ని కలుగ జేసాశ్తాడు. తీర్పుదినంనాడు సాఫల్యము లభిస్తుంది (తైసీరు రహ్మాన్).

36. ఏవిషయములను గురించి మీకు జ్ఞానంలేదో వాటిని గురించి అనుమానాలు వ్యకగించేయకండి. ఇతరుల రహస్యాలను వెదక్కండి అదేవిధంగా తెలియని దాని గురించి ఆచరించకండి. ఎందుకంటే చెవులను, కళ్ళను, మనస్సును ప్రశ్నించడం జరుగుతుంది. ఎందుకంటే ఈ మూడే జ్ఞానానికి మార్గాలు. తీర్పుదినంనాడు అల్లాహ్ (త) వాటిని ప్రశ్నిసాగడు.

37. గర్వంగా అహంకారంగా నడవడమంటే అల్లాహ్‌కు ఇష్టంలేదు. అందువల్లే ఖారూన్‌ని ఆతని సంపదతో సహా భూమిలో పాతివేయడం జరిగింది. (అల్ ఖసస్-81). ఒక హదీస్‌లో ఇలాఉంది 3ఒక వ్యక్తి రెండు వస్త్రాలు ధరించి అహంకారంగా నడిచేవాడు అతన్ని భూమిలో పాతివేయుటం జరిగింది. తీర్పుదినం వరకు దిగబడుతూనే ఉంటాడుర(ముస్లిమ్). అల్లాహ్ కు అనుకువ, వినమ్రత అంటే ఎంతో ఇష్టం. పేర్కొనబడినవన్నీ చెడుకార్యాలు. వాటినుండి వారించబడింది.

41. అనేకవిధాలుగా బోధించటం, హితబోధ చేయుటం, ప్రోత్సహించటి, ఉదాహరణలివ్వటం, సంఘటనలు పేర్కొనటం, హెచ్చరించటం జరిగింది. వారు అర్థం చేసుకోవాలని. కాని వారు అవిశ్వాసంలో, విగ్రహారాధనలో, అంధకారంలో ఎంత చిక్కుకొని ఉన్నారంటే వారు సత్యానికి చేరువ అయ్యేబదులు దానికి మరింత దూరమవుతున్నారు. ఎందుకంటే వాళ్ళు ఈ ఖుర్‌ఆన్‌ను మంత్రా లుగా, జోస్యంగా, పద్యాలుగా భావిసుగిన్నారు. మరివారిలో రుజుమార్గాన్ని పొందగలరు? (అహ్‌సనుల్ బయాన్)

43. ఓ ప్రవక్తా! అల్లాహ్‌కు భాగస్వాములు ఉన్నారనే భావించే, అల్లాహ్‌తోపాటు ఇతరులను ఆరాధించే అవిశ్వాసులతో దైవసామీప్యతకోసం ఇతరుల ప్రార్థనకూడ సంభవం అయితే, ఆయన్నే పూజించటం జరుగుతుంది. అందువల్ల మీరందరు ఆయన్నే ఆరాధించాలి. మీ ఆరాధ్యులుకూడ ఆయన్నే ఆరాధిస్తారు. అల్లాహ్ తఆల ఈభాగస్వామ్యాన్ని అంతమొందించేందుకే ప్రవక్తలను పంపాడు. అల్లాహ్‌కు భాగస్వామ్యం అంటే ఏమాత్రం ఇష్టం ఉండదు. అల్లాహ్ తఆల వీరు కల్పిస్తున్న వాటన్నిటికీ అతీతుడు. అల్లాహ్ నిష్కలంకుడు. ఆతనికి సంతానంలేదు, ఆయన ఎవరి సంతానముకాదు. ఆతనికి సాటి ఎవరూలేరు. (అల్ ఫజ్‌లుల్ కబీర్, తఫ్సీరె ఇబ్నె కసీర్)

44. అంటే ప్రాణులన్నీ తమతమ పద్ధతుల్లో ఆయన్నే కొనియాడుతున్నాయి/ ఈవిషయం ఇతరవాక్యాల ద్వారాకూడా తెలుస్తుంది. (సూరతుస్సాద్-18). పర్వతాలు కొండలు ఆయన్ని జపిస్తాయని, రాళ్ళురప్పలు, చెట్లు, చేమలు, ప్రార్థిస్తాయని ఉంది. ఒక హదీస్‌లో చీమలు అల్లాహ్‌ను స్తుతిస్తాయని ఉంది. (బుఖారి). మక్కాలో ఒక రాతి బండ ఉండేదని, అది ప్రవక్త (స)కు సలాం చేసేదని (ముస్లిమ్). ఈవాక్యాలు, హదీసులద్వారా చెట్లుచేమలు రాళ్ళు రప్పలు, కూడ తమతమ పద్ధతిలో అల్లాహ్‌ను ప్రార్థిస్తాయని, దాన్ని మనం గ్రహించలేమని కాని వాటికున్న శక్తి కొలది అవి స్తుతిస్తాయని విశదపర్చబడింది! (అహ్‌సనుల్ బయాన్)

45-46- వెనుకటి వాక్యంలో సత్యతిరస్కారులను గూర్చి ప్రస్తావించబడింది. ఈ వాక్యంలో వారు ఖుర్‌ఆన్ పట్ల ఇదేవిధంగా ప్రవర్తిస్తున్నారని, దానిపైపు మరలటంలేదని, దాన్ని విని అర్థంసుకునే ప్రయత్నం చేయడంలేదని పేర్కొనబడింది. అల్లాహ్ నియమం ప్రకారం కళ్ళు విప్పకపోతే మీముందు వల్లని తెర ఏర్పడుతుంది. అవిశ్వాసుల ప్రవర్తనను గురించి ఖుర్‌ఆన్ అనేకచోట్ల ప్రస్తావించింది. ఇక్కడకూడా దీన్ని గురించి సూచించిది. తిరస్కారుల ఈ పరిస్థితి వారు ఎంచుకొన్నదే. చూడని వారి కళ్ళపై తెర ఏర్పడుతుంది. కాని ఆ తెరకనబడదు. అది వారి అశ్రద్ధ, తిరస్కారం వల్ల ఏర్పడిన తెరఅయి ఉంటుంది. దాన్ని మానవ దృష్టి పొందలేదు. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్). ఒకేఒక్క ఆరాధ్యుడ్ని ప్రార్థించటమంటే వారికి చాలా అసహ్యంగా ఉంది. దాన్ని విన్నవెంటనే పారిపోవటానికి సిద్ధమౌతారు.

47. ఎగతాళి చేసేందుకు, విమర్శించేందుకు మీమాటలను శ్రద్ధగా వింటారు.

48. వీరు అస్థిరతకు గురి అయ్యారు. ఒక్కోసారి మిమ్మల్ని మాంత్రికుడని, మరోసారి జోశ్యుడని ఇంకోసారి మరేదో అని అంటున్నారు. (తైసీరుల్ ఖుర్ఆన్)

---

<u>49 నుండి 69 వరకు వాక్యాల అనువాదం.</u>

49.వారు ఇలా అంటారు. మేము ఎముకలుగా, మట్టిగా మురిగిపోయినప్పుడు, సరికొత్తగా సృష్టింపబడి లేపబడతామా? 50. వారితో ఇలా అను, మీరు రాయిగాకాని, ఇనుముగాకాని మారిపోయినా, లేదా తిరిగి బ్రతికింపబడి లేపటానికి అసాధ్యమైనదని మీరు భావిస్తున్నటువంటి వాటికంటే కూడా ఎక్కువ కఠినమైనటువంటి వస్తువుగా మారిపోయినాసరే వారు తప్పకుండా ఇలా అడుగుతారు మమ్మల్ని మరల బ్రతికించి లేపగలవాడెవ్వడు? ఇలా పలుకు మిమ్మల్ని మొదటిసారి పుట్టించినవాడే వారు తలలు ఊపుతూ, సరే ఇది ఎప్పుడు జరుగుతుంది? అని అడుగుతారు. నీవు ఇలాచెప్పు, ఆ సమయం దగ్గరిలోనే ఉండవచ్చు 52. ఆనాడు ఆయన మిమ్మల్ని పిలుస్తాడు. మీరు ఆయనను స్తుతిస్తూ ఆయనపిలుపునకు సమాధానంగా బయటకు వస్తారు. అప్పుడు మీరు మేము కేవలం కొంత సేపు మాత్రమే ఈస్థితిలో పడిఉన్నాము అని భావిస్తారు. 53. ప్రవక్తా! నాదాసులకు, వారు తమనోట అత్యుత్తమమైన మాటనే పలుకుతూ ఉండాలి అని చెప్పు. అసలు మానవుల మధ్య కలహాన్ని సృష్టించటానికి ప్రయత్నించేసేవాడు షైతానే. అసలు విషయం ఏమిటంటే షైతాను మానవుడికి బహిరంగ శత్రువు. 54. మీప్రభువు పరిస్థితిని బాగా ఎరుగును. ఆయన తన ఇష్టప్రకారం మిమ్మల్ని కరుణిస్తాడు. తన ఇష్టప్రకారం మిమ్మల్మి శిక్షిస్తాడు. ఓ ప్రవక్తా! మేము నిన్ను ప్రజలకు సంరక్షకుడిగా నియమించి పంపలేదు. 55. భూమ్యాకాశాలలోని ప్రాణికోటిని నీ ప్రభువు బాగా ఎరుగును. మేము కొందరు ప్రవక్తలను మరికొందరు ప్రవక్తల కంటే ఉన్నత స్థానాలను ప్రసాదించాము. మేమే దావూద్‌కు జబూర్ గ్రంథాన్ని ప్రసాదించాము. 56. వారితో ఇలా అను, మీరు దేవుణ్ణి కాదని మీరు ఆరాధించేవారిని పలిచి చూడండి. వారు మీపై ఆపదనూ మరల్చనూలేరు, మార్చనూలేరు.57. ఈ ప్రజలు వెమొరపెట్టుకుంటున్నవారే స్వయంగా తమ ప్రభుసాన్నిధ్యాన్ని పొందటానికి మార్గాన్ని

وَ
قَالُوٓا ءَاِذَا كُنَّا عِظَامًا وَّرُفَاتًا ءَاِنَّا لَمَبْعُوْثُوْنَ
خَلْقًا جَدِيْدًا ۝ قُلْ كُوْنُوْا حِجَارَةً اَوْ حَدِيْدًا ۝ اَوْ
خَلْقًا مِّمَّا يَكْبُرُ فِيْ صُدُوْرِكُمْ ۚ فَسَيَقُوْلُوْنَ مَنْ يُّعِيْدُنَا ۖ

قُلِ الَّذِيْ فَطَرَكُمْ اَوَّلَ مَرَّةٍ ۚ فَسَيُنْغِضُوْنَ اِلَيْكَ
رُءُوْسَهُمْ وَيَقُوْلُوْنَ مَتٰى هُوَ ۖ قُلْ عَسٰٓى اَنْ يَّكُوْنَ
قَرِيْبًا ۝ يَوْمَ يَدْعُوْكُمْ فَتَسْتَجِيْبُوْنَ بِحَمْدِهٖ وَتَظُنُّوْنَ
اِنْ لَّبِثْتُمْ اِلَّا قَلِيْلًا ۝ وَقُلْ لِّعِبَادِيْ يَقُوْلُوا الَّتِيْ
هِيَ اَحْسَنُ ۖ اِنَّ الشَّيْطٰنَ يَنْزَغُ بَيْنَهُمْ ۖ اِنَّ الشَّيْطٰنَ
كَانَ لِلْاِنْسَانِ عَدُوًّا مُّبِيْنًا ۝ رَبُّكُمْ اَعْلَمُ بِكُمْ ۖ
اِنْ يَّشَاْ يَرْحَمْكُمْ اَوْ اِنْ يَّشَاْ يُعَذِّبْكُمْ ۖ وَمَآ اَرْسَلْنٰكَ
عَلَيْهِمْ وَكِيْلًا ۝ وَرَبُّكَ اَعْلَمُ بِمَنْ فِي السَّمٰوٰتِ وَ
الْاَرْضِ ۖ وَلَقَدْ فَضَّلْنَا بَعْضَ النَّبِيّٖنَ عَلٰى بَعْضٍ وَّ
اٰتَيْنَا دَاوٗدَ زَبُوْرًا ۝ قُلِ ادْعُوا الَّذِيْنَ زَعَمْتُمْ مِّنْ
دُوْنِهٖ فَلَا يَمْلِكُوْنَ كَشْفَ الضُّرِّ عَنْكُمْ وَلَا تَحْوِيْلًا ۝
اُولٰٓئِكَ الَّذِيْنَ يَدْعُوْنَ يَبْتَغُوْنَ اِلٰى رَبِّهِمُ
الْوَسِيْلَةَ اَيُّهُمْ اَقْرَبُ وَيَرْجُوْنَ رَحْمَتَهٗ وَيَخَافُوْنَ

منزل

వెతుకుతున్నారు. ఒకరితో ఒకరు పోటీపడుతున్నారు. వారు, ఆయన కారుణ్యాన్ని ఆశిస్తున్నారు. ఆయన శిక్షకు భయపడుతున్నారు. నిజానికి నీప్రభువు శిక్షే భయపడదగినది. 58. తీర్పుదినానికి ముందు మేము నాశనం చేయ్యని లేక కఠిన శిక్షకు గురి చెయ్యని పట్టణమంటూ ఏదీఉండదు. ఈ విషయం దైవగ్రంథంలో వ్రాయబడిఉన్నది. 59. సూచనలను పంపకుండా మమ్మల్ని ఏదీ ఆపలేదు. వారికి పూర్వం ఉన్న ప్రజలు వాటిని తిరస్కరించారు, అనే విషయం తప్ప. సమూదుకు మేము ప్రత్యక్ష నిదర్శనంగా ఒక ఆడ ఒంటెను తెచ్చి ఇచ్చాము. వారు దానిపట్ల క్రూరంగా ప్రవర్తించారు. మేము నిదర్శనాలను పంపుతున్నది ప్రజలు వాటినిచూసి భయపడాలనే. 60. ఓ ప్రవక్తా! నీప్రభువు ఈప్రజలను పరివేష్టించి (చుట్టుముట్టి) ఉన్నాడని మేము నీకు ఇదివరకే చెప్పి ఉన్నాము. మేము నీకు ఇప్పుడు చూపించిన దానినీ, ఖురానులో శపించబడిన వృక్షాన్ని మేము వారికి ఒక పరీక్షగా చేశాము. మేము వారిని హెచ్చరిస్తూ ఉన్నాము. కాని హెచ్చరిక వారి మూర్ఖత్వాన్ని పెంచుతూనే పోతుంది. 61. మేము దైవదూతలతో ఆదమ్‌కు సాష్టాంగపడండి అని చెప్పాము. అప్పుడు వారంతా సాష్టాంగపడ్డారు. కాని ఇబ్లీసు అలాచెయ్యలేదు. వాడు ఏమిటీ! నీవు మట్టితో చేసినవాడికి నేను సాష్టాంగపడాలా? అని అన్నాడు. 62. ఇంకా వాడు ఇలా అన్నాడు, చూశావా నీవు నాపై ఆధిక్యం ఇచ్చిన వాడిని? ఒకవేళ నీవు నాకు ప్రళయం దినం వరకు వ్యవధినిస్తే వాడి మొత్తం వంశాన్ని నాశనంచేస్తాను. కేవలం, కొందరు మాత్రమే తప్పించుకోగలుగుతారు. 63. అల్లాహ్ తఆల ఇలా ఆదేశించాడు సరే పో. వారిలో నిన్ను అనుసరించే వారందరికి నీతోపాటు నరకమే పరిపూర్ణ ప్రతిఫలంగా లభిస్తుంది. 64. నీవు ఎవరిని నీసందేశంతో భ్రష్టులుగా చెయ్యగలవో చెయ్యి. వారిపైకి నీ అశ్విక (అశ్వ) దళాన్ని, నీ పదాతి దళాన్ని పంపు. ధనంలోనూ, సంతానంలోనూ, వారితోపాటు భాగాన్ని కలిగి ఉండు. వారిని వాగ్దానాల వలలో బంధించి ఉంచు. షైతాను వాగ్దానాలు ఒక మోసం తప్ప మరేమీకావు. 65. నిస్సందేహంగా నాదాసులపై నీకు ఎలాంటి అధికారము లభించదు. నమ్మకానికి నాప్రభువేచాలు.66. సముద్రంలో మీకొరకు ఓడలను నడిపేవాడే మీప్రభువు. తద్వారా మీరు ఆయన అనుగ్రహాన్ని వెతుకుతూరు. వాస్తవానికి ఆయన మీపట్ల ఎంతో కనికరంకలవాడు.



عَذَابَهٗ ۭ اِنَّ عَذَابَ رَبِّكَ كَانَ مَحْذُوْرًا ۝٥٧ وَاِنْ مِّنْ
قَرْيَةٍ اِلَّا نَحْنُ مُهْلِكُوْهَا قَبْلَ يَوْمِ الْقِيٰمَةِ اَوْ مُعَذِّبُوْهَا
عَذَابًا شَدِيْدًا ۭ كَانَ ذٰلِكَ فِي الْكِتٰبِ مَسْطُوْرًا ۝٥٨
وَمَا مَنَعَنَآ اَنْ نُّرْسِلَ بِالْاٰيٰتِ اِلَّآ اَنْ كَذَّبَ بِهَا
الْاَوَّلُوْنَ ۭ وَاٰتَيْنَا ثَمُوْدَ النَّاقَةَ مُبْصِرَةً فَظَلَمُوْا بِهَا ۭ
وَمَا نُرْسِلُ بِالْاٰيٰتِ اِلَّا تَخْوِيْفًا ۝٥٩ وَاِذْ قُلْنَا لَكَ اِنَّ
رَبَّكَ اَحَاطَ بِالنَّاسِ ۭ وَمَا جَعَلْنَا الرُّءْيَا الَّتِيْٓ اَرَيْنٰكَ
اِلَّا فِتْنَةً لِّلنَّاسِ وَالشَّجَرَةَ الْمَلْعُوْنَةَ فِي الْقُرْاٰنِ ۭ
وَنُخَوِّفُهُمْ ۙ فَمَا يَزِيْدُهُمْ اِلَّا طُغْيَانًا كَبِيْرًا ۝٦٠ وَاِذْ قُلْنَا
لِلْمَلٰۗىِٕكَةِ اسْجُدُوْا لِاٰدَمَ فَسَجَدُوْٓا اِلَّآ اِبْلِيْسَ ۭ قَالَ
ءَاَسْجُدُ لِمَنْ خَلَقْتَ طِيْنًا ۝٦١ قَالَ اَرَءَيْتَكَ هٰذَا الَّذِيْ
كَرَّمْتَ عَلَيَّ ۡ لَىِٕنْ اَخَّرْتَنِ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ لَاَحْتَنِكَنَّ
ذُرِّيَّتَهٗٓ اِلَّا قَلِيْلًا ۝٦٢ قَالَ اذْهَبْ فَمَنْ تَبِعَكَ مِنْهُمْ
فَاِنَّ جَهَنَّمَ جَزَاۗؤُكُمْ جَزَاۗءً مَّوْفُوْرًا ۝٦٣ وَاسْتَفْزِزْ مَنِ
اسْتَطَعْتَ مِنْهُمْ بِصَوْتِكَ وَاَجْلِبْ عَلَيْهِمْ بِخَيْلِكَ وَ
رَجِلِكَ وَشَارِكْهُمْ فِي الْاَمْوَالِ وَالْاَوْلَادِ وَعِدْهُمْ ۭ وَمَا
يَعِدُهُمُ الشَّيْطٰنُ اِلَّا غُرُوْرًا ۝٦٤ اِنَّ عِبَادِيْ لَيْسَ لَكَ
عَلَيْهِمْ سُلْطٰنٌ ۭ وَكَفٰى بِرَبِّكَ وَكِيْلًا ۝٦٥ رَبُّكُمُ الَّذِيْ يُزْجِيْ
لَكُمُ الْفُلْكَ فِي الْبَحْرِ لِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ ۭ اِنَّهٗ كَانَ
بِكُمْ رَحِيْمًا ۝٦٦

67. సముద్రంలో మీకేదన్నా ఆపద వచ్చినప్పుడు ఆయన ఒక్కడు తప్ప మీరు పిలిచేవారంతా మటుమాయమైపోతారు. కాని ఆయన మిమ్మల్ని రక్షించి నేలపైకి చేర్చినప్పుడు మీరు ఆయన నుండి ముఖం త్రిప్పుకుంటారు. నిజంగా మానవుడు చాలా కృతఘ్నుడు. 68. సరే మీరు ఈ విషయాన్ని గురించి పూర్తిగా నిర్భయంగా ఉన్నారా, అల్లాహ్ మిమ్మల్ని ఎన్నడూ సముద్రంవెలుపలే భూమిలోనికి అణగ ద్రొక్కడనీ లేదా మీపైకి రాళ్ళను కురిపించే తుఫానును పంపడనీ మీరు నిర్భయంగా ఉన్నారు? అప్పుడు మిమ్మల్ని రక్షించే ఏసహాయకుడూ మీరు పొందలేరు. 69. అల్లాహ్ మళ్ళీ ఎప్పుడైనా మిమ్మల్ని సముద్రం లోనికి తీసుకు పోతాడనా, మీ కృతఘ్నుతకు ఫలితంగా మీపైకి తీవ్రమైన తుఫాను గాలులను పంపి మిమ్మల్ని ముంచివేస్తాడనీ, మీ ఈముగింపు గురించి ఆయనను అడిగే వాడెవ్వడూ మీకు లభించడనీ మీరు భయపడటంలేదా?

وَاِذَا مَسَّكُمُ الضُّرُّ فِى الْبَحْرِ ضَلَّ مَنْ
تَدْعُوْنَ اِلَّآ اِيَّاهُ ۚ فَلَمَّا نَجّٰىكُمْ اِلَى الْبَرِّ اَعْرَضْتُمْ ؕ وَ
كَانَ الْاِنْسَانُ كَفُوْرًا ﴿٦٧﴾ اَفَاَمِنْتُمْ اَنْ يَّخْسِفَ بِكُمْ جَانِبَ
الْبَرِّ اَوْ يُرْسِلَ عَلَيْكُمْ حَاصِبًا ثُمَّ لَا تَجِدُوْا لَكُمْ
وَكِيْلًا ﴿٦٨﴾ اَمْ اَمِنْتُمْ اَنْ يُّعِيْدَكُمْ فِيْهِ تَارَةً اُخْرٰى
فَيُرْسِلَ عَلَيْكُمْ قَاصِفًا مِّنَ الرِّيْحِ فَيُغْرِقَكُمْ بِمَا كَفَرْتُمْ ۙ
ثُمَّ لَا تَجِدُوْا لَكُمْ عَلَيْنَا بِهٖ تَبِيْعًا ﴿٦٩﴾

منزل۴

---

**వాక్యాల సంబంధం :–** వెనుకటి వాక్యాల్లో అవిశ్వాసులు, విగ్రహారాధకులు ఖుర్ఆన్ లోని ఏకత్వాన్ని గురించివిని, అంటే కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలనీ, ఆయన్నే సహాయం కోరాలని, ఇతరులను ప్రార్థించకూడదని, ఇతరులను సహాయం కోరరాదని అసహ్యాహించు కునేవారు. ప్రవక్త (స) ని మాంత్రికుడు అనేవారు. ఈవాక్యాల్లో మరణించిన తరువాత మళ్ళీ బ్రతికింపబడటాన్ని అసాధ్యంగా భావించి తిరస్కరించేవారు. వారికి సమాధానంగా అల్లాహ్ (త) సజీవులుగా చేస్తాడనీ, ఆ సమయం సమీపంలోనే ఉన్నదని, ఎందుకంటే శవాన్ని ఖననం చేసిన వెంటనే అతన్ని సజీవునిగా చేయబడుతుందనీ, ప్రశ్నించడం జరుగుతుదనీ స్వర్గనరకాలు చూపించబడతాయని ప్రస్తావించబడింది.

**49 నుండి 69 వాక్యాల వ్యాఖ్యానం :– 49–52.** అవిశ్వాసులకు ఏకత్వంపట్ల, దైవదౌత్యంపట్ల ఉన్న అనుమానాలను పరిష్కరించటం జరిగింది. మరణాంతర జీవితం పట్ల ఉన్న వారి అనుమానాలను ఖండించటం జరిగింది. అవిశ్వాసులు మానవులు మరణించిన తరువాత మట్టి అయిపోయిన తరువాత మళ్ళీ బ్రతికి బట్టకట్టడాన్ని ఆశ్చర్యంగా భావించారు.

దీనికి సమాధానంగా శవాన్ని ప్రాణంపోసి సజీవం చేయటం మాకు చాలా సులయిన పని అని అల్లాహ్ తెలియజేసాడు. అల్లాహ్‌కు అసాధ్యం అంటూఏదీలేదు. అవిశ్వాసులు మమ్మల్ని ఎవరు బ్రతికిస్తారని విర్రవీగేవారు. దానికి మిమ్మల్ని మొదట సృష్టించినవాడే మళ్ళీ బ్రతికిస్తాడని సమాధానం ఇవ్వబడింది. దీన్ని విని అవిశ్వాసులు ఆశ్చర్యం వ్యక్తంం చేసారు. ఆదినం దగ్గరలోనే ఉందని, మిమ్మల్ని పిలిచిన వెంటనే వెళతారని శవాల్ని సజీవం చేయటంలో ఏమాత్రం ఆలస్యం జరుగదు. ఒక అభిప్రాయం ప్రకారం అల్లాహ్ పిలిచిన వెంటనే శవాలు లేచి కూర్చుంటాయని, ఇంకా అల్లాహ్‌ని ప్రార్థిసూ ఉంటారని ఉంది (అల్ ఖాఫ్-41). అప్పుడు వారు భూలోక జీవితాన్ని చాలా స్వల్పసమయంగా భావిస్తారు (తైసీరు ర్రహ్మాన్)

53-55- ఈ వాక్యాలలో అవిశ్వాసులతో మంచిగా మాట్లాడమని, ముస్లిములను ఆదేశించబడింది. చెడుగా మాట్లాడటంవల్ల వారు ఇస్లాం స్వీకరించటానికి బదులు, దాన్ని అసహ్యించు కోవటం జరుగుతందని హితబోధ చేయబడింది. కొందరు ముస్లిములు అవిశ్వాసులను మీరు నరకవాసులు అని అనేవారు. అపై ఈవాక్యం అవతరించింది. ఎటువంటి సందేహం లేకుండా ఒక వ్యక్తినికాని, ఒక సంఘాన్నికాని మీరు నరకవాసులని అనరాదు. ఎందుకంటే ఎవరి సమాప్తం ఎలాజరుగుతుందో ఎవరికీ తెలియదు. మీరు నరకవాసులు అని అంటున్న వారు స్వర్గవాసులు కావచ్చు, వీరు స్వర్గవాసులు అంటున్న మీరు నరకవాసులు కావచ్చు. అయితే మీరు ఇది సత్యమని, ఇది అసత్యమని అనవచ్చును కాని అలా అనుట ఎవరికీ తగదు. (6-108),(16-125)ల ద్వారా మరిన్ని విషయములు తెలుస్తాయి. ఆలోచనాసరళి సరిగ్గా ఉండాలి. ఆదేశించటంలో  సున్ని తత్వం ఉండాలి. మీరు సత్యంగా భావించిన దాన్ని ఆచరించండి. దానిగూర్చి ఇతరులకు కూడ హితబోధ చేయండి. అయితే సాఫల్యం అసాఫల్యాలకు మీరు బాధ్యులుకారు. ఎవరు పుణ్యాత్ములో ఎవరు పాపాత్ములో కేవలం అల్లాహ్‌కే తెలుసు మీరు నరక వాసులు అన్నంత మాత్రమున వారు నరకవాసులు అయిపోరు. ఏంమాట్లాడినా, మంచితనంతో మాట్లాడండి. కోపంగా, కఠినంగా ప్రవర్తించకండి.

షైతాన్ ప్రజల మధ్య కలహాలు, జగడాలు, కల్పించాలని ప్రయత్నిస్తాడు. ఈవిధంగా ప్రజలు వర్గాలుగా విడిపోతారు. అసలు ఉద్దేశం మార్గదర్శకం, హితబధ అయిఉండాలి. ఆతరువాత ఇది దైవగ్రంథమని, కోరిన వారికి సాఫల్యం ప్రసాదించబడుతుందని, కోరిన వారిని శిక్షించబడుతుందని పేర్కొనబడింది. ఓ ప్రవక్తా! ప్రజల పట్ల మీరు బాధ్యులు కారని,ప్రజల సాఫల్యానికి, అసాఫల్యానికి మీరు బాధ్యులు కారని వివరించబడింది. ప్రవక్తలకే ఈబాధ్యత లేనప్పుడు ఇతరులు దాని గురించి ఆలోచించడం ఎంతమాత్రం తగదు. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్)

57. ఈవాక్యంలో అల్లాహ్ తప్ప, అంటే దైవదూతలు, మహానుభావుల చిత్రపటాలు మరియు విగ్రహాలు అని అర్థం. వాటిని వారు పూజించేవారు. లేదా ఈసా (అ) వారిని యూదులు, క్రైస్తవులు అల్లాహ్ కుమారుడు అనేవారు. వారిని దైవత్వ గుణాలు గలవారుగా భావించేవారు. లేదా ముస్లిములైన జిన్నాతులు కావచ్చును. ఈవాక్యంలో వారుకూడా తమ ప్రభువు సాన్నిధ్యాన్ని పొందేందుకు ప్రయత్నిస్తారనీ, ఆయన కారుణ్యాయన్ని కోరుతారనీ ఆయనకు భయపడుతూ ఉంటానీ పేర్కొనబడింది. ఈ వాక్యంలో అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ లాభాన్ని చేకూర్చలేరనీ, కష్టాల్ని దూరం చేయలేరనీ, స్థితులను మార్చలేరనీ, పేర్కొన బడింది. అంటే సత్కార్యాల ద్వారా దైవసామీప్యతను కోరుతూఉంటారు.

దీన్నే వసీల అంటారు. కాని సమాధి పూజారులు వివరించే మరణించిన వారిపేర మొక్కుబడులు చెల్లించుట, వారి సమాధులపై వస్త్రాలను కప్పుట, జాతరలు, వారిని సహాయంకోరుట ఇది వసీల (దైవసాన్నిహిత్యం అన్వేషించుట) కాదు. అల్లాహ్ మనందరిని వాటికి దూరంగా ఉంచుగాక. ఆమీన్.

58. పుస్తకం అంటే అల్లాహ్ వద్ద ఉన్న మూలగ్రంథం. అంటే తీర్పుదినానికి ముందు మేము పట్టణాలన్నింటినీ నాశనం చేస్తాము దీనకంతటికీ కరణం వారి అవిశ్వాసం, విగ్రహారాధన ఇంకా హింస, అజ్ఞానంగా ప్రవర్తించటమే. ఇదంతా తీర్పు దినానికి ముందే జరుగుతుంది. (అహ్‌సనుల్ బయాన్)

59. మహాత్యాన్ని ప్రదర్శించటమంటే తమాషా అని అర్థంకాదు. ప్రవక్తకు తోడుగా దైవశక్తి ఉందని నిరూపించటం అవుతుంది. అవిశ్వాసులు బైతుల్ ముఖద్దస్ గురించి ప్రశ్నిస్తే ప్రవక్త (స) చెప్పాపోయారు.

60. అవిశ్వాసులు మీరాజ్ సంఘటనలో నరకంలో పెరిగే ముండ్లచెట్టు పట్లకూడ ఎగతాళిగా అది నరకంలో అగ్నిలో ఎలాపెరుగుతుంది అని అనేవారు. మేరాజ్ సంఘటనలో ప్రవక్త (స) శారీరకంగా వెళ్ళటం అవిశ్వాసులకు ఆశ్చర్యం కలిగించింది. (తైసీరుల్ ఖుర్ఆన్)

61-65. అసలు అవిశ్వాసుల తిరస్కారం, ధిక్కారం ఇబ్లీసును అనుసరించిన ఫలితంగానే జరిగింది. అందువల్ల షైతాన్ చేష్టలను గూర్చి ఇక్కడ పేర్కొనబడింది. అల్లాహ్‌ను తిరస్కరించే, సత్యాన్ని ధిక్కరించే గుణం కేవలం షైతాన్‌ను మరియు వాడి అనుచరులదే అయి ఉంటుంది. నరకమే వారందరి నివాసస్థలం అవతుంది. ఇబ్లీసు గురించి 1,7,15,17,18,20,38 సూరాల్లో ప్రస్తావించబడింది. ఇక్కడ అయిదు వాక్యాల్లో దీన్ని ప్రస్తావించటం జరిగింది. ఇందులో ఆదమ్‌ని సృష్టించి, దైవదూతలను అతన్ని సాష్టాంగ ప్రమాణం చేయమని ఆదేశించబడింది. కాని ఇబ్లీసు అలా చేయలేదు ఈవిధంగా ఇబ్లీసు ఆదం సంతానాన్ని రుజుమార్గం (సన్మార్గం) నుండి తప్పిస్తానని తీర్పుదినం వరకు తనకు వ్యవధి ఇవ్వమని అనుమతి కోరాడు. అలాగే వాడికి అనుమతి ఇవ్వబడింది.

ఆ తరువాత షైతాన్ వాగ్దానం ఎప్పుడూ మోసపూరితంగా ఉంటుందని అల్లాహ్ తఆల హెచ్చరించాడు. నా దాసులపై నీ అధికారం చెల్లదనీ, వారిని నీవు రుజుమార్గం నుండి తప్పించలేవని వారి ప్రభువు వారికి అండగా ఉంటాడనీ హెచ్చరించబడింది. అన్నివ్యవహారాల్లో అల్లాహ్‌నే నమ్మాలని, ఆయన సహాయాన్నే కోరాలని, అల్లాహ్ ఒక్కడే వారికొరకు చాలని హితబోధ చేయబడింది.

66-68. వరకు అల్లాహ్ తఆల ఏకత్వాన్ని గురించి, దైవత్వాన్ని గురించి కొన్ని సూచనలు వివరించటం జరిగింది. మానవులందరినీ ఉద్దేశించి, గాలులద్వారా సముద్రాల్లో ఓడలను నడిపేవాడే మీ ప్రభువని, మీరు మీఇష్టంవచ్చిన చోట వ్యాపార నిమిత్తం, ఆహారం అన్వేషిస్తూవెళ్తూఉంటారు. మీప్రభువు చాలా దయామయుడు అని పేర్కొన బడింది. సముద్రము మధ్యలో మీకు కష్టాలు, ఆపదలు వస్తే మీరు మీచిల్లరదేవతలను వదలి అల్లాహ్‌నే మొరపెట్టుకుంటారు. కాని మిమ్మల్ని ఒడ్డుకు చేర్చిన తరువాత ఆతన్ని మర్చిపోతారు. ఇంకా అసత్య ఆరాధ్యులను ఆరాధించటం ప్రారంభిస్తారు. ఎందుకంటే మానవుడు నిజంగా కృతఘ్నుడే.

68. ఈవాక్యంలో కృతఘ్నత పట్ల హెచ్చరిస్తూ సముద్రంనుండి బయటికి వచ్చిన మీకు భూమిలో కృంగి పోతారని, తుఫాను వల్ల మీపై రాళ్ళ వర్షం కురుస్తుందని, మిమ్మల్ని నాశనం చేయడం జరుగుతుదని మీకు సహాయంచేసేవాడెవడూ ఉండడనీ ఏమాత్రం భయంలేదా? అల్లాహ్ తప్ప మీకు సహాయం చేసేవాడు ఆహారం ఇచ్చేవాడు, రక్షించేవాడు లేనప్పుడు మరి ఆయన్నే ఎందుకు విశ్వసించరు. ఆయన్నే ఎందుకు ఆరాధించరు? (తైసీరు ర్రహ్మాన్)

---

**70 నుండి 89 వరకు వాక్యాల అనువాదం**

وَلَقَدْ كَرَّمْنَا بَنِيٓ ءَادَمَ وَحَمَلْنَٰهُمْ فِي ٱلْبَرِّ وَٱلْبَحْرِ وَرَزَقْنَٰهُم مِّنَ ٱلطَّيِّبَٰتِ وَفَضَّلْنَٰهُمْ عَلَىٰ كَثِيرٍ مِّمَّنْ خَلَقْنَا تَفْضِيلًا ۝

70. మేము ఆదమ్ సంతానానికి పెద్దరికాన్ని ప్రసాదించాము. వారికి నేలపై, నీటిపై నడిచే వాహనాలను ప్రసాదించాము. వారికి పరిశుద్ధమైన వస్తువులను ఆహారంగా ప్రసాదించాము. మేము సృష్టించిన ఎన్నో ప్రాణులపై వారికి స్పష్టమైన ఆధిక్యాన్ని అనుగ్రహించాము.

71. ఆరోజు మేము ప్రతి వర్గాన్ని దాని నాయకునితోపాటు పిలుస్తాము. అప్పుడు తమ కుడి చేతికి కర్మపత్రం ఇవ్వబడినవారు, తమ కర్మ పత్రాన్ని చదువుకుంటారు. వారికి రవ్వంత అన్యాయంకూడా జరుగదు 72. ఈ ప్రపంచంలో అంధుడై మెలిగేవాడు, పరలోకంలోకూడా అంధుడుగానే ఉంటాడు. అంతేకాదు, మార్గాన్ని పొందటంలో అంధునికంటే కూడా అధికంగా విఫలుడౌతాడు. 73. ఓ ప్రవక్తా! ఈ ప్రజలు నిన్ను పరీక్షకు గురిచేసి మేము నీవైపునకు పంపిన వహీ నుండి నిన్ను మరలించటానికి విశ్వప్రయత్నాలు చేశారు. ఒకవేళ నీవు ఆలాచేస్తే వారు నిన్ను మిత్రుడుగా చేసుకొని ఉండేవారు. 74. మేము ఒక వేళ నీకు మనో బలాన్ని ఇచ్చి ఉండక పోతే నీవు వారివైపునకు కొంతైనా మొగ్గి ఉండే వాడవు అనే ది అసంభవమేమీ కాదు 75. అప్పుడు మేము నీకు ప్రపంచంలోనూ రెట్టింపు శిక్షను రుచి చూపి ఉండేవారము. పరోకంలోకూడా రెట్టింపు శిక్షే. ఇంకా మాకు వ్యతిరేకంగా నీవు ఏ సహాయకుడినీ పొందిఉండేవాడవు కావు.76. వారు నీకు ఈ భూభాగంలో నిలువనీడ లేకుండా చెయ్యటానికి నిన్ను ఇక్కడినుండి వెళ్ళగొట్టటానికి పూనుకున్నారు. అలాచేస్తే వారు కూడా నీతరువాత ఇక్కడ ఎంతోకాలం ఉండరు.77.ఇదే మా సనాతన (సర్వసామాన్య) సంప్రదాయం. దీనినే నీకు పూర్వం మేము పంపిన ప్రవక్తలందరి విషయంలోనూ, అనుసరించాము. మాసాంప్రదాయంలో నీవు ఏమార్పును చూడలేవు. 78. నమాజును పొద్దువాలినప్పటి నుండి రాత్రి చీకటి పడే వరకు స్థాపించుము. ప్రాతఃకాలంలో ఖుర్ఆన్ పారాయణం పట్ల ప్రత్యేక శ్రద్ధవహించు. ఎందుకంటే ఖుర్ఆన్ పారాయణం జరిగే ప్రాతఃకాలపు సమయం దైవదూతలు హాజరయ్యే సమయం.79. రాత్రి పూట తహజ్జుద్ నమాజ్ చెయ్యి. ఇది నీకు అదనపు నమాజు. నీప్రభువు నిన్ను పొగడబడే ఉన్నత స్థానానికి చేర్చటం జరగవచ్చు. 80. ఇలాప్రార్థించు ఓ నా ప్రభూ! నీవు నన్ను ఎక్కడకు తీసుకొని వెళ్ళినా సత్యంతో తీసుకొని వెళ్ళు. ఎక్కనుండి తీసినా సత్యంతో తియ్యి. నా తరఫునుండి ఒక శక్తిని నాకు సహాయంగా పంపించు. 81. ఇలా ప్రకటించు సత్యం వచ్చేసింది, అసత్యం నశించింది. అసత్యం నశించేదెప్పుడు. 82. మేము అవతరింపజేస్తున్నటువంటి ప్రతి ఖుర్ఆన్ భాగము

يَوْمَ نَدْعُوا كُلَّ أُنَاسٍ بِإِمَامِهِمْ فَمَنْ
أُوتِيَ كِتَابَهُ بِيَمِينِهِ فَأُولَٰئِكَ يَقْرَءُونَ كِتَابَهُمْ وَلَا
يُظْلَمُونَ فَتِيلًا ۝ وَمَنْ كَانَ فِي هَٰذِهِ أَعْمَىٰ فَهُوَ فِي
الْآخِرَةِ أَعْمَىٰ وَأَضَلُّ سَبِيلًا ۝ وَإِنْ كَادُوا لَيَفْتِنُونَكَ
عَنِ الَّذِي أَوْحَيْنَا إِلَيْكَ لِتَفْتَرِيَ عَلَيْنَا غَيْرَهُ
وَإِذًا لَاتَّخَذُوكَ خَلِيلًا ۝ وَلَوْلَا أَنْ ثَبَّتْنَاكَ لَقَدْ
كِدْتَ تَرْكَنُ إِلَيْهِمْ شَيْئًا قَلِيلًا ۝ إِذًا لَأَذَقْنَاكَ ضِعْفَ
الْحَيَاةِ وَضِعْفَ الْمَمَاتِ ثُمَّ لَا تَجِدُ لَكَ عَلَيْنَا نَصِيرًا ۝
وَإِنْ كَادُوا لَيَسْتَفِزُّونَكَ مِنَ الْأَرْضِ لِيُخْرِجُوكَ
مِنْهَا وَإِذًا لَا يَلْبَثُونَ خِلَافَكَ إِلَّا قَلِيلًا ۝ سُنَّةَ
مَنْ قَدْ أَرْسَلْنَا قَبْلَكَ مِنْ رُسُلِنَا وَلَا تَجِدُ لِسُنَّتِنَا

تَحْوِيلًا ۝ أَقِمِ الصَّلَاةَ لِدُلُوكِ الشَّمْسِ إِلَىٰ غَسَقِ اللَّيْلِ
وَقُرْآنَ الْفَجْرِ ۖ إِنَّ قُرْآنَ الْفَجْرِ كَانَ مَشْهُودًا ۝ وَ
مِنَ اللَّيْلِ فَتَهَجَّدْ بِهِ نَافِلَةً لَكَ عَسَىٰ أَنْ يَبْعَثَكَ
رَبُّكَ مَقَامًا مَحْمُودًا ۝ وَقُلْ رَبِّ أَدْخِلْنِي مُدْخَلَ
صِدْقٍ وَأَخْرِجْنِي مُخْرَجَ صِدْقٍ وَاجْعَلْ لِي مِنْ
لَدُنْكَ سُلْطَانًا نَصِيرًا ۝ وَقُلْ جَاءَ الْحَقُّ وَزَهَقَ
الْبَاطِلُ ۚ إِنَّ الْبَاطِلَ كَانَ زَهُوقًا ۝

وَنُنَزِّلُ مِنَ
الْقُرْاٰنِ مَا هُوَ شِفَآءٌ وَّرَحْمَةٌ لِّلْمُؤْمِنِيْنَ ۙ وَلَا يَزِيْدُ
الظّٰلِمِيْنَ اِلَّا خَسَارًا ۝ وَاِذَآ اَنْعَمْنَا عَلَى الْاِنْسَانِ
اَعْرَضَ وَنَاٰ بِجَانِبِهٖ ۚ وَاِذَا مَسَّهُ الشَّرُّ كَانَ يَـُٔوْسًا ۝
قُلْ كُلٌّ يَّعْمَلُ عَلٰى شَاكِلَتِهٖ ۭ فَرَبُّكُمْ اَعْلَمُ بِمَنْ
هُوَ اَهْدٰى سَبِيْلًا ۝ وَيَسْـَٔلُوْنَكَ عَنِ الرُّوْحِ ۭ قُلِ
الرُّوْحُ مِنْ اَمْرِ رَبِّيْ وَمَآ اُوْتِيْتُمْ مِّنَ الْعِلْمِ اِلَّا قَلِيْلًا ۝

وَلَىِٕنْ شِئْنَا لَنَذْهَبَنَّ بِالَّذِيْٓ اَوْحَيْنَآ اِلَيْكَ ثُمَّ لَا
تَجِدُ لَكَ بِهٖ عَلَيْنَا وَكِيْلًا ۝ اِلَّا رَحْمَةً مِّنْ
رَّبِّكَ ۭ اِنَّ فَضْلَهٗ كَانَ عَلَيْكَ كَبِيْرًا ۝ قُلْ لَّىِٕنِ
اجْتَمَعَتِ الْاِنْسُ وَالْجِنُّ عَلٰٓي اَنْ يَّاْتُوْا بِمِثْلِ هٰذَا
الْقُرْاٰنِ لَا يَاْتُوْنَ بِمِثْلِهٖ وَلَوْ كَانَ بَعْضُهُمْ لِبَعْضٍ
ظَهِيْرًا ۝ وَلَقَدْ صَرَّفْنَا لِلنَّاسِ فِيْ هٰذَا الْقُرْاٰنِ
مِنْ كُلِّ مَثَلٍ ۡ فَاَبٰٓى اَكْثَرُ النَّاسِ اِلَّا كُفُوْرًا ۝

విశ్వాసులకు స్వస్థత, కారుణ్యము. అయితే దుర్మార్గులకు అది నష్టాన్ని తప్ప మరిదేన్ని పెంచదు. 83. మేము మానవున్ని అనుగ్రహించినప్పుడు విముఖుడై వెనక్కి మరలి పోతాడు. కొంచెం కష్టానికి గురయినపుడు, నిరాశ చెందుతాడు. 84. ఓ ప్రవక్తా! ఇలా అను, ప్రతి ఒక్కరూ తన విధానాన్నే అనుసరిస్తున్నారు. అయితే రుజుమార్గంపై ఎవరున్నారు అనే విషయం నీ ప్రభువుకే బాగా తెలుసు. ఈ ప్రజలు నిన్ను ఆత్మను గురించి ప్రశ్నిస్తున్నారు. ఇలా అను ఆత్మనా ప్రభువు ఆజ్ఞ. కాని మీకు ప్రసాదించబడిన జ్ఞానం చాలా స్వల్పమైనది. 86. ఓ ప్రవక్తా! మేము కోరితే (తలచితే), వహీద్వారా మేము మీకు ప్రసాదించిన దాన్నంతా నీనుండి లాక్కోగలము. మాకు వ్యతిరేకంగా దానిని తిరిగి ఇప్పించ గలిగే సహాయకుణ్ణి నీవు పొందలేవు. 87. నీకు లభించినదంతా నీ ప్రభువు కారుణ్యమే. వాస్తవం ఏమిటంటే నీపై అతనికున్న అనుగ్రహం చాలా గొప్పది. 88. ఇలాఅను- ఒకవేళ మానవులు, జిన్నాతులు, అందరూ కలిసి ఈ ఖుర్ఆన్ వంటి దానిని దేన్నయినా తీసుకువచ్చే ప్రయత్నం చేసినప్పటికీ తీసుకురాలేరు. వారందరు ఒకరికొకరు సహాయం చేసినప్పటికినీ.89. మేము ఈ ఖుర్ఆన్లో ప్రజలకు అనేక విధాలుగా హితబోధ చేసాము. కాని చాలావంది ప్రజలు అవిశ్వాస స్థితిలోనే స్థిరంగా ఉండిపోయారు.

---

వాక్యాల సంబంధం :- వెనుకటి వాక్యాల్లో మానవుడు చాలా కృతఘ్నుడని, కష్టకాలంలో చిల్లర దేవతలను, మరణించిన మహానుభావులను వేడుకుంటాడు, చివరికి అల్లాహ్ను వేడుకుంటాడు.

అల్లాహ్ తఆల దయతలచి కష్టాలనుండి గట్టెక్కిస్తే, మళ్ళీ విగ్రహారాధనలో, సమాధి పూజల్లో నిమగ్నమయి పోతాడు. మరణించిన ఆమహానుభావులు రక్షించుతారని భావిస్తాడు. ఈ వాక్యాల్లో మానవుడు తుఫాను నుండి తప్పించుకున్నంత మాత్రాన సంబరపడి తన ఇష్టం వచ్చినట్లు జీవితం గడపరాదని హెచ్చరించబడింది. అల్లాహ్ అని తలచుకొంటే నిన్ను భూమిలో కృంగిపోయినట్లు చేయగలడు. భూకంపం ద్వారా నాశనం చేయగలడు. ఓ మానవుడా, అల్లాహ్నే ప్రార్థించు అతని పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండు. భూమిపైనా, సముద్రంపైనా సుఖంగా జీవించగలవు.

<u>70 నుండి 89 వరకు వాక్యాల వ్యాఖ్యానం :</u> 70. ఈ ప్రత్యేక గౌరవం మానవులందరికీ ఇవ్వబడింది. విశ్వాసి అయినా అవిశ్వాసి అయినా సరే. ఎందుకంటే ఇతర సృష్టితాలకు ఈ ఉన్నత గౌరవం ఇవ్వబడలేదు. మానవునికి బుద్ధి జ్ఞానాలు ఇవ్వబడ్డాయి. వాటి వల్ల మానవుడు తన సుఖాల కొరకు అనేక పరికరములను తయారు చేసుకున్నాడు. మానవుడు

ఈ బుద్ధిజ్ఞానాలద్వారానే మంచిచెడులను, లాభనష్టాలను, అంద చందాలను గురించే శక్తి కలిగిఉన్నాడు. అల్లాహ్ వరప్రసాదములనుండి లాభం పొందుతున్నాడు. ఇంకా ఈ జ్ఞానం వల్లనే భవనాలు, వంతెనలు నిర్మిస్తున్నాడు. ధరించే దుస్తులు తయారు చేస్తున్నాడు. వివిధ కాలాల్లో ధరించే దుస్తులను కనుగొన్నాడు. అంతేకాక ఇతర సృష్టితాలన్నింటినీ మానవ సేవలో నియమించాడు అల్లాహ్ సూర్యచంద్రాదులు, గాలి, నీరు, ఇంకా ఇతర ఎన్నో సృష్టితాల ద్వారా మానవుడు లాభం పొందుతున్నాడు. భూమిపై గుర్రాలపై, గాడిదలపై, తాను తయారుచేసిన వాహనాలపై ప్రయాణంచేస్తున్నాడు. అదేవిధంగా సముద్రంలో పడవలు, నావలు ఉపయోగించి ప్రయాణంచేస్తాడు. సరుకులు రవాణాచేస్తాడు. మానవుని కొరకు అల్లాహ్ ఎన్నో రకాల ధాన్యాలు, పండ్లు ఫలాలు సృష్టించాడు. వాటిరుచి అనేకవిధాలుగా ఉంటుంది. ఈవిధంగా మానవునికి గొప్ప ఉన్నత స్థానం ప్రసాదించటం జరిగింది. (అహ్సనుల్ బయాన్)

71. ఇక్కడ ఇమామ్ అంటే ప్రవక్తలని అర్థం. తీర్పు దినంనాడు ప్రవక్తల ద్వారా వారి సంఘాలను (జాతులను) విచారించటం జరుగుతుంది. (47:10). ప్రతి సంఘానికి ఒక ప్రవక్త ఉన్నాడు. ప్రతి సంఘాన్ని న్యాయంగా ధర్మంగా విచారించటం జరుగుతుంది. వారి పట్ల ఎంతమాత్రమూ అన్యాయం జరుగదు. (4:41). ప్రతి సంఘం నుండి ఒక సాక్షిని తీసికోబడుతుంది. మిమ్మల్ని సాక్ష్యం కొరకు పిలవబడుతుంది. విశ్వాసులకు నాయకులుగా ముహమ్మద్ (స) వస్తారు. అవిశ్వాసులకు వారి నాయకులు నాయకత్వం వహిస్తారు (41:28) మేము వారిని నరకంవైపు పిలిచేవారుగా చేసాము. ప్రతి సంఘం తన ఆరాధ్యుని వెంట పడుతుంది. విగ్రహారాధకులు విగ్రహాల వెంట పడతారు.

ఇమాం అంటే కర్మ పత్రంగా కూడ వ్యాఖ్యానించ బడింది. ఆ తరువాత కర్మ పత్రాన్ని గూర్చి ప్రస్తావించ బడింది. కుడిచేతిలో కర్మ పత్రం ఇవ్వబడినవాడు సంతోషాన్ని వ్యక్తంచేస్తాడు. (69-19,24). కుడిచేతిలో కర్మ పత్రం ఇవ్వబడినవాడు రండి నా కర్మ పత్రం చదవండి, నాకు నాపత్రం లభిస్తుందని ఎంతో నమ్మకంతో ఉండేవాడిని. అతడు సుఖాల్లో, స్వర్గంలో ఉంటాడు. వాక్యం చివరివరకు. ఇబ్నె అబ్బాస్ కర్మ పత్రం అనే అభిప్రాయపడుతున్నారు. ఇదే సరైన అభిప్రాయం. ఖుర్ఆన్‌లో గ్రంథాన్ని ఇమామ్‌గా పేర్కొనటం జరిగింది (36:12), (18:49).

72. భూలోకంలో అంధునిగా ప్రవర్తించినవాడు పరలోకంలోకూడా అంధుడుగానే ఉంటాడు. అంతకంటే అధోగతికి గురవుతాడు. అల్లాహ్ మనల్ని పరలోక శిక్షలకు దూరంగా ఉంచుగాక. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

తీర్పు దినం గురించి, ప్రతిఫలం శిక్షగురించి ప్రస్తావించిన తరువాత ఈవాక్యంలో అల్లాహ్ తఆల ప్రవక్తను నమాజ్ స్థాపించమని ఆదేశించటం జరిగింది. ఇది అన్నిటికంటే ముఖ్యమైన ప్రార్థన. ఆయనకు సహాయం కోరే విధానాల్లోని ఉత్తమ విధానం (2-45). అంటే అయిదు పూటల నమాజ్ సమయముల గురించి వివరంగా బోధించారు. ప్రారంభం నుండి ఈనాటి వరకు దానిపై అమలు జరుగుతుంది. జిబ్రాఈల్ (అ) ప్రతిదినము నమాజ్ యొక్క సమయమును వివరించారని ప్రవక్త (స) ప్రతి నమాజ్ యొక్క రకాతులను వివరించారని అబున్న ఈద్ వ్యాఖ్యానించారు. ఫజ్ర్ నమాజ్ సమయం అంటే ఇది దైవదూతలు కలిసే సమయం. (బుఖారి, తైసీరు ర్రహ్మాన్)

79. ఈ వాక్యంలో ముఖామె మహ్మూద్ గురించి ప్రస్తావించ బడింది. దీన్ని గురించి ప్రశంశించ బడింది. మీ ప్రభువు మిమ్మల్ని ఆ ఉన్నతస్థానానికి చేర్చటం ఏమంత కష్టమైన పనికాదు. ఈ వాక్యం మక్కా చివరి దశలో అవతరించింది. హింస చివరి స్థాయికి చేరుకుంది. మార్గాలన్నీ మూసివేయబడ్డాయి. శత్రువులు చంపటానికి అనేక కుట్రలు పన్నటంలో నిమగ్నమై ఉన్నారు. ఇలాంటి సమయంలో దౌర్జన్యాలు హింసలు మటుమాయం అవుతాయని విజయం ప్రాపిస్తుందని ఎవరు ఊహించగలరు!

దైవవాణి కేవలం విజయశుభవార్తనే ఇవ్వటమే కాకుండా మహోన్నత స్థానం గురించికూడ శుభవార్త ఇవ్వబడింది. అది మానవత్వానికి చివరి ఉన్నత స్థానం. దానికంటే గొప్పస్థానం మరొకటి లేదు. ఏకాలమైనను, ఏ సంఘానికి చెందినవారైనను, ఏ వంశానికి చెందవవారైనను ఆయన్ని కొనియాడక తప్పదు. ఆయన్ని ప్రశంశించక తప్పదు.

ఆలోచించండి అదే ఆ గొప్పస్థానం దాన్ని ఖుర్‌ఆన్ ఈ వాక్యంలో వివరించ బడింది (56:33). కొన్ని హదీసుల్లో ఈ ప్రత్యేక గొప్ప స్థానాన్ని తీర్పు దినంనాడు దక్కడం జరుగుతుందని పేర్కొన బడింది. భూలోకంలో ఇన్ని ఉన్నత ప్రత్యేకతలు గల వ్యక్తి పరలోకంలో కూడా ప్రశంసించదగిన స్థానానికి అర్హుడుగానే ప్రకటించబడతాడు. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్)

80. ప్రవక్త (స) మక్కాలో ఉన్నప్పుడు వలసకు అనుమతి లభించిన అనంతరం ఈ వాక్యం అవతరించిందని ఇబ్నె అబ్బాస్ (ర) తెలిపారు (తిర్మిజి).

81. మక్కా విజయం తరువాత ప్రవక్త (స) మక్కాలో ప్రవేశించినప్పుడు ఆ సమయంలో కాబాలో 360 విగ్రహాలు ఉండేవి. ప్రవక్త (స) తన చేతిలో ఉన్న కర్రతో వాటిని కొడుతూ సత్యం జయించింది, అసత్యం నశించిందిఅనేవారు. అని అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊద్ (ర) ఉల్లేఖించారు. (బుఖారి)

85. ఇబ్నె మస్‌ఊద్ ఇలా ఉల్లేఖించారు నేను ప్రవక్త (స) తోపాటు మదీనా పట్టణంలో వెళ్తున్నాను. ఆయన తన వాహనంపై కూర్చొని ఉన్నారు. కొంతమంది యూదుల నుండి ప్రక్కకు వెళ్ళడం జరిగింది. వారిలోని ఒకరు ఆత్మ గురించి ప్రశ్నించారు. ప్రవక్త (స) కొంతసేపు మౌనంగా ఉన్నారు. ఆ తరువాత తల ఎత్తారు. వహీ వస్తుందని నేను గ్రహించాను. దైవవాణి పూర్తయిన తరువాత ప్రవక్త (స) ఈ వాక్యాన్ని పఠించారు ! (బుఖారి)

ఇక్కడ ఆత్మ అంటే ఏమిటి? కొందరు మానవ ప్రాణంగా వ్యాఖ్యానించారు. మరికొందరు దైవవాణిగా వ్యాఖ్యానించారు. మరికొందరు జిబ్రాఈల్ అని వ్యాఖ్యానించారు. అయితే ఖుర్‌ఆన్‌లో ప్రాణంకోసం నఫ్స్ అని పేర్కొన బడింది. దైవవాణి, జిబ్రీల్ కొరకు రూహ్ అనే పదాన్ని ఉపయోగించడం జరిగింది. ఇతర వివరాలకు పవిత్ర వాక్యాలు 2:16, 15:40 మరియు 52:83 చూడండి. (తైసీరుల్ ఖుర్‌ఆన్)

89. అల్లాహ్ తఆల మానవుల మార్గ దర్శకత్వం కొరకు ఖుర్‌ఆన్‌లో రుజామార్గాన్ని చేర్చే ప్రతి విషయాన్ని పేర్కొన్నాడు. కాని మానవుల పరిస్థితి విచిత్రంగా ఉంది. వారు దీనివల్ల ఎటువంటి లాభం పొందలేదు. అవిశ్వాసం, తిరస్కారంతో నష్టాన్నే కొని తెచ్చు కున్నారు. ఫలితంగా తీర్పుదినంనాడు షైతాను వాడి అనుచరులతో సహా నరకాన్ని నింపడంజరుగుతుంది. (తైసీరు రహ్మాన్)

---

**90 నుండి 111 వరకు వాక్యాల అనువాదం**

90. వారిలా అన్నారు నీవు భూమిని చీల్చి మాకోసం ఒక చెలమను పొంగింపచెయ్యనంత వరకు మేము నిన్ను నమ్మము.91. లేదా ఖర్జూరపు చెట్లు ద్రాక్షతోటలు గల ఒకటి నాకోసం ఉద్భవించాలి. అందులో నీవు కాలువలను ప్రవహింపజెయ్యాలి. 92. లేదా నీవు ప్రకటించినట్లుగా ఆకాశాన్ని ముక్కలుగాచేసి మాపై పడవెయ్యాలి. లేదా

وَقَالُوا لَنْ نُؤْمِنَ لَكَ حَتّٰى تَفْجُرَ لَنَا مِنَ الْأَرْضِ
يَنْبُوعًا ۝ أَوْ تَكُونَ لَكَ جَنَّةٌ مِنْ نَخِيلٍ وَعِنَبٍ
فَتُفَجِّرَ الْأَنْهٰرَ خِلٰلَهَا تَفْجِيرًا ۝ أَوْ تُسْقِطَ السَّمَاءَ

అల్లాహ్‌ను, దైవదూతలను, మా ఎదుటకు తీసుకు రావాలి. 93. లేదా నీకోసం ఒక స్వర్ణ గృహం తయారుకావాలి, లేదా నీవు ఆకాశాన్ని అధిరోహించాలి. అంతేకాదు, మేము చదవటానికి నీవు మాపై ఒక రచన అవతరించేటట్లు చేయనంత వరకు మేము నీ అధిరోహించటాన్నికూడా నమ్మము. ఓ ప్రవక్తా! వారితో ఇలా అనునా ప్రభువు అతి పరిశుద్ధుడు. నేను సందేశాన్ని తెచ్చే ఒక మానవ మాత్రుడను తప్ప మరింకేమీకాను. 94. ప్రజలముందుకు మార్గదర్శకత్వం వచ్చినప్పుడల్లా దానిని విశ్వసించకుండా వారిని ఆపిన విషయం ఏమిటీ, అల్లాహ్ మానవున్ని ప్రవక్తగా పంపాడా? అనేవారి పలుకుతప్ప మరేమీకాదు. 95. వారికి ఇలా చెప్పు భూమిలో దైవదూతలు నిశ్చింతగా తిరుగుతూ ఉండి ఉంటే, మేము తప్పకుండా ఆకాశం నుండి దైవదూతనే వారికోసం ప్రవక్తగా పంపి ఉండేవారము 96. ఓ ప్రవక్తా! వారితో ఇలా అను నాకూ మీకూ మధ్య కేవలం ఒక్క అల్లాహ్ సాక్ష్యమే సరిపోతుంది. ఎందుకంటే ఆయన తన దాసుల స్థితిని బాగా ఎరిగినవాడు. అన్నిటినీ చూస్తూ ఉన్నాడు 97. అల్లాహ్ మార్గం చూపినవాడే సన్మార్గాన్ని పొందుతాడు. ఆయన మార్గం తప్పించినవారికి ఆయనను తప్ప, అండగా ఉండేవాన్ని, సహాయపడే వాన్ని ఎవరినీ నీవు పొందలేవు. వారిని మేము ప్రళయంనాడు గుడ్డివారుగా, మూగవారుగా, చెవిటివారుగా చేసి బోర్లాపడవేసి లాక్కువస్తాము. వారి నివాసం నరకం. దాని మంట మందగించినప్పుడల్లా మేము దానిని మరింత మండింపజేస్తాము. 98. ఇది ప్రతిఫలం వారి దుశ్చేష్టకు. వారు మావాక్యాలను తిరస్కరించి ఇలా అన్నారు. మేము కేవలం ఎముకలుగా, దుమ్ముగా, ధూళిగా మారిపోయిన తరువాత సరికొత్తగా మమ్మల్ని పుట్టించి లేపి నిలబెట్టటం జరుగుతుందా? 99. భూమినీ, ఆకాశాలనీ, సృష్టించిన దేవుడు అటువంటివారిని పుట్టించే శక్తినికూడా తప్పకుండా కలిగి ఉంటాడనే విషయం వారికి తోచనే లేదా? ఆయన వారిని తిరిగి లేపటానికి ఒక సమయాన్ని నిర్ణయించి ఉంచాడు. అది రావటం తథ్యం. కాని దుర్మార్గులు మొండిగా దానిని తిరస్కరించటానికే పూనుకున్నారు. 100. ఓ ప్రవక్తా! వారితో ఇలా అను ఒకవేళ నా ప్రభువు కారుణ్య నిధులు మీ ఆధీనంలో ఉండి ఉన్నట్లయితే అవి ఖర్చయిపోతాయనే భయంవల్ల, వాటిని మీరు కదపకుండా ఉంచేవారు. యదార్థంగా మానవుడు ఎంతో సంకుచిత హృదయుడు. 101. మేము మూసాకు స్పష్టమైన తొమ్మిది నిదర్శనాలను ప్రసాదించాము. ఇప్పుడు నీవే స్వయంగా ఇస్రాఈలు సంతానాన్ని అడుగు. మూసా వారి వద్దకు వచ్చినప్పుడు

كَمَا زَعَمْتَ عَلَيْنَا كِسَفًا أَوْ تَأْتِيَ بِاللَّهِ وَالْمَلَائِكَةِ
قَبِيلًا ﴿٩٢﴾ أَوْ يَكُونَ لَكَ بَيْتٌ مِّن زُخْرُفٍ أَوْ تَرْقَىٰ
فِي السَّمَاءِ وَلَن نُّؤْمِنَ لِرُقِيِّكَ حَتَّىٰ تُنَزِّلَ عَلَيْنَا
كِتَابًا نَّقْرَؤُهُ ۗ قُلْ سُبْحَانَ رَبِّي هَلْ كُنتُ إِلَّا بَشَرًا
رَّسُولًا ﴿٩٣﴾ وَمَا مَنَعَ النَّاسَ أَن يُؤْمِنُوا إِذْ جَاءَهُمُ
الْهُدَىٰ إِلَّا أَن قَالُوا أَبَعَثَ اللَّهُ بَشَرًا رَّسُولًا ﴿٩٤﴾ قُل
لَّوْ كَانَ فِي الْأَرْضِ مَلَائِكَةٌ يَمْشُونَ مُطْمَئِنِّينَ
لَنَزَّلْنَا عَلَيْهِم مِّنَ السَّمَاءِ مَلَكًا رَّسُولًا ﴿٩٥﴾ قُلْ كَفَىٰ
بِاللَّهِ شَهِيدًا بَيْنِي وَبَيْنَكُمْ ۚ إِنَّهُ كَانَ بِعِبَادِهِ
خَبِيرًا بَصِيرًا ﴿٩٦﴾ وَمَن يَهْدِ اللَّهُ فَهُوَ الْمُهْتَدِ ۖ وَمَن
يُضْلِلْ فَلَن تَجِدَ لَهُمْ أَوْلِيَاءَ مِن دُونِهِ ۖ وَنَحْشُرُهُمْ
يَوْمَ الْقِيَامَةِ عَلَىٰ وُجُوهِهِمْ عُمْيًا وَبُكْمًا وَصُمًّا ۖ مَّأْوَاهُمْ
جَهَنَّمُ ۖ كُلَّمَا خَبَتْ زِدْنَاهُمْ سَعِيرًا ﴿٩٧﴾ ذَٰلِكَ جَزَاؤُهُم
بِأَنَّهُمْ كَفَرُوا بِآيَاتِنَا وَقَالُوا أَإِذَا كُنَّا عِظَامًا وَرُفَاتًا
أَإِنَّا لَمَبْعُوثُونَ خَلْقًا جَدِيدًا ﴿٩٨﴾ أَوَلَمْ يَرَوْا أَنَّ اللَّهَ
الَّذِي خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ قَادِرٌ عَلَىٰ أَن يَخْلُقَ
مِثْلَهُمْ وَجَعَلَ لَهُمْ أَجَلًا لَّا رَيْبَ فِيهِ فَأَبَى الظَّالِمُونَ
إِلَّا كُفُورًا ﴿٩٩﴾ قُل لَّوْ أَنتُمْ تَمْلِكُونَ خَزَائِنَ رَحْمَةِ رَبِّي
إِذًا لَّأَمْسَكْتُمْ خَشْيَةَ الْإِنفَاقِ ۚ وَكَانَ الْإِنسَانُ قَتُورًا ﴿١٠٠﴾
وَلَقَدْ آتَيْنَا مُوسَىٰ تِسْعَ آيَاتٍ بَيِّنَاتٍ ۖ فَاسْأَلْ بَنِي إِسْرَائِيلَ

ఫిర్ఔను అన్నది ఇదేకదా మూసా! నీవు నిస్సందేహంగా మంత్రజాలానికి గురిఅయిన వ్యక్తివని నేను భావిస్తున్నాను. 102. దానికి సమాధానంగా మూసా ఇలా అన్నాడు. నీకు బాగా తెలుసు. గుణపాఠం నేర్పే ఈ నిదర్శనాలను భూమ్యాకాశాల ప్రభువు తప్ప మరెవ్వరూ అవతరింప జెయ్యలేదు. ఓ ఫిర్ఔన్! నీవు నిస్సందేహగా శాపానికి గురిఅయినవాడవని నేను భావిస్తున్నాను. 103. చివరకు ఫిర్ఔను మూసానూ, ఇస్రాయీలు సంతానాన్ని భూమిపై లేకుండా చేయాలని సంకల్పించుకున్నాడు. కాని మేము వాడినీ, వాడి సహచరులనూ ముకుమ్మడిగా ముంచివేసాము.104. ఆతరువాత ఇస్రాయీలు సంతతితో మేము ఇలా అన్నాము, ఇక మీరు భూమిపై సుఖంగా నివసించండి. ప్రళయ వాగ్దాన సమయం ఆసన్నమైనప్పుడు మేము మీ అందరి నీ కలిపి హాజరు పరుస్తాము.105. ఈ ఖుర్‌ఆన్‌ను మేము సత్యంతో అవతరింపజేసాము. సత్యంతోనే అది అవతరించింది. ఓ ప్రవక్తా! శుభవార్త అందించటానికి, హెచ్చరిక చెయ్యటానికే మేము నిన్ను పంపాము. 106. మేము ఈ ఖుర్‌ఆన్‌ను కొద్దికొద్దిగా అవతరింపజేసాము. నీవు దానిని కొద్దికొద్దిగా ప్రజలకు వినిపించాలని మేము దానిని సందర్భాన్ని బట్టి క్రమంక్రమంగా అవతరింపజేసాము. 107. ఓ ప్రవక్తా! వారితో ఇలా అను :: మీరు దీనిని నమ్మండి, నమ్మకపోండి. ఇంతకుముందు జ్ఞానం ఇవ్వబడినవారికి దానిని వినిపించినప్పుడు వారు ముఖాన్ని నేలకు ఆనించి సాష్టాంగపడి 108. ముక్త కంఠంతో ఇలా అంటారు. మా ప్రభువు పరిశుద్ధుడు ఆయన వాగ్దానం పూర్తి అయితీరవలసిందే. 109. వారు ముఖాన్ని నేలకు ఆనించి విలపిస్తూ పడిపోతారు. దానిని విన్న తరువాత వారి అణకువ మరింత పెరుగుతుంది.110. ఓ ప్రవక్తా! వారితో ఇలా అను :: అల్లాహ్ అని అయినా పిలవండి లేదా రహ్మాన్ అని అయినా పిలవండి. ఎలాపిలిచినా ఆయనకుగల పేర్లన్నీ మంచివే. మీరు నమాజు చేసేటప్పుడు కంఠాన్ని (స్వరాన్ని) మరీ పెంచకండి, మరీ తగ్గించకండి. మధ్యస్థంగా ఉంచండి (మధ్యేమార్గమును అవలంబించండి). 111. ఇంకా ఇలాఅను :: ఎవరినీ తన కొడుకుగా చేసుకోనటువంటి, తన రాజ్యంలో ఇతరులెవ్వరూ భాగస్వాములుగా లేనటువంటి నిస్సహాయుడు కాకపోవటం వల్ల తనకు సంరక్షకుడు ఎవడూ లేనటువంటి అల్లాహ్‌కే స్తోత్రాలన్నీ. ఆయన గొప్పతనాన్ని మహోన్నతనూ చాటండి.

إِذْ جَاءَهُمْ فَقَالَ لَهُ فِرْعَوْنُ إِنِّي لَأَظُنُّكَ يَا مُوسَىٰ
مَسْحُورًا ﴿١٠١﴾ قَالَ لَقَدْ عَلِمْتَ مَا أَنزَلَ هَٰؤُلَاءِ إِلَّا رَبُّ
السَّمَاوَاتِ وَالْأَرْضِ بَصَائِرَ وَإِنِّي لَأَظُنُّكَ يَا فِرْعَوْنُ
مَثْبُورًا ﴿١٠٢﴾ فَأَرَادَ أَن يَسْتَفِزَّهُم مِّنَ الْأَرْضِ فَأَغْرَقْنَاهُ وَ
مَن مَّعَهُ جَمِيعًا ﴿١٠٣﴾ وَقُلْنَا مِن بَعْدِهِ لِبَنِي إِسْرَائِيلَ
اسْكُنُوا الْأَرْضَ فَإِذَا جَاءَ وَعْدُ الْآخِرَةِ جِئْنَا بِكُمْ لَفِيفًا ﴿١٠٤﴾
وَبِالْحَقِّ أَنزَلْنَاهُ وَبِالْحَقِّ نَزَلَ وَمَا أَرْسَلْنَاكَ إِلَّا مُبَشِّرًا
وَنَذِيرًا ﴿١٠٥﴾ وَقُرْآنًا فَرَقْنَاهُ لِتَقْرَأَهُ عَلَى النَّاسِ عَلَىٰ
مُكْثٍ وَنَزَّلْنَاهُ تَنزِيلًا ﴿١٠٦﴾ قُلْ آمِنُوا بِهِ أَوْ لَا تُؤْمِنُوا

إِنَّ الَّذِينَ أُوتُوا الْعِلْمَ مِن قَبْلِهِ إِذَا يُتْلَىٰ عَلَيْهِمْ
يَخِرُّونَ لِلْأَذْقَانِ سُجَّدًا ﴿١٠٧﴾ وَيَقُولُونَ سُبْحَانَ رَبِّنَا
إِن كَانَ وَعْدُ رَبِّنَا لَمَفْعُولًا ﴿١٠٨﴾ وَيَخِرُّونَ لِلْأَذْقَانِ
يَبْكُونَ وَيَزِيدُهُمْ خُشُوعًا ﴿١٠٩﴾ قُلِ ادْعُوا اللَّهَ أَوِ
ادْعُوا الرَّحْمَٰنَ أَيًّا مَّا تَدْعُوا فَلَهُ الْأَسْمَاءُ الْحُسْنَىٰ
وَلَا تَجْهَرْ بِصَلَاتِكَ وَلَا تُخَافِتْ بِهَا وَابْتَغِ بَيْنَ
ذَٰلِكَ سَبِيلًا ﴿١١٠﴾ وَقُلِ الْحَمْدُ لِلَّهِ الَّذِي لَمْ يَتَّخِذْ
وَلَدًا وَلَمْ يَكُن لَّهُ شَرِيكٌ فِي الْمُلْكِ وَلَمْ يَكُن
لَّهُ وَلِيٌّ مِّنَ الذُّلِّ وَكَبِّرْهُ تَكْبِيرًا ﴿١١١﴾

వాక్యాల సంబంధం :-వెనుకటి వాక్యాల్లో అవిశ్వాసులు ఖుర్ఆన్‌ను తిరస్కరించారనీ, అయితే, ఖుర్ఆన్ మానవులందరి కొరకు స్పష్టత, కారుణ్యమని ఇంకా ఇది అల్లాహ్‌రవున గొప్ప [illegible]మని, అవిశ్వాసులు ప్రవక్త (స)ను మహాత్మ్యాలు చూపమని కోరారనీ, అయితే అన్నిటికంటే గొప్ప మహాత్మ్యం ఖుర్ఆన్ అని తెలియపర్చబడింది.

ఈ వాక్యాల్లో ప్రజలు మహాత్మ్యాలు చూసి విశ్వసించరనీ, ఎందుకంటే మూసా (అ) మహత్యం చూపినా ఫిర్ఔన్ అతని అనుచరులు విశ్వసించలేదని. ఇదే విధంగా చాలామంది ప్రవక్తలు మహాత్మ్యాలు చూపారనీ, కానీ వారి జాతిప్రజలు విశ్వసించలేదనీ ప్రస్తావించబడింది. విశ్వాసం అన్నది మనిషికి [illegible]చినదని సత్యాన్ని స్వీకరించే వ్యక్తి ని అల్లాహ్ తఆలా రుజుమార్గం ప్రసాదిస్తాడనీ, రుజుమార్గం ప్రసాదించబడిన వ్యక్తి అల్లాహ్, ఆయన ప్రవక్త (స) ఆదేశాలను పాటిస్తాడనే పరిచయబడింది. విశ్వసించాలనే ఉద్దేశ్యంలేని వ్యక్తులకు ఎన్ని మహాత్మ్యాలు చూపించినా ఏమాత్రం లాభంలేదని పేర్కొనబడింది.

<u>90 నుండి 111 వరకు వాక్యాల వ్యాఖ్యానం :</u> 93. అంటే నా ప్రభువు సర్వసమర్థుడు ఆయన తలచుకుంటే మీ కోరికలను ఒక్క సెకనులో తీర్చగలడు. నేను మీలాంటి సాధారణ మానవుడను వాటిపై ఏమాత్రం అధికారంలేదు. నేను కేవలం అల్లాహ్ ప్రవక్తను. సందేశాన్ని అందించటమే నా బాధ్యత దాన్ని నేను నిర్వర్తిస్తున్నాను. మహాత్మ్యాలు చూపడం ప్రారంభిస్తే ప్రజలు తమ ఇష్టం వచ్చినట్లుగా మహాత్మ్యాలు కోరుతారు. మహాత్మ్యాలు చూపటం అల్లాహ్ ఇష్టం. వాటి జ్ఞానంకూడా అల్లాహ్‌కే ఉంది. అందులో ఇతరులకు ఎటువంటి అధికారంలేదు. (అహ్‌సనుల్ బయాన్)

94. అవిశ్వాసులు మానవుడైన ప్రవక్తగా సనపబడటం సాధ్యం కాదని భావించేవారు దీనీ గురించి ఆశ్చర్యక్తం చేసేవారు. (10-2), (64-6), (23-47), (14-10). ఈవిధంగా అనేక జాతులు తమ ప్రవక్తను తిరస్కరించాయి.

95. అల్లాహ్ తఆల తన దయాగుణాన్ని గుర్తుచేస్తున్నాడు. అందువల్లే మీలోనుండే ఒక వ్యక్తిని ప్రవక్త గామీవైపుకు పంపాడు. అతని ద్వారా జ్ఞానంపొందాలని, నేర్చుకోవాలని, ఒకవేళ దైవదూతను ప్రవక్తగా పంపితే అతనితో మీరు మాట్లాడనూలేరు, నేర్చుకోనూలేరు (అల్ ఫజ్‌లుల్ కబీర్)

97. అనస్ బిన్ మాలిక్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ఒక అనుచరుడు ప్రవక్త (స)ను ఓ ప్రవక్తా! ఒక అవిశ్వాసిని తల క్రిందులుగా నడిపించటం జరుగుతుందా? అని ప్రశ్నించాడు. దానికి ప్రవక్త (స) ప్రపంచంలో కాళ్ళద్వారా నడిపించ గలిగినవాడు ప్రళయదినంనాడు తలక్రిందులుగా నడిపించలేడా? అని అన్నారు (బుఖారి). మానవుని ఆచరణలకు, శిక్షకు పోలిక ఉంటుంది. ఇహలోకంలో అల్లాహ్‌ను మరచినవాడిని అల్లాహ్ నరకంలో వడవేసి మరచిపోతాడు. అల్లాహ్‌పట్ల అంధునిగా ప్రవర్తించినవాడిని తీర్పుదినంనాడు అంధునిగా లేపడం జరుగుతుంది. (తైసీరుల్ ఖుర్ఆన్)

101-104. ఖురైష్ అవిశ్వాసులు కోరిన 6 మహాత్మ్యాలను పైన పేర్కొనడం జరిగింది. అప్పుడు అల్లాహ్ తఆల ఈ వాక్యాన్ని అవతరింపజేసాడు. అవిశ్వాసులు కోరిన విధంగా మూసా (అ)కి 9 మహాత్మ్యాలు ఇవ్వబడ్డాయని కాని ఫిర్ఔన్, అతని అనుచరులు విశ్వసించలేదని అందువల్ల అల్లాహ్ వారిని నాశనం చేసాడని పేర్కొనబడింది. మక్కా అవిశ్వాసులు కోరిన విధంగా మహాత్మ్యాలు చూపకపోవటానికి కారణం అవిచూపిన తరువాతకూడ విశ్వసించకపోతే నాశనంచేయటం జరుగుతుంది, అయితే అల్లాహ్ వారిని ఒకేసారి నాశనం చేయరాదని నిర్ణయించుకున్నాడు.

మూసా (అ) కు ఇవ్వబడిన మహాత్యాలుః-
1. చేయి కాంతివంతంగా మెరియుట. 2. చేతికర్ర 3. రక్తం 4. సముద్రం రెండు భాగాలుగా చీలిపోవటం, ఫిర్ఔన్ యొక్క ధనం నాశనమగుట, తూఫాన్, చిన్న పిచ్చుకలు, పేళ్ళు, కప్పలు, వీటన్నిటినీ చూసికూడా ఫిర్ఔన్ విశ్వసించలేదు. ఇంకా మూసాతో నీవు మంత్రవిద్యకు గురయ్యావని నేను భావిస్తున్నాను అని అన్నాడు. (27:13-14)లో కూడ ప్రస్తావించటం జరిగింది.

102. మూసా (అ) ఫిర్ఔన్‌తో ఈ మహత్యాలన్నీ భూమ్యాకాశాలకు ప్రభువైన అల్లాహ్ అవతరింపజేసినవని తెలియ జేసాడు. నిర్మలమైన హృదయంతో రుజుమార్గం కోరిన వారికి వాటిలో ఎన్నో గుణపాఠాలున్నాయి. కాని నీవు వాటిని తిరస్కరిస్తూ మంత్రజాలంఅని హేళన చేస్తూన్నావు. దైవకారుణ్యానికి దూరం చేయబడ్డావని, నాశనం చేయబడగలవని నేను భావిస్తున్నాను, అని మూసా (అ) అన్నారు. బనీ ఇస్రాఈలు ప్రజలను అక్కడి నుండి వెడలగొట్టాలని ప్రయత్నించిన ఫిర్ఔన్ ను వాడి అనుచరులను అల్లాహ్ సముద్రంలో ముంచివేసాడు. ఆతర్వాత వారిని ఫలస్తీన్ పరిసరప్రాంతంలో నివసించమని ఆదేశించాడు. ఈవిధంగా వారు ఫిర్ఔన్ సంపదకు వారసులయ్యారు.

ఈవాక్యం మక్కాలో (నుండి) వలస పోవటానికి ముందు అవతరించిందని పేర్కొన్నారు. ప్రవక్త (స) కు మక్కా విజయం గురించి శుభవార్త ఇవ్వబడింది. బనీఇస్రాఈల్‌లో మీరు బలహీనులైనా, మిమ్మల్ని వెడలగొట్టినా, చివరకు జరిగేది ఇదే అని తెలియజేయబడింది. అలాగే జరిగింది అవిశ్వాసుల హింసవల్ల అక్కడినుండి వలస వెళ్ళడం జరిగింది. కొన్ని సంవత్సరాల తరువాత మక్కా ప్రవక్త ఆధీనంలోకి వచ్చింది. కాని వారిపై దయతలచి, కరుణించి, వదలివేయడం జరిగింది.

104. తీర్పుదినంనాడు పాపాత్ములు, పుణ్యాత్ములు అందరూ ఒకేసారి లేపబడతారని, ఆ తరువాత అల్లాహ్ తఆల వారి మధ్య తీర్పు ఇస్తాడని పాపాత్ములకు, పుణ్యాతులకు వారి కర్మల ప్రకారం శిక్షించడం, ప్రతి ఫలం ఇవ్వటం జరుగుతుందని పేర్కొనబడింది. (తైసీరు ర్రహ్మాన్)

106. ఖుర్ఆన్ ఒకేసారి ఎందుకు అవతరింపబడదు అని వారు ప్రశ్నిస్తున్నారు. మేము దాన్ని కొద్దికొద్దిగా అవతరంప జేస్తు న్నాము. ప్రజలకు వినిపించాలని, వారు దాన్ని వినాలనీ అర్థంచేసుకోవాలనీ, అల్లాహ్‌యే దాన్ని అవతరింపజేసిన వాడు, రక్షించేవాడు, అల్లాహ్‌యే. మీరు విశ్వసించినా విశ్వసించకపోయినా అందులో ఏమాత్రం మార్పు చేయబడదు అనిమీ ప్రభువు ఆదేశిస్తున్నాడు. వెనుకటి గ్రంధాల జ్ఞానంగలవారు ఈ ఖుర్ఆన్ విన్నవెంటనే సాష్టాంగప్రమాణం చేస్తారు. విధేయతపాటిస్తారు. మాప్రభువు సాటికల్పించటానికి అతీతుడనీ, సత్యవంతులకు స్వర్గప్రవేశం కలదని పాపాత్ములకు నరకం కలదని చేసిన వాగ్దానం సత్యమని ఇది నెరవేరుతుందని, ఖుర్ఆన్ పఠించటంవల్ల, వినటంవల్ల దైవభీతి అధికమవుతుందని పేర్కొనబఢింది. (తఫ్సీరె సనాయీ)

110. అవిశ్వాసులు అర్రహ్మాన్, అర్రహీమ్ పేర్లను విని ఆశ్చర్యపడేవారు. ఒకసారి ప్రవక్తనోట ఈపేర్లను విని మమ్మల్ని విగ్రహారాధన నుండి వారిస్తున్నాడు అతడుమాత్రం ఆరాధ్యులను పిలుస్తున్నాడు. అని అన్నారు ఆవెంటనే ఈ వాక్యం అవతరించింది. (ఇబ్నెకసీర్). దీని గురించి ఇబ్నె అబ్బాస్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. మాక్కాలో ప్రవక్త (స) రహస్యంగా నివశించేవారు. జమాఅత్‌తో నమాజ్ చదివితే కొంత బిగ్గరగా పలికేవారు. అవిశ్వాసులు ఖుర్ఆన్ విని ఖుర్ఆన్‌ని అల్లాహ్‌ని దుర్భాషలాడేవారు. అతిమెల్లగా పఠిస్తే అనుచరులు వినలేరు. మెల్లగా పఠించమని ఆదేశించబడింది. (బుఖారి, ముస్లిమ్)

ఒకసారి ప్రవక్త (స) అబూబకర్ (ర) వైపు నుండి వెళ్ళడం జరిగింది. అతను చిన్న శబ్దంతో నమాజ్ చదువుతున్నారు. ఉమర్‌ని కూడా వినడం జరిగింది. అతను బిగ్గరగా చదువుతున్నారు. ఇద్దరినీ ప్రశ్నించారు. నేను మాట్లాడుతున్నప్పుడు ఆయన వింటూఉండేవాడు. అని అబూబకర్ సమాధానమిచ్చారు. ఉమర్ (ర) నిద్రపోయేవారిని మేల్కొల్పడం, షైతాన్ వెంబడించటంనా ఉద్దేశంగా ఉండేది. అని అన్నారు అప్పుడు ఇద్దరినీ పెంచమని, తగ్గించమని హితబోధచేసారు. (అబు దావూద్, తిర్మిజి). ఈ వాక్యం దుఆ గురించి అవతరించిదని అన్నారు (బుఖారి, ముస్లిమ్)

111. అల్లాహ్ ఒక్కడే అనీ, అతనికి సంతానం ఎవరూలేరనీ, అతను ఎవరి సంతానము కాదనీ అతనికి సాటి ఎవరూలేరనీ, అల్లాహ్ బలహీనుడ కాడునీ, అవిశ్వాసుల ప్రగల్భాలకు అతీతుడనీ, ఉన్నతుడనీ, ఆయన గొప్పదనాన్ని కొనియాడుతూ ఉండమనీ ఉపదేశించబడింది.

## సూరతుల్ కహఫ్ పరిచయం

సూరతుల్ కహఫ్ మక్కాలో అవతరించింది. ఇందిలో 110 వాక్యాలున్నాయి. 12 రకూలున్నాయి.

అవతరణ కాలం :- వ్యాఖ్యానకర్తలందరూ ఇది మక్కాలో అవతరించబడిందని అభిప్రాయపడుతున్నారు. అని ఖుర్‌తుబా పేర్కొన్నారు. ఇబ్నె అబ్బాస్‌కూడా దీన్నే సమర్థిస్తున్నారు. మక్కాలో ముస్లిములపై అవిశ్వాసుల హింసలు, దౌర్జన్యాలు, పెచ్చరిల్లినప్పుడు ఈ సూరహ్ అవతరించినది. దీని ద్వారా వారిని ఓదార్చి ముస్లిములను ప్రోత్సహిద్దామని, వారికి పూర్వంకూడా ముస్లిములు హింసలకూ, దౌర్జన్యాలకూ గురయ్యారని, కాని వారు ఏమాత్రం అస్థిరతకు గురికాకుండా నిలకడగాఉన్నారని హితబోధ చేయబడింది.

ప్రత్యేకత :-అబూ దర్దా (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు, సూరహ్ కహఫ్ ప్రారంభంలోని 10 వాక్యాలు కంఠస్థం చేసినవాడు దజ్జాల్ ఉపద్రవం నుండి రక్షించబడతాడు (ముస్లిం, అబూ దావూద్, తిర్మిజి, నసాయి). అబూ సయీద్ ఖుద్రీ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు, ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు శుక్రవారం సూరతుల్ కహఫ్ పఠించినవారి కొరకు రెండు శుక్రవారాల మధ్య ఒక వెలుగు ప్రకాశిస్తూ ఉంటుంది.

కహఫ్ అంటే ఒక పెద్ద గుహ అని అర్థం. ఇవి పెద్దకొండల్లో ఉంటాయి. అవిశ్వాసులు అడిగిన మూడు ప్రశ్నలకు సమాధానంగా ఈ సూరా అవతరించింది. 1. కహఫ్ వారంటే ఎవరు?2. ఖిజర్ సంఘటన వాస్తవాలు ఏమిటి? 3. జుల్ ఖర్నయిన్ సంఘటన అంటే ఏమిటి? అవిశ్వాసులు ప్రవక్త (స)ను అతను నిజంగానే ప్రవక్త అవునో కాదో తెలుసుకోవటానికి గ్రంథప్రజలు ప్రేరేపించగా ఇలా ప్రశ్నించారు. అల్లాహ్ తరువాత ఈ మూడు ప్రశ్నలకు ఈ సూరహ్‌లో సమాధానాలిచ్చాడు.

1. కహఫ్ వారి సంఘటనః- క్రైస్తవ మతం ప్రధానస్థానంలో ఉన్నకాలంలో కొందరు యువకులు విగ్రహారాధనకు విసుగు చెంది ఏకత్వం వైపు మొగ్గి క్రైస్తవులుగా మారిపోతారు. ఈవార్త రాజుకు తెలుస్తుంది. రాజు వారందరిని సభకు రప్పించి విచారిస్తాడు. వారు ఎలాంటి జంకులేకుండా సత్యాన్ని బహిర్గతపరుస్తారు. ఇది రాజుకు నచ్చదు. కాని మరోసారి విచారించి వారికి కొన్నిరోజులు గడువిస్తాడు. వారు సభ నుండి తిరిగి వచ్చి సంప్రదిస్తారు. గుట్టుచప్పుడు కాకుండా కొండగుహల్లో దాక్కుందామని నిర్ణయించుకుంటారు. అవిశ్వాసులకు దూరంగా ఉండి అల్లాహ్ ప్రార్థనలో నిమగ్నమయి ఉండాలని గుహలో దాక్కుంటారు. వారు గుహలో ప్రవేశించినవెంటనే అల్లాహ్ నిర్ణయంవల్ల వారికి నిద్ర ముంచుకొస్తుంది. ఆస్థితిలోనే

వారు అటూఇటూ కదులుతూ మెదులుతూ ఉంటారు. గుహ లోపలి భాగం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. జీవించటానికి తగిన ఏర్పాట్లన్నీ ఉన్నాయి. గాలి, వెలుతురు వచ్చేందుకు మార్గాలు ఉన్నాయి. సూర్యుడు ఉదయిస్తే అంతంతమాత్రం వెలుతురు తప్పకుండా ప్రవేశిస్తుంది. ఆ యువకులు స్మృతిలో నిద్రపోతున్నారు. వారితోపాటు ఒక కుక్క చేతులు చాచి గుహ ద్వారం వైపు చూస్తూ కూర్చుంది.

ఈపరిస్థితి అంతా ఎలాఉందంటే ఎవరైనా ఆగుహలోకి తొంగి చూస్తే భయాందోళనలకు గురయి అక్కడి నుండి పారిపోతాడు. సంవత్సరాల తరబడి ఆయువకులు నిద్రలోనే ఉన్నారు. నగర్లో మార్పులు జిరుగుతాయి. రూమీలు క్రైస్తవులపై దాడిచేసి వారిని ఓడిస్తారు. ఈవిధంగా అధికారం రూమీల హస్తగతమౌతుంది. ఆతరువాత అల్లాహ్ మహిమవల్ల వారు నిద్రలేస్తారు. మనం ఎంతకాలం నిద్రించామని పరస్పరం ప్రశ్నించుకుంటారు. మనలో ఎవరైనా వెళ్ళి ఆహారం తీసుకురావాలి కాని చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే రాజు చాలా కఠినుడు. విగ్రహారాధకుడునూ. మనల్ని తనధర్మాన్ని బలవంతంగా ఆచరించమని ఆదేశిస్తాడు, లేదా మనల్ని చంపివేస్తాడు. ఇవన్నీ మన ఇహపరాల్ని నష్టంకలిగాస్తాయి. వారిలో ఒక యువకుడు నాణాలు తీసుకుని పట్టణంవైపు వెళ్ళి చూడగా పరిస్థితులన్నీ వేరుగా ఉన్నాయి. క్రొత్త విధానాలు, క్రొత్తవక్తులు అయోమయంగా ఉన్నారు. కాని ఆ యువకుడు భయపడకుండా ఒక హోటల్ వద్దకు వెళ్ళి కొన్ని వస్తావులు ఎంచుకొని రుసుము (వెల) చెల్లించటానికి నాణెం ఇచ్చాడు. ఆదుకాణం దారుడు దాన్ని ప్రాచీన నాణెంగా గుర్తించాడు. ఈవిధంగా రహస్యం బయటపడింది. ప్రజలకు ఈవిషయం తెలియగానే అవ్యక్తిని ఆహ్వానించారు. వారి పట్ల శ్రద్ధచూపాడు. ఎందుకంటే అవిశ్వాసపరాలపాలన అంతమయింది. అక్కడి ప్రజలు క్రైస్తవం స్వీకరించి ఉన్నారు.

అవ్యక్తి ఇదంతా చూచి సంతోషించాడు. కాని అల్లాహ్ ప్రార్థనకే ప్రాముఖ్యం ఇచ్చాడు. తన స్నేహితుల వద్దకు వెల్లిళ్ళి జరిగినదంతా చెపాపాడు. ప్రజలు వారిని గుర్తించి వారిని నగరంవైపు రమ్మని నగర ప్రజలకు లాభంచేకూర్చమని ప్రాథేయ పడ్డారు. కాని అయువకులు సన్యాసం పుచ్చుకొని అక్కడే తమ మిగతా జీవితాన్ని గడిపారు. వారు మరణించిన తరువాత వారి స్మారక చిహ్నంగా వారి విగ్రహాలు తయారు చేయించారు. గుహద్వారం వద్ద ఒక ప్రార్థనా లయాన్ని నిర్మించారు. కహ్ఫ్‌వారు మక్కావిశ్వాసులవలె వేధింపులకూ, హింసలకు గురయ్యారు. ఈ సంఘటనలో ముస్లిములకు ఓదార్పు ఉంది. కహఫ్ వారిని రక్షించుకున్నట్లే విశ్వాసులనూ రక్షించుకోవటం జరుగుతోంది. వారికి తన అనుగ్రహాల్ని ప్రసాదించినట్టే ముస్లిములకూ అనుగ్రహించటం జరుగుతుంది. వారే సాఫల్యం పొందుతారు అని పేర్కొన బడింది.

2. మూసా మరియు ఖిజర్‌ల సంఘటన :-సయీద్ బిన్ జుబైర్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ఆయన అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్‌తో ఇలా అన్నారు. మూసా, ఖిజర్ గురించి నూఫ్ బకాలీ ఇలా అన్నాడు, మరి మీ అభిప్రాయమేమిటి? దానికి అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ఇలా అన్నారు. అల్లాహ్ శత్రువు అసత్యం పలుకుతున్నాడు. ఉబయ్ బిన్ కాబ్ నాతో ఇలా అన్నారు. ఆయన ప్రవక్త (స) ద్వారా ఇలా అన్నారు. ఒకసారి మూసా (అ) బనీ ఇస్రాఈల్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉండగా, ఒక వ్యక్తి లేచి అందరికన్నా గొప్ప పండితుడు ఎవరు అని ప్రశ్నించాడు. అప్పుడు మూసా (అ) నాకు అందరికంటే అధికంగా జ్ఞానం ప్రసాదించబడినది, అని అన్నారు. అల్లాహ్‌కు అతని సమాధానం నచ్చలేదు. అల్లాహ్‌కే తెలుసు అని అంటే బాగుండేది. రెండు సముద్రాలు కలిసేచోట మా ఒక దాసుడు నీకంటే గొప్ప జ్ఞానం, వివేకం గలవాడు ఉన్నాడు. నీ దాసుని వరకు చేరే దారి ఏది అని మూసా (అ) ప్రశించాడు. అల్లాహ్ ఇలా అన్నాడు. చేపను మీ ప్రయాణ ఆహారంగా తీసుకొని వెళ్ళండి. అది ఎక్కడ తప్పిపోతే అక్కడ అవ్యక్తి దొరుకుతాడు. మూసా (అ) తన టిఫిన్‌లో చేప ఉంచి, ఇంకా యూషా బిన్ నూన్‌ని వెంట తీసుకుకొని ఆ వ్యక్తిని వెదకటానికి బయలు దేరాడు. చాలా దూరం ప్రయాణంచేసి ఒక బండరాయిపై

నిద్రపోయారు. చేపలో ప్రాణం వచ్చింది. అది సముద్రంలోకి పోయింది. అది వెళ్ళిన కొంత దూరం వరకు మంచు గడ్డలా ఒకగీత ఏర్పడింది. ఇదంతా యూషా బిన్ నూన్ కంటపడింది. ఎందుకంటే అతను మూసాకన్నా ముందు నిద్రలేచారు. కాని ఈ విషయాన్ని అతనికి తెలపటం మరచి పోయారు. ఇద్దరూ ప్రయాణం ప్రారంభించారు. రెండవరోజు అలసట చెంది చేప తిందామని అనుకున్నారు ప్రవక్త (స) ఇలా అన్నారు. తెలిపిన స్థలానికి చేరటంలో మూసా ఏమాత్రం అలసట చెందలేదు. అప్పుడు యూషా బిన్ నూన్ ఇలా అన్నారుమనం విశ్రాంతి తీసుకొన్న చోట చేపకు ప్రాణం వచ్చింది అది సముద్రంలోనికి పోయింది. ఈవిషయమును మీతో నేను చెప్పటం మరచిపోయాను. ఇది షైతాన్ పనే. సముద్రంలో ఏర్పడిన ఆగీత చేపకు మార్గంఅనీ ప్రవక్త (స) అన్నారు. మనం వెదుకుతున్న స్థలం అదే అని ఇద్దరూ మాట్లాడుకుంటూ వెనుదిరిగారు. ఆ రాతిబండ వరకు చేరుకొన్నారు. అక్కడ ఒక వ్యక్తి మంచి దుస్తులు ధరించి కూర్చున్నాడు. మూసా (అ) అతనికి సలామ్ చేసారు. మీ ఈ ప్రాంతంలో సలాం ఎక్కడ? ఆ వ్యక్తి పేరే ఖిజర్. అప్పుడు మూసా (అ) అల్లాహ్ మీకు ప్రత్యేకంగా ప్రసాదించిన జ్ఞానాన్ని నేర్చుకునేందుకు వచ్చాను''.అని మూసా (అ) అన్నారు. ఖిజర్ ఇలా అన్నారు నావెంట ఉండి ఆ విషయాలపట్ల సహనం పాటించలేరని. ఓ మూసా! మీకు ఇవ్వబడిన జ్ఞానం నాకు ఇవ్వబడలేదు.'' నాకు ఇవ్వబడిన జ్ఞానం మీకు ఇవ్వబడలేదు. ఇన్షా అల్లాహ్ మీరు నన్ను సహనం పాటించేవానిగా పొందుతారు. నేను ఏమాత్రం మిమ్మల్ని వ్యతిరేకించను.''అని మూసా అన్నారు నావెంట ఉండి మీరు చూస్తున్న ఎటువంటి సంఘటన గురించైనా ప్రశ్నించరాదు.

నాఅంతట నేనే వాటి గురించి వివరిస్తాను. దానికి మూసా సమ్మతించి, ఇద్దరూ ప్రయాణమయ్యారు. సముద్రతీరాన ముందు నుంచి ఒక నౌక కంట పడింది. ఇద్దరూ పడవలో ప్రాణమయ్యారు. కొంతదూరం వెళ్లిన తర్వాత ఖిజర్ (అ) పడవ ముందుభాగం నుండి ఒక చెక్కను తిసివేసి నావకు కన్నంవేసాడు. అది చూసి మూసా (అ) ఉండలేక పోయారు. మనకు ఉచితంగా ఎక్కించి మనకు ఎంతో ఉపకారంచేసారు. దానికి ప్రతి ఫలంగా మీరు పడవకు కన్నం వేసారు. పడవతో సహా అందరు మునిగిపోతారు. ఇది ఎంతమాత్రం బాగాలేదుఅన్నారు.మీరు నావెంట ఉండి ఎంతమాత్రం సహనం పాటించలేరని ముందే చెప్పానుఅని ఖిజర్ అన్నారు.నేను మరిచిపోయాను మన్నించండిఅని మూసా అన్నారు. ప్రవకగ (స) ఇలా అన్నారు ఈ మొదటి ప్రశ్న మరచి ప్రశ్నించారు. ఆ సమయంలోనే ఒక పిచ్చుక వచ్చి కొన్ని చుక్కలు నీళ్ళు త్రాగింది. అప్పుడు ఖిజర్ ఇలా అన్నారు దైవ జ్ఞానం ముందు మన జ్ఞానంకూడా ఇటువంటిదే.

పడవ తీరంచేరింది. ఇద్దరూ ఒక వైపు బయలు దేరారు. తీరం వెంబడి వెళ్తున్నారు. ఒక మైదానంలో కొంతమంది పిల్లలు ఆడుతున్నారు. ఖిజర్ ముందుకు వెళ్ళి వారిలో ఒక పిల్లవాడ్ని చంపివేస్తారు. మూసా ఉండలేక అన్యాయంగా ఎందుకు చంపారుఅని ప్రశించారు. అప్పుడు ఖిజర్ నావెంట ఉండి సహనం పాటించలేరని నేను ముందే చెప్పానుఅని అన్నారు. ఈ విషయం మొదటి దానికన్న క్రూరమైనది అవటంవల్ల మూసా సహించలేక పోయారు. దయచేసి దీన్నికూడా క్షమించండి. దీనితరువాత ప్రశ్నిస్తే నాకు అవకాశం ఇవ్వకండి, నన్ను మీ వెంట ఉండనివ్వకండి. ఇద్దరూ బయలుదేరారు. ఒక పట్టణంలోనికి ప్రవేశించారు. అక్కడి ప్రజలు మంచి స్థితిలో ఉన్నా వారిద్దరినీ అతిథులుగా స్వీకరించ నిరాకరించారు. వారిద్దరూ ఆపట్టణంలో నడుస్తూ ఖిజర్ (అ) ఒక ఇంటివైపు వెళ్ళి దాని వంగిఉన్న గోడను మరమ్మతు చేసి సరిచేసారు. మనల్ని వారు అతిథులుగా స్వీకరించలేదు, నిలువనీడ ఇవ్వలేదు, ఎలాంటి ప్రతి ఫలం తీసుకోకుండా మీరు ఈ సేవ చేసివేసారు. ప్రతిఫలం తీసుకుంటే సరిపోయేది అని మూసా (అ)అన్నారు. అప్పుడు ఖిజర్ (అ) ఇక మనిద్దరం కలసి ఉండలేము అని తెలిపి గడిచిన మూడు సంఘటనలగూర్చి వివరించారు. ఇవన్నీ అల్లాహ్ ఆజ్ఞానుసారమే అని తెలియజేసారు.

ఖుర్ఆన్‌లోని సూరతుల్ కహఫ్‌లో ఒక రాజును గురించి ప్రస్తావించబడింది. అతనికి జుల్ ఖర్నైన్ అనే బిరుదు ఉండేది. అతని అధికారం తూర్పు పడమరల వరకు వ్యాపించి ఉండేది. అతను రాజ్యాలను జయిస్తూ ఒక ప్రాంతానికి చేరుకున్నాడు. అక్కడి ప్రజలు యామాజ్, మామాజ్‌లు మమ్మల్ని అనేక విధాలుగా హింస్తున్నారనీ, మమ్మల్ని నాశనం చేస్తున్నారని మీరు వారిబారినుండి మమ్మల్ని కాపాడమని వేడుకున్నారు. జుల్ ఖర్నైన్ అది విని వారిని ఓదార్చి ఇనుమును, రాగిని కరిగించి రెండు కొండల మధ్య ఒక గోడను నిర్మించాడు. ఈవిధంగా వారు యాజూజ్, మాజూజ్‌ల నుండి రక్షణ పొందారు (రక్షింప బడ్డారు).

ఖుర్ఆన్‌లో జుల్ ఖర్నైన్ గురించి రెండు విషయాలు ఉన్నాయి. ఒకటి - ఆనకట్ట, రెండు కొండల మధ్య నిర్మించబడిందని, ఇంకా యాజూజ్, మాజూజ్‌లు వచ్చే మర్గాన్ని మూసివేసారు (18-94). ఇంకా ఆగోడ ఇనుప ఇటుకలతో, కరగించిన రాగితో నిర్మించ బడింది.

---

## 1 - 26 వాక్యాల అనువాదం

అనంత కరుణామయుడు, అపారకృపాశీల్కుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

(1) అల్లాహ్ మాత్రమేస్తుతింపదగినవాడు. ఆయన తన దాసుని పై ఈ గ్రంథాన్ని అవతరింపజేసాడు. అందులో ఎలాంటి వక్రత్వాన్ని ఉంచలేదు. (2) అది సూటిగా, ఉన్నది ఉన్నట్లుగానే ప్రకటించే గ్రంథం. దాని ద్వారా అతను దేవుని కఠిన శిక్షను గురించి ప్రజలను హెచ్చరించాలని, విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి మంచి ప్రతిఫలం లభిస్తుంది అనే శుభవార్తనూ (3) అందులోనే వారు కలకాలం ఉంటారు. అనే శుభవార్తనూ అందజేయాలని (4) అల్లాహ్ ఎవరినో కుమారుడుగా వరించాడు అని పలికే ప్రజలను భయపెట్టాలని (5) ఈవిషయంగురించి వారికిగాని, వారి తాతముత్తాలకుగానీ ఎటువంటి జ్ఞానమూలేదు. వారినోట వెలువడే ఈమాట అత్యంత దారుణమైనది. వారుకేవలం అబద్ధాన్నిమాత్రమే వాగుతున్నారు.(6) ఓ ప్రవక్తా! ఒకవేళ వారు ఈ ఉపదేశాన్ని విశ్వసించకపోతే, బహుశా నీవు వారి కోసం దుఃఖిస్తూ నీప్రాణాన్నే కోల్పోతావేమో!(7) యదార్థం ఏమిటంటే ప్రజలలో మంచి పనులు చేసే వారెవరో పరీక్షించాలని, భూమిపై ఉన్న వస్తు సామాగ్రినంతటినీ, మేము భూమికి అలంకారంగా చేసాము.(8) చివరకు మేము దానినంతటినీ చదునైన మైదానంగా చేసివేయనున్నాము.(9) గుహవారు, శిలాఫలకంవారు మాసూచనలలో ఒక అద్భుతమైన సూచన అని మీరుభావిస్తున్నారా?(10) ఆ గుహలో ఆశ్రయం పొందిన ఆ యువకులు ప్రభూ! నీ ప్రత్యేక కారుణ్యాన్ని మాకు ప్రసాదించుము వ్యవహారాన్ని చక్కబెట్టు అని వేడుకొన్నారు.(11) అప్పుడు మేము వారిని అదే గుహలో జోకొట్టి ఏళ్ళతరబడి గాఢనిద్రలో ఉంచాము.(12) తరువాత మేము వారిని మేల్కొలిపాము. ఆరెండువర్గాలలో ఏవర్గంవారు తాము గుహలో ఉన్న కాలాన్ని ఖచ్చితంగా లెక్క కడతారో పరీక్షిద్దామని (13)మేము వారి అసలు గాథను

(١٨) سُورَةُ الْكَهْفِ مَكِّيَّةٌ (٦٩)

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

الْحَمْدُ لِلَّهِ الَّذِي أَنْزَلَ عَلَىٰ عَبْدِهِ الْكِتَابَ وَلَمْ
يَجْعَلْ لَهُ عِوَجًا ۜ ﴿١﴾ قَيِّمًا لِيُنْذِرَ بَأْسًا شَدِيدًا مِنْ
لَدُنْهُ وَيُبَشِّرَ الْمُؤْمِنِينَ الَّذِينَ يَعْمَلُونَ الصَّالِحَاتِ
أَنَّ لَهُمْ أَجْرًا حَسَنًا ﴿٢﴾ مَاكِثِينَ فِيهِ أَبَدًا ﴿٣﴾ وَ
يُنْذِرَ الَّذِينَ قَالُوا اتَّخَذَ اللَّهُ وَلَدًا ﴿٤﴾ مَا لَهُمْ بِهِ
مِنْ عِلْمٍ وَلَا لِآبَائِهِمْ ۚ كَبُرَتْ كَلِمَةً تَخْرُجُ مِنْ
أَفْوَاهِهِمْ ۚ إِنْ يَقُولُونَ إِلَّا كَذِبًا ﴿٥﴾ فَلَعَلَّكَ بَاخِعٌ
نَفْسَكَ عَلَىٰ آثَارِهِمْ إِنْ لَمْ يُؤْمِنُوا بِهَٰذَا الْحَدِيثِ
أَسَفًا ﴿٦﴾ إِنَّا جَعَلْنَا مَا عَلَى الْأَرْضِ زِينَةً لَهَا
لِنَبْلُوَهُمْ أَيُّهُمْ أَحْسَنُ عَمَلًا ﴿٧﴾ وَإِنَّا لَجَاعِلُونَ مَا
عَلَيْهَا صَعِيدًا جُرُزًا ﴿٨﴾ أَمْ حَسِبْتَ أَنَّ أَصْحَابَ
الْكَهْفِ وَالرَّقِيمِ كَانُوا مِنْ آيَاتِنَا عَجَبًا ﴿٩﴾ إِذْ أَوَى
الْفِتْيَةُ إِلَى الْكَهْفِ فَقَالُوا رَبَّنَا آتِنَا مِنْ لَدُنْكَ
رَحْمَةً وَهَيِّئْ لَنَا مِنْ أَمْرِنَا رَشَدًا ﴿١٠﴾ فَضَرَبْنَا
عَلَىٰ آذَانِهِمْ فِي الْكَهْفِ سِنِينَ عَدَدًا ﴿١١﴾ ثُمَّ
بَعَثْنَاهُمْ لِنَعْلَمَ أَيُّ الْحِزْبَيْنِ أَحْصَىٰ لِمَا لَبِثُوا
أَمَدًا ﴿١٢﴾ نَحْنُ نَقُصُّ عَلَيْكَ نَبَأَهُمْ بِالْحَقِّ ۚ إِنَّهُمْ ع

నీకు వినిపిస్తున్నాము. వారు తమ ప్రభువును విశ్వసించిన కొందరు యువకులు. మేము వారికి సన్మార్గంపై నడవటంలో అభివృద్ధిని ప్రసాదించాము. (14)వారులేచి ఈ ప్రకటన చేసినప్పుడు మేము వారి హృదయాలకు దృఢత్వాన్ని కలుగజేసాము. ఆకాశాలకు భూమికి ప్రభువైన వాడే మాప్రభువు. మేము ఆయనను త్రోసిరాజని (కాదని) మరొకణ్ణి దేవునిగా చేసుకొని వేడుకోము. ఒకవేళ మేము అలాచేస్తే, పూర్తిగా అనుచితమైన దానిని చేసిన వారమవుతాము. (15)మనజాతివారైన వీరు విశ్వప్రభువును కాదని ఇతల దైవాలను సృష్టించుకున్నారు. ఈదైవాలు ఆరాధ్యులని స్పష్టమైన ప్రమాణాన్ని దేన్నయినా ఈ ప్రజలు ఎందుకు తీసుకురారు. అల్లాహ్ విషయంలో అభూతకల్పనకు పాల్పడినవాడిని మించిన దుర్మార్గుడెవడు కాగలడు. (16)ఇప్పుడు మీరు వారితోను, అల్లాహ్‌ను కాదని వారు ఆరాధించే దేవుళ్ళతోను సంబంధాలను త్రెంచుకున్నారు. కనుక ఇకపదండి ఫలానా గుహలో ప్రవేశించి ఆశ్రయం పొందండి. మీ ప్రభువు మీపై తన కారుణ్య ఛాయను విస్తరింపజేస్తాడు. మీ కార్యసిద్ధికై సకల సామాగ్రిని సమకూరుస్తాడు. (17) వారిని నీవు గుహలో చూచినప్పుడు సూర్యుడు ఉదయించేటప్పుడు, వారి గుహను తాకకుండా కుడి ప్రక్కగా పైకిపోయినట్లునూ, అస్తమించేటప్పుడు వారికి దూరంగా ఎడమ ప్రక్కగా దిగిపోయినట్లునూ నీకు గోచరిస్తుంది. వారు గుహలోపల ఒక సువిశాలమైన స్థలంలో పడిఉన్నారు. ఇది అల్లాహ్ సూచనలలో ఒక సూచన. అల్లాహ్ సన్మార్గం చూపినవాడే అసలు సన్మార్గంపొందినవాడు. అల్లాహ్ మార్గభ్రష్టత్వానికి గురిచేసినవాడిని మార్గంచూపి, సంరక్షించేవాణ్ణి నీవు పొందలేవు. (18) వారిని నీవు చూచి, వారు మేల్కొనే ఉన్నారని అనుకుంటావు. వాస్తవానికి వారు నిద్రపోతున్నారు. మేము వారిని కుడిప్రక్కకూ, ఎడమ ప్రక్కకూ, దొర్లేలా మరలి పడుకునేలా చేసేవారము. వారి కుక్క గుహ ముఖద్వారం వద్ద ముందు కాళ్ళను చాచి కూర్చుండి ఉండేది. ఒకవేళ నీవు వారిని తొంగి చూస్తే, వెనక్కి తిరిగి పారిపోతావు. ఆ దృశ్యాన్ని చూచిన కారణంగా నీవు భయకంపితుడవుఅవుతావు. (19) మేము ఇదే అద్భుత మహిమ ద్వారా వారిని మేల్కొలిపి కూర్చోబెట్టాము. వారు పరస్పరం ప్రశించుకోవాలని: వారిలో ఒకడు మనం ఈ స్థితిలో ఎంతకాలం ఉన్నాము? అని అడిగాడు. మిగతావారు, బహుశా ఒక రోజంతానో లేక దానికంటే కొంచం తక్కువగానో ఉండి ఉంటాము అని అన్నారు, మళ్ళీ ఇలా అన్నారు వారంతా అల్లాహ్‌యే బాగా ఎరుగును, మనం ఈ

فِتْيَةٌ اٰمَنُوْا بِرَبِّهِمْ وَزِدْنٰهُمْ هُدًى ﴿١٣﴾ وَّرَبَطْنَا
عَلٰى قُلُوْبِهِمْ اِذْ قَامُوْا فَقَالُوْا رَبُّنَا رَبُّ السَّمٰوٰتِ
وَالْاَرْضِ لَنْ نَّدْعُوَاۡ مِنْ دُوْنِهٖۤ اِلٰهًا لَّقَدْ قُلْنَاۤ
اِذًا شَطَطًا ﴿١٤﴾ هٰۤؤُلَآءِ قَوْمُنَا اتَّخَذُوْا مِنْ دُوْنِهٖۤ
اٰلِهَةً ؕ لَوْلَا يَاْتُوْنَ عَلَيْهِمْ بِسُلْطٰنٍۢ بَيِّنٍ ؕ فَمَنْ
اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا ﴿١٥﴾ وَاِذِ
اعْتَزَلْتُمُوْهُمْ وَمَا يَعْبُدُوْنَ اِلَّا اللّٰهَ فَاْوٗۤا اِلَى الْكَهْفِ
يَنْشُرْ لَكُمْ رَبُّكُمْ مِّنْ رَّحْمَتِهٖ وَيُهَيِّئْ لَكُمْ مِّنْ
اَمْرِكُمْ مِّرْفَقًا ﴿١٦﴾ وَتَرَى الشَّمْسَ اِذَا طَلَعَتْ تَّزٰوَرُ
عَنْ كَهْفِهِمْ ذَاتَ الْيَمِيْنِ وَاِذَا غَرَبَتْ تَّقْرِضُهُمْ
ذَاتَ الشِّمَالِ وَهُمْ فِيْ فَجْوَةٍ مِّنْهُ ؕ ذٰلِكَ مِنْ

اٰيٰتِ اللّٰهِ ؕ مَنْ يَّهْدِ اللّٰهُ فَهُوَ الْمُهْتَدِ ۚ وَمَنْ يُّضْلِلْ
فَلَنْ تَجِدَ لَهٗ وَلِيًّا مُّرْشِدًا ﴿١٧﴾ وَتَحْسَبُهُمْ اَيْقَاظًا
وَّهُمْ رُقُوْدٌ ۖ وَّنُقَلِّبُهُمْ ذَاتَ الْيَمِيْنِ وَذَاتَ
الشِّمَالِ ۖ وَكَلْبُهُمْ بَاسِطٌ ذِرَاعَيْهِ بِالْوَصِيْدِ ؕ لَوِ اطَّلَعْتَ
عَلَيْهِمْ لَوَلَّيْتَ مِنْهُمْ فِرَارًا وَّلَمُلِئْتَ مِنْهُمْ رُعْبًا ﴿١٨﴾ وَ
كَذٰلِكَ بَعَثْنٰهُمْ لِيَتَسَآءَلُوْا بَيْنَهُمْ ؕ قَالَ قَآئِلٌ
مِّنْهُمْ كَمْ لَبِثْتُمْ ؕ قَالُوْا لَبِثْنَا يَوْمًا اَوْ بَعْضَ يَوْمٍ ؕ
قَالُوْا رَبُّكُمْ اَعْلَمُ بِمَا لَبِثْتُمْ ؕ فَابْعَثُوْۤا اَحَدَكُمْ
بِوَرِقِكُمْ هٰذِهٖۤ اِلَى الْمَدِيْنَةِ فَلْيَنْظُرْ اَيُّهَاۤ اَزْكٰى

ష్ఠితిలో ఎంతకాలం గడిపామో. సరే ఇక ఈ వెండి నాణాన్ని ఇచ్చి మనలో ఎవరినైనా నగరానికి పంపుదాము. అతడు మంచి భోజనం ఎక్కడ దొరుకుతుందో కనుక్కొని, తినటానికేదైనా తీసుకు వస్తాడు. అతడు కాస్త తెలివిగా వ్యవహరించాలి. మనము ఇక్కడ ఉన్నామని ఎవరికైనా తెలిసే విధంగా ఆతడు ప్రవర్తించ కూడదు. (20) ఒకవేళ వారు మనల్ని పట్టుకొంటే, రాళ్ళతో కొట్టి చంపేస్తారు. లేదా బలవంతంగా మనల్ని తమ సంఘంలో మళ్ళీ కలుపు కుంటారు. అలా జరిగితే, మీరు ఎన్నటికీ సాఫల్యం పొందలేరు. (21) ఈ విధంగా మేము నగరవాసులకు వారి ఉనికిని గురించి తెలియజేసాము. అల్లాహ్ చేసిన వాగ్దానం సత్యమైనదనీ ప్రళయ సమయం నిస్సందేహంగా వచ్చి తీరుతుందనీ ప్రజలు తెలుసుకోవాలని. కాని ప్రజలు వారితో ఎలా వ్యవహరించాలి అనే విషయం గురించి పరస్పరం వాదులాడుకొంటున్నారు. కొందరు 3వారిమీద ఒక గోడ కట్టండి. వారి ప్రభువుకే వారి వ్యవహారం గురించి బాగా తెలుసుఅని అన్నారు. కాని ఈ వ్యవహారంలో పైచేయిగా ఉన్నవారు మేము వారిమీద ఒక ఆరాధనామందిరాన్ని నిర్మిస్తాముఅని అన్నారు. (22) కొంతమంది ''వారు ముగ్గురు, నాల్గవది వారి కుక్కఅని అంటారు. మరి కొందరు''వారు ఐదుగురు, ఆరోది వారి కుక్క అని అంటారు. వారందరూ కేవలం అర్ధరహితంగా వాగుతున్నారు. మరికొందరువారు ఏడుగురు, ఎనిమిదవది వారి కుక్కఅనికూడా అంటారు. ఇలా అను వారు ఎందరో నా ప్రభువే బాగా ఎరుగును కొందరికి మాత్రమే వారి నిజమైన సంఖ్య తెలుసు. కనుక స్థూలంగా తప్ప వారి సంఖ్యను గురించి ప్రజలతో వాదించకు. ఇంకా వారిని గురించి ఎవరినీ ప్రశ్నించకు (23) చూడు ఏవిషయాన్ని గురించియైనా, ఎన్నాడూ నేను ఈ పనిని రేపు చేస్తాను అని అనకు. (24) అల్లాహ్ కోరితేనే తప్ప, ఒకవేళ మరపువల్ల నీవు అలాఅంటే, వెంటనే నీ ప్రభువును స్మరించుకొని ఇలా అను ''నా ప్రభువు ఈ వ్యవహారంలో సత్యానికి అతి దగ్గరగా ఉన్న విషయంవైపుకు నాకు మార్గం చూపుతాడని నేను ఆశిస్తున్నాను.(25) వారు తమ గుహలో మూడు వందల సంవత్సరాలు ఉన్నారు. తొమ్మిది సంవత్సరాలు ఇంకా అధికంచేసారు. (26) నీవు ఇలా చెప్పు వారు ఆ స్థితిలో ఉన్న కాలాన్ని అల్లాహ్యే బాగా ఎరుగును. ఆకాశాలలోనూ, భూమిలోనూ గుప్తంగా ఉన్న సమస్త విషయాలు ఆయనకు మాత్రమే తెలుసు ఎంత అద్భుతమైన వాడు ఆ చూసేవాడు ఆ వినేవాడు, ఆయన తప్ప మరెవ్వడూ లేరూ. అంతేకాదు. ఆయన తన ప్రభుత్వాధికారంలో ఎవరినీ భాగస్వామిగా చేర్చుకోడురు.

طَعَامًا فَلْيَأْتِكُم بِرِزْقٍ مِّنْهُ وَلْيَتَلَطَّفْ وَلَا
يُشْعِرَنَّ بِكُمْ أَحَدًا ﴿١٩﴾ إِنَّهُمْ إِن يَظْهَرُوا عَلَيْكُمْ
يَرْجُمُوكُمْ أَوْ يُعِيدُوكُمْ فِي مِلَّتِهِمْ وَلَن تُفْلِحُوا إِذًا
أَبَدًا ﴿٢٠﴾ وَكَذَٰلِكَ أَعْثَرْنَا عَلَيْهِمْ لِيَعْلَمُوا أَنَّ وَعْدَ

اللَّهِ حَقٌّ وَأَنَّ السَّاعَةَ لَا رَيْبَ فِيهَا إِذْ يَتَنَازَعُونَ
بَيْنَهُمْ أَمْرَهُمْ فَقَالُوا ابْنُوا عَلَيْهِم بُنْيَانًا رَّبُّهُمْ
أَعْلَمُ بِهِمْ قَالَ الَّذِينَ غَلَبُوا عَلَىٰ أَمْرِهِمْ لَنَتَّخِذَنَّ
عَلَيْهِم مَّسْجِدًا ﴿٢١﴾ سَيَقُولُونَ ثَلَاثَةٌ رَّابِعُهُمْ
كَلْبُهُمْ وَيَقُولُونَ خَمْسَةٌ سَادِسُهُمْ كَلْبُهُمْ
رَجْمًا بِالْغَيْبِ وَيَقُولُونَ سَبْعَةٌ وَثَامِنُهُمْ كَلْبُهُمْ
قُل رَّبِّي أَعْلَمُ بِعِدَّتِهِم مَّا يَعْلَمُهُمْ إِلَّا قَلِيلٌ
فَلَا تُمَارِ فِيهِمْ إِلَّا مِرَاءً ظَاهِرًا وَلَا تَسْتَفْتِ فِيهِم
مِّنْهُمْ أَحَدًا ﴿٢٢﴾ وَلَا تَقُولَنَّ لِشَيْءٍ إِنِّي فَاعِلٌ
ذَٰلِكَ غَدًا ﴿٢٣﴾ إِلَّا أَن يَشَاءَ اللَّهُ وَاذْكُر رَّبَّكَ
إِذَا نَسِيتَ وَقُلْ عَسَىٰ أَن يَهْدِيَنِ رَبِّي لِأَقْرَبَ
مِنْ هَٰذَا رَشَدًا ﴿٢٤﴾ وَلَبِثُوا فِي كَهْفِهِمْ ثَلَاثَ مِائَةٍ
سِنِينَ وَازْدَادُوا تِسْعًا ﴿٢٥﴾ قُلِ اللَّهُ أَعْلَمُ بِمَا

لَبِثُوا لَهُ غَيْبُ السَّمَاوَاتِ وَالْأَرْضِ أَبْصِرْ بِهِ وَ
أَسْمِعْ مَا لَهُم مِّن دُونِهِ مِن وَلِيٍّ وَلَا يُشْرِكُ
فِي حُكْمِهِ أَحَدًا ﴿٢٦﴾

1. ఉసైద్ బిన్ హజీర్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు అతను రాత్రి సమయంలో ఈ సూరహ్‌ను పఠిస్తున్నారు. ఆకస్మాత్తుగా వారి జంతువు బెదురుతుండటం గమనించారు. విషయం ఏమిటా అని పరిశీలించారు. అతనికి ఒక మేఘం కనబడింది. అది వారిని కప్పి వేసింది. ప్రవక్త అనుచరుడు దాన్ని గురించి ప్రవక్త (స)కి విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. దాన్ని పఠించండి. ఖుర్‌ఆన్ పఠిస్తున్నప్పుడు శాంతి అవతరిస్తుంది. (బుఖారి)

అల్లాహ్ తఆల చాలా సూరాహ్‌ల ఆరంభములో, చివరిలో తన గొప్పతనాన్ని గురించి ప్రస్తావిండు. దీనిద్వారా ప్రతి కార్యం అల్లాహ్ గొప్పతనం ద్వారా ప్రారంభం కావాలి సమాప్తం అవాలి. ఇంకా ప్రవక్త (స) అల్లాహ్ దాసులని అదే గొప్పస్థానమని పేర్కొన బడింది. ఖుర్‌ఆన్‌లో గ్రాంధికంగా, నిర్వచన పరంగా ఎటువంటి లోపం లేదు ఇది వెనుకటి అన్ని గ్రంధాలకంటే ఉన్నతమైనది. సత్యాన్ని సత్యంగా, అసత్యాన్ని అసత్యంగా ధృవీకరిస్తుంది. ఖుర్‌ఆన్ అవిశ్వాసులకు ఉభయలోకాల శిక్ష నుండి హెచ్చరిస్తుంది. విశ్వాసులకు స్వర్గ శుభవార్తలను ఇస్తుంది. అందులో సెలఏర్లు పారుతూ ఉంటాయి. వారు అందులో ఎల్లపుడూ ఉంటారు. (తైసీరు ర్రహ్‌మాన్)

8) వీరు ఇహలోక సుఖాలలో నిమగ్నమయి ఉన్నారు. అయితే మేము ప్రళయాన్ని సృష్టించి ఈ నేలను చదునైన మైదానంగా చేసివేస్తాము. 9) అనేక వ్యాఖ్యానాల వల్ల యూదులు ప్రేరేపించటంవల్లే అవిశ్వాసులు ప్రవక్త (స)ను ప్రశ్నించే వారని తెలుస్తుంది. 1. కహఫ్ వారి వృత్తాం 2. మూసా మరియు ఖిజర్‌ల వృత్తాం. 3. జుల్ ఖర్‌నైన్ వృత్తాం. సూరే యూసుఫ్‌లో సమాధానమిస్తూ ఆ వృత్తాం మక్కా అవిశ్వాసులకు, ముస్లిములకు పోలి ఉందని అల్లాహ్ నిరూపించాడు. ప్రవక్త (స)ను తిరస్కరించినందుకు పర్యవసానం వారు తెలుసుకోవాలని, ఇంకో వైపు హింసలకు గురవుతున్న ముస్లిముల మనోభావాలు వికసించాలని ఈ సూరలో కూడా మక్కా సంఘటనలను ఇందులో ఉన్న సంఘటనలతో పోల్చటం జరుగుతుంది. మా సూచనలు ఒకదాన్ని మించినది ఇంకొకటి అని నిరూపించడం జరిగింది. (తైసీరుల్ ఖుర్‌ఆన్)

10) ఈ యువకులనే కహఫ్‌వారు అని అనటం జరిగింది. వివరాలు ముందున్నాయి. వారు తమ ధర్మాన్ని కాపాడుకోవటానికి ఆ గుహలో దాక్కొని ఇలా ప్రార్థించారు. ఈ సంఘటనలో మానవుల కోసం గొప్ప గుణపాఠం ఉన్నది. ఈనాడు చాలామంది యువకులు తమ కాలాన్ని వృధా చేస్తున్నారు. అల్లాహ్ గురించి ఏమాత్రం ఆలోచించరు. వీరు తమ జీవితాల్ని దైవ ప్రార్థనలో గడిపితే ఎంతో బాగుండేది. ఆ యువకులు అల్లాహ్‌ని తన కారుణ్యం ద్వారా తమకు నిలకడ ప్రసాదించమని, మార్గం చూపమని ప్రార్థించారు. అల్లాహ్ వారి ప్రార్థనను స్వీకరించాడు. వారిని సంవత్సరాల తరబడి నిద్రలో ముంచివేసాడు (అహ్‌సనుల్ బయాన్)

12) వారు నిద్రపోయిన కాలాన్ని గురించి రెండు వర్గాల్లో ఉన్న అభిప్రాయ బేధాల్ని తొలగించటానికి మేము వారిని నిద్రనుండి మేల్కొలిపాము (అల్ ఫజ్‌లుల్ కబీర్). 13) ఇప్పుడు కహఫ్ వృత్తాం వివరంగా పేర్కొనటం జరిగింది. ఈ యువకులు తమజాతికి వ్యతిరేకంగా ఏకత్వాన్ని స్వీకరించారు. అల్లాహ్ తఆల వారికి మతపరంగా నిలకడను ప్రసాదించాడు. వారు తమ ధర్మ రక్షణకోసం ఇల్లు వాకిలీ వదలి వలస పోవటాన్ని ఎన్నుకున్నారు. ప్రాపంచిక వ్యామోహాలను తిరస్కరించి ఆగుహ జీవితానికి సిద్ధమయ్యారు. వృద్ధుల కన్న యువకులే తొందరగా సత్యాన్ని స్వీకరిస్తారని ఇబ్నె కసీర్ అభిప్రాయ పడ్డారు. ఎందుకంటే ఖురైష్‌కు చెందిన చాలా మంది వృద్ధులు తిరస్కారాన్నే అనుసరించారు. చాలా కొద్దిమంది మాత్రమే ఇస్లాం స్వీకరించారు. విశ్వాసం పెరుగుదల, తగ్గుదల జరుగుతుందని అనేక మంది ధార్మికవేత్తలు అభిప్రాపడుతున్నారు. వారు ఈసా (అ) ధర్మాన్ని అవలంభించారని ఒక అభిప్రాయం. కాని ఇబ్నె కసీర్ దాన్ని ఖండించారు.

ఎందుకంటే ఒకవేళ ఆయువకులు క్రైస్తవులు అయితే యూదులు వారి సంఘటనలపట్ల అంత ఆసక్తిని కనబర్చరు. అవిశ్వాసులకు ప్రవక్త (స)ను ప్రశ్నించమని ప్రేరేపించరు. అందువల్ల ఈ సంఘటన ఈసా (అ)దైవ దౌత్యానికి ముందుకాలంనాటిదని పిస్తుంది.

14) చాలామంది వ్యాఖ్యాన కర్తలు ఈ యువకులు ఆజాతి నాయకుల కుమారులని ఒకరోజు విగ్రహాల పూజ కొరకు తమ కుటుంబం వారితో బయల్దేరారని, కాని వారి మానవస్వభావం విగ్రహారాధనను తిరస్కరించిందని, ఏకదైవారాధన కొరకు అందరూ తీర్మానించుకున్నారని. ఈవిషయం ఆదేశపాలకునికి తెలిసిందని, వారిని తన ఆస్థానంలో పిలిచి కారణం తెలుపమని కోరాడని, అయితే వారు సత్యంపై నిలకడగా ఉంటూ పాలకుని ముందు భూమ్యాకాశాలకు ప్రభువే మాఆరాధ్యుడు అవుతాడని, అయన తప్ప మేము ఇరులెవ్వరినీ ఆరాధించమని, అలాచేస్తే దైవం పై అసత్యం మోపినట్లే అవుతుదని ప్రకటించారని అభిప్రాయపడు తున్నారు. వీరు తమ ప్రసంగంలో మాజాతి వారు అనేక ఆరాధ్యులను కల్పించుకున్నారని, వాటిని ఆరాధిస్తున్నారని, ఒకవేళ వారి ఈ క్రియ సరైనదే అయితే దానికి తగిన నిదర్శన చూపాలని కోరారు. ఆధారంలేని మతం మతంకాదని, అవిశ్వాసుల వాదనను ఖండిస్తూ, ఇతరులను అల్లాహ్‌కు సాటికల్పించుట ఆసత్య కల్పన అనీ అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ ఆరాధ్యులు లేరని, అల్లాహ్‌పై అసత్యాన్ని పలికినవాడి కంటే దుర్మార్గుడెవడూ లేడని అన్నారు (తైసీరు ర్రహ్మాన్)

16) జాతి ఆరాధ్యులకు మానసికంగా దూరంగా ఉంటున్నా మీరు శారీరకంగా కూడ వారికి ధూరంకండి. ఇలా కహఫ్‌వారు పరస్పరం అన్నారు. వారు ఆగుహలో దాక్కున్నారు. వారి గురించి వార్తలు వ్యాపించ సాగాయి. వెదకటం జరిగింది. కాని వారు దొరకలేదు. ప్రవక్త (స)ను, అబూబకర్‌ని అవిశ్వాసులు వెదికి వెదికి అలసిపోయిట్లు.

17) సూర్యుడు ఉదయించినప్పుడు, అస్తమించినప్పుడు వారిపై సూర్యకాంతి పడేదికాదు. అయితే వారు ఆగుహలో విశాల స్థలంలో నిద్రపోయి ఉన్నారు. విశాల ప్రదేశం అయినా అక్కడ సూర్యకాంతి పడకపోటం అల్లాహ్ సూచనలలో ఒక సూచన. (అహ్‌సనుల్ బయాన్)

18) ఇటు అల్లాహ్ తఆల వారు నిద్రలో అటుఇటు దొర్లేటట్లు ఏర్పాటు చేసాడు. ఇది వారి రక్షణ నిమిత్తం అలా చేయబడింది. వారి కుక్కను కూడా ముందుకుపోతే కరిచేటట్లు ఉంచబడింది. అల్లాహ్ తఆల ఈవిధంగా వారిని కాపాడాడు (తైసీరుల్ ఖుర్‌ఆన్). ఆ యువకులు ఎలానిద్రపోయారో అలాగే లేచికూర్చున్నారు. పరస్పరం మనం ఎంతకాలం పండుకున్నాం అని ప్రశ్నించుకున్నారు. శారీరకంగా వారిలో ఎటువంటి మార్పురాలేదు. వారు ఉదయం పడుకున్నారు. 309 సంవత్సరాల తర్వాత సాయంత్రం నిద్రలేచారు. మనమెంతకాలం పడుకున్నామో అల్లాహ్‌కే తెలుసని అన్నారు. అప్పుడు వారికి చాలా ఆకలిగా ఉంది గనుక డబ్బులిచ్చి ఎవర్నయినా పంపుదామని పరిశుభ్రమైన ఆహారం తెస్తాడని నిర్ణయించారు. వారు తమ ఇండ్లనుండి వచ్చినప్పుడు కొంత డబ్బు కూడా తీసుకొని వచ్చారు. జాగ్రత్త అని ఆ వెళ్ళిన వాడ్ని ఇతరులెవ్వరికీ మన విషయం తెలియకూడదని హెచ్చరించారు.

20-అంటే అవిశ్వాసులకు తెలిస్తే మనపై రాళ్ళు రువ్వి చంపేస్తారని లేదా, బలవంతంగా అవిశ్వాసానికి గురిచేస్తారని, ఆరాజుకు తెలిస్తే మనల్ని అనేక విధాలుగా హింసిస్తాడనీ, మనల్ని అసహాయతకు గురి చేస్తాడనీ, అలా జరిగితే మన ఉభయలోకాలు నాశనం అవుతాయని వారు భయపడ్డారు. (అల్‌ఫజీలుల్ కబీర్)

21- చాలాకాలం నిద్రపోయిన వారిని అల్లాహ్ మళ్ళీ వారిని మేల్కొలిపాడు. ప్రజలకు వారిగురించి తెలిసిపోయింది. వీరు 309 సంవత్సరాలు నిద్రపోయిన తర్వాత కూడా వీరు బ్రతికున్నారనీ, వీరిలో ఎటువంటి మార్పు రాలేదని, ఈ సంఘటనవల్ల ప్రజలు అల్లాహ్ వాగ్దానం సత్యమనీ, మానవులందర్నీ తీర్పు దినం నాడు అల్లాహ్ సజీవం చేస్తాడనీ ఇందులో ఎంత మాత్రం అనుమానం లేదని ఎందుకంటే ప్రతివ్యక్తికి చేసిన కర్మలకు ప్రతిఫలం, శిక్ష ఇవ్వడం జరుగుతుందనీ తెలుసుకున్నారు. ధార్మిక పండితులు ప్రస్తావించిన విధంగా ఈ సంఘటన ఎందుకు జరిగిందంటే ఆ కాలం ప్రజలు తీర్పు దినం పట్ల, మరణానంతర జీవితం పట్ల అనుమానం వ్యక్తపరిచేవారు. వారిలో ఒక యువకుడు ప్రాచీన నాణెం తీసుకొని వచ్చినపుడు అతనివద్ద ప్రాచీన నాణెం చూసి అక్కడివారు ఆశ్చర్యపోయారు. ఆ విషయం రాజు వరకు వెళ్ళింది. అతడు విచారణ ప్రారంభించాడు. వివరాలన్నీ తెలిసాయి. మరణానంతర జీవితంపట్ల అనుమానం ఉన్న వారందరూ అల్లాహ్ సాక్ష్యం చూసిన తర్వాత ఆ యువకులకు మరణం సంభవించింది. ప్రజలు వారిని అదేవిధంగా ఉంచి గుహద్వారం మూసివేశారు. ఉన్నత వర్గానికి చెందినవారు వారి సమాధులపై ప్రార్థనాలయాలు నిర్మించి అక్కడ ప్రార్థించడం ప్రారంభించారు. వెనుకటి జాతుల్లో ఈ విధంగానే సాటి కల్పించడం వంటి ద్వారాలు తెరుచుకుంటూ వచ్చాయి. అందువల్లే ప్రవక్త (స) యూదులను, క్రైస్తవులను శపించారు. వారు తమ ప్రవక్తల, మహాపురుషుల సమాధులను ప్రార్థనాలయాలుగా మార్చుకున్నారు. వారిలోని మహాపురుషులు చనిపోతే వారి సమాధులపై ప్రార్థనాలయాలు నిర్మించి, వారి పటాలను వ్రేలాడగట్టేవారు. తీర్పుదినం నాడు వీరే అతినీచ, నికృష్టమైన సృష్టితాలు. (బుఖారీ ముస్లిమ్) (తైసీరుర్రహ్మాన్).

22- ఇబ్నె అబ్బాస్ ''వారి సంఖ్య తెలిసిన ఆ కొద్దిమందిలోనే నేనొకడ్ని'' అని అంటున్నారు. వారు ఏడుగురు ప్రవక్త (స) ను వహీనే అనుసరించమని ప్రజల అనుమానాలను, అపోహలను అనుసరించవద్దని ఎందుకంటే మీకన్నా లేదా మీలా తెలిసిన వారెవరూ లేరని మిగతా వారందరూ బాణాలు వదలడం తప్ప మరేమి రానివారని ఉపదేశించబడింది.

23- యూదుల ప్రేరణ వల్ల అవిశ్వాసులు ప్రవక్త (స) ని ఈ మూడు ప్రశ్నలు అడిగారు. అప్పుడు ప్రవక్త (స) దైవవాణి వస్తుందని ఎదురుచూస్తూ వారితో నేను సమాధానం ఇస్తానని అన్నారు. '' ఇన్షా అల్లాహ్'' అని అనలేదు. ఆ తరువాత 15 రోజుల వరకు దైవవాణి అవతరించలేదు.

ఆ తరువాత ఈ వాక్యం అవతరించింది. ఈ వాక్యంలో ప్రవక్త (స) కు దైవనియమం ఉపదేశించబడింది. అంటే ఇకముందు కార్యనిర్ణయం చేసినప్పుడు '' ఇన్షా అల్లాహ్'' అని పలకాలి. ఇంకా నా దైవ దౌత్య ధృవీకరణకు కహఫ్ వారి సంఘటన, ఇంకా అనేక సంఘటనలను, సాక్షులను ప్రవేశ పెడతాడని ప్రజలకు తెలియజేయమని ఆదేశించబడింది. ప్రవక్త (స) ఈ కోరిక తీరింది. అల్లాహ్ (త) వహీద్వారా గత ప్రవక్తల గాధలను వారి జాతుల సంఘటనలను వివరించాడు. ఇవి ప్రవక్త (స) సత్య సంధతకు గొప్ప సూచనలు.

25-26- అల్లాహ్ (త) ఆ యువకులు గుహలో నివసించిన అకాలాన్ని తెలియచేస్తున్నాడు. వారు ఆ గుహలో 309 సంవత్సరాలు నివసించారు. 300 సూర్యమాసం 309 చంద్రమాసానికి సమానం. ప్రతి సూర్యమాస శతాబ్దంలో చంద్రమాసం 3 సంవత్సరాలు పెరుగుతాయి. వారు అందులో ఎంతకాలం ఉన్నారో అది కేవలం అల్లాహ్ కే తెలుసు సృష్టికర్తకు అంతా తెలుసు. సృష్టితాలకు తెలియజేసిందే తప్ప మరేమీ తెలియదు. ప్రతి విషయాన్నీ వినేవాడు, చూచేవాడు, కనిపెట్టి వుండే వాడు ఆయనే. ఆయన తప్ప కార్యసాధకుడెవరూ లేరు. అతనికి ఎవరూ భాగస్వామి లేడు. ఆయనే సృష్టించాడు. ఆయన ఆ దేశాలే చెల్లుతాయి. ఆయన ఆజ్ఞను ఎవరూ తిరస్కరించలేరు. ఆయనకు సహాయకులుగానీ, సలహాదారులుగానీ, మంత్రులుగానీ లేరు. ఇలాంటి కల్పనలన్నింటికీ ఆయన అతీతుడు.

(అల్‌ఫజ్‌లుల్ కబీర్) (ఇబ్నెకసీర్).

<u>27–53 వాక్యాల అనువాదం :</u>

27) ప్రవక్తా! నీ ప్రభువు గ్రంథంనుండి నీపై అవతరింప జేయబడిన దానిని వినిపించు. ఆయన ప్రవచనాలను మార్చే అధికారం ఎవ్వరికీ లేదు. ఆయన తప్ప నీవు ఏ ఆశ్రయాన్నీ పొందలేవు. 28) తమ ప్రభువు ప్రసన్నతను అర్థిస్తూ ఉదయం సాయంత్రం ఆయునను వేడకునేవారి సహచర్యం పట్ల నీ హృదయాన్ని సంతృప్తిపరచుకో: వారినుండి నీ దృష్టిని ఏమాత్రం మరల్చకు. నీవు ఇహలోకపు మెరుగులను కోరుకుంటావా? ఎవని మనస్సును మేము మాధ్యానం పట్ల శ్రద్ధ లేకుండా చేశామో, ఎవడు తన వాంఛలకు అనుగుణంగా వర్తించాడో, ఎవడి పనితీరు అతివాదంపై ఆధారపడి ఉంటుందో అటువంటి వ్యక్తికి విధేయత చూపకు. 29) స్పష్టంగా ఇలా ప్రకటించు '' ఇది సత్యం మీ ప్రభువునుండి వచ్చింది. ఇష్టమున్నవారు దానిని స్వీకరిచవచ్చును. ఇష్టంలేనివారు దానిని తిరస్కరించనూ వచ్చు. మేము దుర్మార్గుల కొరకు ఒక అగ్నిని సిద్ధపరచి వుంచాము. దాని జ్వాలలు వారిని చుట్టుముట్టాయి. అక్కడ వారు గనుక మంచినీళ్ళు అడిగితే రాగివడ్డిలాంటి నీటితో వారిని సత్కరించడం జరుగుతుంది. అది వారి ముఖాలను మాడుస్తుంది. అది ఎంత చెడ్డ ద్రవం. అది ఎంత నికృష్టమైన విశ్రాంతి స్థలం. 30) ఇక విశ్వసించి సత్కార్యాలు చేసేవారి విషయం. మేము నిశ్చయంగా వారి ప్రతిఫలాన్ని వృధాచేయము. 31) వారికొరకు నిత్య హరితవనాలు ఉన్నాయి. వాటి క్రింద కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. అక్కడ వారు బంగారు కంకణాలను ధరిస్తారు. ఆకుపచ్చని సన్నని జలతారు పట్టువస్త్రములు ధరిస్తారు. ఎత్తయిన ఆసనాలపై దిండ్లకు ఆనుకొని ఆసీనులై ఉంటారు. అధి ఎంత శ్రేష్ఠమైన ప్రతిఫలం! అది ఎంత మహోన్నతమైన నివాస స్థలం. 33) ప్రవక్తా! వారి ముందు ఒక ఉపమానం ప్రస్తావించు. ఇద్దరు వ్యక్తులు ఉండేవారు. వారిలో ఒకరికి మేము రెండు ద్రాక్ష తోటలను ఇచ్చాము. వాటి చుట్టూ ఖర్జురపు చెట్ల కంచెను పెంచాము. ఇంకా వాటి మధ్య సేద్యపుభూమిని ఉంచాము. 33) ఆ రెండు తోటలు పుష్కలంగా పండాయి. పంటలో అవి ఎంతమాత్రం కొరత చూపలేదు. ఆ తోటలమధ్య ఒక కాలువను ప్రవహింపచేశాము. 34) యజమానికి మంచి లాభాలు వచ్చాయి. ఇదంతా పొంది కూడా అతడు ఒకనాడు తన పొరుగువానితో ఇలా అన్నాడు. ''నేను నీకంటే ఎక్కువ ధనం కలవాణ్ణి ఎక్కువ బలవంతులైన జనం కలవాణ్ణి'' 35) తరువాత అతడు తన తోటంలో ప్రవేశించాడు. తన ఆత్మకు అన్యాయం చేసుకొన్న వాడై ఇలా ప్రకటించాడు. '' ఏనాటికైనా ఈ సంపద నశిస్తుందని నేను భావించడంలేదు. 36) ఎప్పటికైనా ప్రళయ ఘడియ వస్తుందనే నమ్మకం కూడా నాకులేదు. అయినప్పటికీ ఒకవేళ ఎప్పుడైనా నేను నా ప్రభువు సన్నిధికి మరలింపబడితే తప్పకుండా దానికంటే ఉత్తమమైన స్థానాన్ని పొందుతాను. 37)

وَاتْلُ مَا أُوحِيَ إِلَيْكَ مِن
كِتَابِ رَبِّكَ لَا مُبَدِّلَ لِكَلِمَاتِهِ وَلَن تَجِدَ مِن
دُونِهِ مُلْتَحَدًا ﴿٢٧﴾ وَاصْبِرْ نَفْسَكَ مَعَ الَّذِينَ
يَدْعُونَ رَبَّهُم بِالْغَدَاةِ وَالْعَشِيِّ يُرِيدُونَ
وَجْهَهُ وَلَا تَعْدُ عَيْنَاكَ عَنْهُمْ تُرِيدُ زِينَةَ الْحَيَاةِ
الدُّنْيَا وَلَا تُطِعْ مَنْ أَغْفَلْنَا قَلْبَهُ عَن ذِكْرِنَا
وَاتَّبَعَ هَوَاهُ وَكَانَ أَمْرُهُ فُرُطًا ﴿٢٨﴾ وَقُلِ الْحَقُّ مِن
رَّبِّكُمْ فَمَن شَاءَ فَلْيُؤْمِن وَمَن شَاءَ فَلْيَكْفُرْ
إِنَّا أَعْتَدْنَا لِلظَّالِمِينَ نَارًا أَحَاطَ بِهِمْ سُرَادِقُهَا
وَإِن يَسْتَغِيثُوا يُغَاثُوا بِمَاءٍ كَالْمُهْلِ يَشْوِي الْوُجُوهَ
بِئْسَ الشَّرَابُ وَسَاءَتْ مُرْتَفَقًا ﴿٢٩﴾ إِنَّ الَّذِينَ
آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ إِنَّا لَا نُضِيعُ أَجْرَ مَنْ أَحْسَنَ
عَمَلًا ﴿٣٠﴾ أُولَٰئِكَ لَهُمْ جَنَّاتُ عَدْنٍ تَجْرِي مِن
تَحْتِهِمُ الْأَنْهَارُ يُحَلَّوْنَ فِيهَا مِنْ أَسَاوِرَ مِن ذَهَبٍ
وَيَلْبَسُونَ ثِيَابًا خُضْرًا مِّن سُندُسٍ وَإِسْتَبْرَقٍ
مُّتَّكِئِينَ فِيهَا عَلَى الْأَرَائِكِ نِعْمَ الثَّوَابُ وَحَسُنَتْ
مُرْتَفَقًا ﴿٣١﴾ وَاضْرِبْ لَهُم مَّثَلًا رَّجُلَيْنِ جَعَلْنَا
لِأَحَدِهِمَا جَنَّتَيْنِ مِنْ أَعْنَابٍ وَحَفَفْنَاهُمَا بِنَخْلٍ وَ
جَعَلْنَا بَيْنَهُمَا زَرْعًا ﴿٣٢﴾ كِلْتَا الْجَنَّتَيْنِ آتَتْ
أُكُلَهَا وَلَمْ تَظْلِم مِّنْهُ شَيْئًا وَفَجَّرْنَا خِلَالَهُمَا
نَهَرًا ﴿٣٣﴾ وَكَانَ لَهُ ثَمَرٌ فَقَالَ لِصَاحِبِهِ وَهُوَ يُحَاوِرُهُ
أَنَا أَكْثَرُ مِنكَ مَالًا وَأَعَزُّ نَفَرًا ﴿٣٤﴾ وَدَخَلَ جَنَّتَهُ
وَهُوَ ظَالِمٌ لِّنَفْسِهِ قَالَ مَا أَظُنُّ أَن تَبِيدَ هَٰذِهِ
أَبَدًا ﴿٣٥﴾ وَمَا أَظُنُّ السَّاعَةَ قَائِمَةً وَلَئِن رُّدِدتُّ
إِلَىٰ رَبِّي لَأَجِدَنَّ خَيْرًا مِّنْهَا مُنقَلَبًا ﴿٣٦﴾

قال
له صاحبه وهو يحاوره أكفرت بالذي
خلقك من تراب ثم من نطفة ثم سواك
رجلا ﴿٣٧﴾ لكنا هو الله ربي ولا أشرك بربي
أحدا ﴿٣٨﴾ ولولا إذ دخلت جنتك قلت ما
شاء الله لا قوة إلا بالله إن ترن أنا أقل
منك مالا وولدا ﴿٣٩﴾ فعسى ربي أن يؤتين
خيرا من جنتك ويرسل عليها حسبانا من
السماء فتصبح صعيدا زلقا ﴿٤٠﴾ أو يصبح ماؤها
غورا فلن تستطيع له طلبا ﴿٤١﴾ وأحيط بثمره
فأصبح يقلب كفيه على ما أنفق فيها وهي
خاوية على عروشها ويقول يا ليتني لم أشرك
بربي أحدا ﴿٤٢﴾ ولم تكن له فئة ينصرونه

من دون الله وما كان منتصرا ﴿٤٣﴾ هنالك
الولاية لله الحق هو خير ثوابا وخير عقبا ﴿٤٤﴾
واضرب لهم مثل الحياة الدنيا كماء أنزلناه
من السماء فاختلط به نبات الأرض فأصبح
هشيما تذروه الرياح وكان الله على كل شيء
مقتدرا ﴿٤٥﴾ المال والبنون زينة الحياة الدنيا
والباقيات الصالحات خير عند ربك ثوابا وخير
أملا ﴿٤٦﴾ ويوم نسير الجبال وترى الأرض بارزة
وحشرناهم فلم نغادر منهم أحدا ﴿٤٧﴾ وعرضوا
على ربك صفا لقد جئتمونا كما خلقناكم
أول مرة بل زعمتم ألن نجعل لكم موعدا ﴿٤٨﴾

అప్పుడు అతని పొరుగువాడు మాట్లాడుతూ అతనితో ఇలా అన్నాడు. ''నిన్ను మట్టితోనూ, తర్వాత వీర్యబందువుతోను పుట్టించి ఒక సంపూర్ణ మానవునిగా తీర్చిదిద్దిన ఆయనను నీవు తిరస్కరిస్తున్నావా?
38) ఇక నా విషయం నా ప్రభువైతే అల్లాహ్‌యే నేను ఎవరినీ ఆయనకు భాగస్వామిగా చేయను.
39) నీవు నీ వనంలోకి ప్రవేశిస్తూ ఉన్న సమయంలో నీ నోట ''మాషా అల్లాహ్'' లాఖువ్వత ఇల్లా బిల్లాహ్'' అనే వచనాలు ఎందుకు రాలేదు? నీవు నన్ను ఒకవేళ సంపదలో, సంతానంలో నీకంటే తక్కువ వాడిగా చూస్తు ఉన్నప్పటికీ
40) నా ప్రభువు నీ స్వర్గంకంటే ఉత్తమమైనదానిని నాకు ప్రసాదించటమూ నీ ''స్వర్గం'' మీదకు ఆకాశం నుండి ఏదైనా ఆపదను పంపటను, దానివల్ల అది చదునైన మైదానంగా మారిపోవడము లేదా
41) దాని నీరు భూమిలో ఇంకిపోవడమూ, తరువాత నీవు దానిని ఏవిధంగానూ తిరిగి పొందలేకపోవడమూ అనేది అసంభవమేమీ కాదు.
42) చివరకు జరిగిందేమిటంటే అతని పంట మొత్తం ధ్వంసం అయింది. తన ద్రాక్షతోట తలక్రిందులుగా తడికలపై కూలి పోవడాన్ని చూచి అతడు తాను పెట్టిన పెట్టుబడిని గురించి చేతులు నులుముకుంటూ ఉండిపోయాడు. ఇంకా, ''అయ్యో! నేను నా ప్రభువు నకు ఇతరులెవ్వరినీ భాగస్వాములుగా చేయకుండా ఉంటే ఎంత బాగుండేది! '' అని వాపోయాడు.
43) అల్లాహ్‌కు వ్యతిరేకంగా అతనికి సహాయపడడానికి అతనివద్ద ఏ జనసమూహము లేకుండా పోయింది. స్వయంగా అతడు ఆ ఆపదను ఎదుర్కొనలేకపోయాడు.
44) అప్పుడు తెలిసింది ఆదుకునే శక్తి ఒక్క అల్లాహ్‌కే ఉందని, ఆయన ప్రసాదించిన బహుమానమే ఉత్తమమయినదని ఆయన చూపంచే ఫలితమే శ్రేష్ఠమైనదని.
45) ప్రవక్తా! ఇహలోక జీవిత వాస్తవాన్ని వారికి ఈ ఉపమానం ద్వారా బోధించు. ఈనాడు మేము ఆకాశంనుండి వర్షాన్ని కురిపిస్తే నేలపై పచ్చిక బాగా దట్టంగా పెరుగుతుంది. మరునాడు అది పచ్చిక పొట్టుగా మారుతుంది. దానిని గాలులు లేపుకు పోయి తిరుగుతూ ఉంటాయి. అల్లాహ్ ప్రతి దానిపై అధికారం కలవాడు.
46) ఈ సంపదా, ఈ సంతానమూ కేవలం ఇహలోక జీవితపు తాత్కాలిక అలంకారాలు మాత్రమే. అసలు శాశ్వతంగా ఉండిపోయే పుణ్యకార్యాలే నీ ప్రభువు వద్ద పరిణామం రీత్యా ఆశరీత్యా ఉత్తమమయినవి.
47) ఆరోజున మేము పర్వతాలను నడిపిస్తాము. భూమి అంతా బోసిపోయినట్లుగా మీరు చూస్తారు. ఒక్కరు కూడా మిగిలిపోకుండా మేము మానవులందరినీ చుట్టుముట్టి సమావేశపరుస్తాము.
48) వారంతా నీ ప్రభువు సాన్నిధ్యంలో వరుసలుగా ప్రవేశపెట్టబడతారు. ఇదిగో చూడండి మేము మిమ్మల్ని మొదటిసారి పుట్టించిన స్థితిలోనే మీరు మావద్దకు వచ్చేశారు కదా! మాతో సమావేశమయ్యే కాలాన్ని దేనినీ మేము మీకొరకు నిర్ణయించలేదని మీరు భ్రమపడ్డారు.
49) అప్పుడు

وَوُضِعَ الْكِتٰبُ فَتَرَى الْمُجْرِمِيْنَ مُشْفِقِيْنَ
مِمَّا فِيْهِ وَيَقُوْلُوْنَ يٰوَيْلَتَنَا مَالِ هٰذَا الْكِتٰبِ
لَا يُغَادِرُ صَغِيْرَةً وَّلَا كَبِيْرَةً اِلَّآ اَحْصٰىهَا ۚ وَ
وَجَدُوْا مَا عَمِلُوْا حَاضِرًا ؕ وَلَا يَظْلِمُ رَبُّكَ
اَحَدًا ۝ وَاِذْ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ اسْجُدُوْا لِاٰدَمَ
فَسَجَدُوْٓا اِلَّآ اِبْلِيْسَ ؕ كَانَ مِنَ الْجِنِّ فَفَسَقَ
عَنْ اَمْرِ رَبِّهٖ ؕ اَفَتَتَّخِذُوْنَهٗ وَذُرِّيَّتَهٗٓ اَوْلِيَآءَ
مِنْ دُوْنِيْ وَهُمْ لَكُمْ عَدُوٌّ ؕ بِئْسَ لِلظّٰلِمِيْنَ
بَدَلًا ۝ مَآ اَشْهَدْتُّهُمْ خَلْقَ السَّمٰوٰتِ وَالْاَرْضِ
وَلَا خَلْقَ اَنْفُسِهِمْ ۪ وَمَا كُنْتُ مُتَّخِذَ الْمُضِلِّيْنَ
عَضُدًا ۝ وَيَوْمَ يَقُوْلُ نَادُوْا شُرَكَآءِيَ
الَّذِيْنَ زَعَمْتُمْ فَدَعَوْهُمْ فَلَمْ يَسْتَجِيْبُوْا لَهُمْ
وَجَعَلْنَا بَيْنَهُمْ مَّوْبِقًا ۝ وَرَاَ الْمُجْرِمُوْنَ النَّارَ
فَظَنُّوْٓا اَنَّهُمْ مُّوَاقِعُوْهَا وَلَمْ يَجِدُوْا عَنْهَا
مَصْرِفًا ۝

కర్మల పత్రం వారిముందు ఉంచబడుతుంది. ఆ సమయంలో అపరాధులు తమ జీవితగ్రంథంలో నమోదు చేయబడిన విషయాలకు భయపడుతూ ఉండడాన్ని నీవు చూస్తావు. వారు ''అయ్యో మా దౌర్భాగ్యం! ఇది పవిత్రగ్రంథం! మేము చేసిన చిన్న పెద్ద కార్యాలు ఏవీ ఈ గ్రంథంలో నమోదు చేయబడకుండా లేదు'' అని అంటారు. వారు చేసిందే వారు పొందుతారు. నీ ప్రభువు ఎవరికీ ఏ మాత్రము అన్యాయం చేయడు. 50) ఆదమ్‌కు సజ్‌దా చేయమని మేము దైవదూతలతో అన్నప్పుడు వారు అతనికి సజ్‌దా చేశారు. కాని ఇబ్లీసు చేయలేదు. అతడు జిన్నాతులలోని వాడు, కనుకనే తన ప్రభువు ఆజ్ఞను ఉల్లంఘించడానికి ఒడి గట్టాడు. మీరు నన్ను కాదని వాడు, వాడి సంతానము మీకు శతృవులైనప్పటికీ మీరు వారిని మీకు సంరక్షకులుగా చేసుకుంటారా? ఈ దుర్మార్గులెంత చెడ్డ ప్రతిఫలాన్ని అనుభవిస్తారు! 51) నేను ఆకాశానీ భూమిని సృష్టించేటప్పుడు వారిని ఆహ్వానించలేదు స్వయంగా వారిని సృష్టించేటప్పుడు సైతం వారిని నాకు భాగస్వాములుగా చేసుకోలేదు. మార్గం తప్పించేవారిని సహాయకులుగా చేసుకోవడం నా పనికాదు. 52) వారి ప్రభువు వారితో ఇలా అనేరోజున వారు ఏమి చేస్తారు '' ఇప్పుడు పిలవండి మీరు, నాకు భాగస్వాములని మీరు భావిస్తున్న ఆ శక్తులను అప్పుడు వారు వారిని పిలుస్తారు. కాని వారు వారికి సమాధానం ఇవ్వరు. మేము వారి కొరకు ఒక వినాశ గుండాన్ని ఏర్పాటు చేస్తాము. 53) నేరస్థులందరూ ఆరోజు అగ్నిని చూస్తారు. ఇక తాము అందులో పడవలసి వుందని తెలుసుకుంటారు. దానినుండి తప్పించుకోవడానికి వారు ఏ ఆశ్రయాన్ని పొందలేరు.

---

<u>వాక్యాల సంబంధం</u> : వెనుకటి వాక్యాల్లో ఆ గుహ యువకులు ఏకత్వంపై నిలకడగా ఉండేవారని, వారు తమ ఇళ్ళను, మిత్రులను, ఇహలోక సుఖాలను వదలి ఆ గుహలో రక్షణ పొందారు. ఈ వాక్యాల్లో ఇద్దరు స్నేహితులు ఉండేవారని ఒకరు పేద విశ్వాసి, మరొకరు అవిశ్వాసి అని పేర్కొనడం జరిగింది.

అవిశ్వాసి విశ్వాసిని చూడు! నేను రెండు తోటలకు యజమానిని నాకు ఇల్లు వాకిలి ఉంది. సేవకులు ఉన్నారు. నేను ఈలోకంలో సుఖాల్లో తేలియాడుతున్నాను. ప్రళయం సంభవించదు. ఒకవేళ సంభవించినా అక్కడకూడా నేను సుఖాలలో ఉంటాను. మరి నువ్వు ఈ లోకంలో నీకేం లభించింది దుర్భర స్థితి తప్ప. పరలోకంలో కూడా నీ స్థితి ఇలాగే ఉంటుంది. విశ్వాసం వల్ల ఎటువంటి లాభమూ లేదు. అని హేళన చేసేవాడు అతరువాత అతని రెండు తోటలపై దైవశిక్ష అంతరించిది అవి నాశనమై పోయాయి. అప్పుడతను ''నేను సాటి కల్పించకుండా ఉంటే ఎంత బాగుండేది'' అని వాపోయాడు. ఈ సంఘటన ద్వారా విశ్వాసి పేదరికంలోనూ విశ్వాసం వల్ల సంతోషంగా, నిలకడగా ఉంటాడని రుజువు చేయబడింది.

27-53 వాక్యాల వ్యాఖ్యానం : 27 - ఈ వాక్యంలో సత్యతిరస్కారుల పర్యవసానాన్ని వారి గమ్యాన్ని గురించి ప్రస్తావించబడింది. అల్లాహ్(త) ప్రవక్త(స) ని ఇలా ఆదేశించాడు. మీ ప్రభువు యొక్క సత్యధర్మం వచ్చేసిందని ఇందులో ఎలాంటి అనుమానం లేదని, సాకులు వెదికే అవకాశం ఎంతమాత్రం లేదనీ, ప్రతి వ్యక్తికీ స్వాతంత్ర్య ఇవ్వటం అతడు

విశ్వసించనూ వచ్చు, తిరస్కరించనూ వచ్చు. అని ప్రజలకు ఉపదేశించండి. ఇంకా దుర్మార్గుల కొరకు నరకాగ్ని తయారు చేయబడి ఉందని, నీళ్ళు అడిగితే కరగించిన ఇనుము ఇవ్వబడుతుం జరుగుతుందని అది చాలా చెడ్డ నివాసం అని హెచ్చరించబడింది. ఇంకా విశ్వసించి సత్కార్యాలు చేసిన వారి ప్రతిఫలాన్ని అల్లాహ్(త) వృధా చేయడని వారిని స్వర్గంలో ప్రవేశింప చేస్తాడని ప్రస్తావించబడింది. (31,30).

32–23–27 వాక్యాల్లో అవిశ్వాసి అహంకారులుగా పేద ముస్లిముల వద్ద కూర్చోవడానికి సిగ్గుపడేవారు, చులకనగా భావించేవారు వారికి తమ ధనంవల్ల తమ జాతి వల్ల గర్వం కూడా ఉండేది. ఇందులో ఒక ఉదా : ఇవ్వబడింది. వారిద్దరిలో ఒకనికి అల్లాహ్(త) ద్రాక్షతోటలు ప్రసాదించాడు. వాటి మధ్య పొలాలు ఉండేవి. తోటలవల్ల, పంటలవల్ల చాలా లాభాలు వచ్చేవి.

33–పంటలుపొలాలు బాగా పండేవి. వాటివల్ల వాటి యజమాని గర్వానికి గురయ్యాడు. అతను తన స్నేహితునితో మాట్లాడుతూ నేను ధనవంతుడ్ని అని నువ్వు పేదవాడివి అని నాకు సేవకులు ఉన్నారని గర్వంగా అన్నాడు.

35–తన తోటల పట్ల, పొలాల పట్ల గర్వంగల,పరలోకాన్ని తిరస్కరించిన ఈ వ్యక్తి ఒకరోజు తనతోటలోనికి వెళ్ళాడు. నా తోటలు, పంటలు ఎల్లప్పుడూ ఇలాగే సస్యశ్యామలంగా ఉంటాయని, ఎన్నడూ కృశించవనీ భావించాడు. ఒకవేళ ప్రళయం వచ్చినా అల్లాహ్‌వద్ద కూడా నాకు సుఖాలు లభిస్తాయని భావించేవాడు. అల్లాహ్ వద్ద ఉన్నత స్థానం వల్లనే ఇవన్నీ నాకు లభించాయని భావించేవాడు. (50–41) ని కూడా చూడండి.

37– ఆ పేద విశ్వాసి అవిశ్వాసిని ఉపదేశించాడు. హెచ్చరించాడు. ప్రభువు పట్ల అవిధేయత చూపరాదని, అవిధేయత చాలా భయంకరమైనదని, ఆయనే నిన్ను సృష్టించాడని, మొదట మట్టి ద్వారా, ఆతరువాత నీచమైన నీటి బిందువుద్వారా, సృష్టించాడని హితబోధ చేశాడు. సురేబఖరహ్‌లో మిమ్మల్ని సృష్టించిన వాడే ఆరాధ్యుడు కాగలడని అతని తప్ప ఇతరులెవ్వరూ ఆరాధ్యులు కారని వివరించాడు.

39– నీవు నీ తోటను క్షేమంగా చూచిన వెంటనే నువ్వు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపి ఉండవలసింది. అల్లాహ్(త) నీకు ప్రసాదించిన అనుగ్రహాలపట్ల కృతజ్ఞత చూపి ఉండవలసింది. ''మాషా అల్లాహ్-లాఖువ్వత ఇల్లా బిల్లాహ్'' అని పలికి ఉండవలసింది. దీన్ని బట్టి తెలిసిందేమిటంటే మీకు ఏదైనా వస్తువు నచ్చిందనిపిస్తే ఇలా అనాలి.

ప్రవక్త (స) ఇలా అన్నారు. ''అబూహురైరహ్! నేను మీకు స్వర్గం నిధుల్లో ఒక నిధిని చూపెట్టమంటావా? అది ''లాహౌల-వలాఖువ్వత ఇల్లా బిల్లాహ్''. ఆ బూమూసా ద్వారా కూడా ఇలాటి ఉల్లేఖనే పేర్కొనబడింది. విశ్వాసి తన ప్రభువునుండి మంచినే ఆశిస్తాడు.

40– ''నా ప్రభువు నాకు ధనసంపదలు ఇవ్వకపోతే ఏమయింది పరలోకంలోనే తోటలకంటే ఉన్నతమైన తోటనాకు ప్రసాదిస్తాడని నమ్ముతున్నాను. నువ్వు నీ తోటల పట్ల గర్వంగా ఇవి ఎన్నటికీ నశించవు అని అంటున్నావే వాటిపై అల్లాహ్ తన శిక్ష పంపించగలడు. నిరంతర వర్షం పడితోట నాశనం కావచ్చు లేదా నీరు పరిమితం చేసి కూడా శిక్షించవచ్చు'' అని విశ్వాసి అన్నాడు. (30–67)

42–కృతఘ్నత వల్ల అతని తోటలు, పంటలు అన్నీ నాశనం అయిపోయాయి. అతని మిత్రుడు హెచ్చరించిన విధంగానే జరిగింది. తన తోటల,పొలాల ప్రేమలోపడి దైవాన్ని మరచిన అతనికి శిక్ష జరిగింది. అతను తన చేతులు నులుముకుంటూ ఉండిపోయాడు.

43-అతను తన స్నేహితులపట్ల, సంతానం పట్ల గర్వపడేవాడు. కాని వారిలో ఎవరూ అల్లాహ్‌కు వ్యతిరేకంగా అతనికి సహాయం చేయలేకపోయారు. స్వయంగా అతను కూడా ఏమీ చేయలేకపోయాడు.

44-అల్లాహ్ శిక్ష అవతరించి అతని తోటలను, పొలాలను పూర్తిగా పాడైపోయి కూడా పెల్లేకుండా చేసి వేసింది. కేవలం అల్లాహ్ ప్రీతి... కోసం చేయబడే సత్కార్యాలకు గొప్ప ప్రతిఫలం ఇవ్వబడుతుంది. వారి అంతం కూడా ప్రశంసించతగ్గదిగా, చూడముచ్చటగా ఉంటుందని పేర్కొనబడింది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్) (అహ్సనుల్ కబీర్)

45-46-రెండవ ఉదా. మానవ జీవితానిది ఇవ్వబడింది. వర్షం పడితే మొక్కలు మొలుస్తాయి. అవి మనోహరంగా కనబడతాయి. ఆ తరువాత వాటి రంగు మారిపోతుంది. అదే దాని అంతం మొదలవుతుంది. పూర్తిగా ఎండి పోతుంది. చివరికి దాన్ని గాలులు ఎగరేసుకుపోతాయి. మానవ జీవితంకూడా ఇటువంటిదే మానవుడు బాల్యంలో బలహీనుడుగా ఉంటాడు. మాట్లాడలేడు, నడవలేడు, తినలేడు, త్రాగలేడు, క్రమక్రమంగా బలవంతుడు అవుతాడు. ఆ తరువాత యవ్వనం వస్తుంది. వృద్ధాప్యం వస్తుంది. ఉన్న శక్తులన్నీ క్షీణిస్తాయి. చివరికి చావు వస్తుంది. ఇదేవిధంగా సంతానం, ధనం ఇహలోకపు ఆకర్షకాలు వాటిపట్ల అతిగా ప్రవర్తించటం పరలోక వినాశనానికి దారితీస్తుంది. ఇతర వివరాలకు (57-5-2) (10-25) (39-21) (57-5)ని చూడండి.

ఇవన్నీ అశాశ్వతమైనవనీ, నశించేవనీ, పరలోకంలో ఇవేవీ పనికిరావనీ, సత్కార్యాలే పరలోకంలో పనికివస్తాయని హితబోధచేయబడింది. శాశ్వతమైనవి ఏవి? దైవ ప్రార్థనలు, దైవనామాలు, సత్కార్యాలు, దైవస్మరణ, విధులు, అదనపు ప్రార్థనలు నిషిద్ధాలకు దూరంగా ఉండడం కూడా సత్కార్యాలే. వీటికి అల్లాహ్ వద్ద తప్పకుండా ప్రతిఫలం లభిస్తుంది.

47-49- ప్రాపంచిక విషయాల గురించి, సత్కార్యాల గురించి, తీర్పు దినం నాడు వాటి ప్రాముఖ్యత గురించి వివరించిన తరువాత తీర్పుదిన పరిస్థితులను గురించి ప్రస్తావించబడుతుంది. తీర్పు దినంనాడు కొండలను, పర్వతాలను, గాలితో నడిపించబడుతుందని లేదా వాటిని దుమ్ముధూళి మాదిరిగా గాలిలో ఎగురవేయబడుతుందని ప్రస్తావించబడింది. (27-28) (56-6,5) (56-49,50)లలో కూడా ఈ పరిస్థితులనే ప్రస్తావించడం జరిగింది.

మానవులందరూ అల్లాహ్‌ముందు వరుసక్రమంతో నిలబడతారు. అల్లాహ్ (తఆలా) వారితో ''మిమ్మల్ని మొదటిసారి సృష్టించినట్లే, ఈనాడు రెండవసారి, సజీవం చేసి మా ముందు నిలబెట్టాము అని అంటాడు ఓ తిరస్కరించిన ప్రజలారా! మీరు ప్రళయం రాదని, మరణానంతర జీవితం లేదనుకుంటుండేవారు. లెక్కలు తీసుకోవడం జరగదని మీరు భావించేవారు. భూలోకంలో ఇష్టం వచ్చినట్లు విర్రవీగేవారు, మా ప్రవక్తలను, మా దాస్యాన్ని తిరస్కరించేవారు'' అని గుర్తు చేయడం జరుగుతుంది.

<u>దాసుల కర్మల గ్రంధాలు:</u> దాసుల కర్మల చిట్టాలు అల్లాహ్ వద్దకు రప్పించబడతాయి. ప్రతి ఒక్కరి ఫలితాలు వారిచేతికి ఇవ్వబడతాయి. విశ్వాసునికి కుడిచేతిలో, అవిశ్వాసునికి ఎడమచేతిలో పాపాత్ములు తమ చిట్టాలలో చెడు కార్యాలను చూచి భయంతో వణికిపోతూ ఉంటారు. ఇంకా ఇలా అంటారు మా దురదృష్టం! ఇదేం గ్రంథం ఇందులో ఏదీ వదలబడలేదు ప్రతీదీ ఇందులో ఉంది. వీరు చేసినదంతా ఇక్కడ చూస్తారు. వారి కర్మల ప్రకారం వారికి ప్రతిఫలం ఇవ్వబడుతుంది. ఎవరిపట్లా ఎటువంటి అన్యాయం జరుగదు. చివరికి పాపాత్ములు నరకంలోనికి, పుణ్యాత్ములు స్వర్గంలోనికి వెళ్ళిపోవడం జరుగుతుంది (తైసీరుర్రహ్మాన్).

ఆ తరువాత షైతాన్ అడుగుజాడలపై నడవవద్దని, షైతాన్ మీ బద్ధ శత్రువని, మీ తండ్రి శత్రువుని ఎలా అనుసరిస్తున్నారనీ, ఇది చాలా ఘోరమైన పాపం అని, హెచ్చరించబడింది. భూమ్యాకాశాలను సృష్టించడంలో అల్లాహ్ షైతాన్నుండి ఎటువంటి సహాయమూ కోరలేదనీ అప్పడువాడి ఉనికే లేదని, మరి మీరు వాడిని, వాడి సంతతిని ఎందుకు ఆరాధిస్తున్నారని నా ఆరాధనను, విధేయతను ఎందుకు తిరస్కరిస్తున్నారని మీ అందరి సృష్టికర్తను నేనని షైతాన్ వాడి సంతతి దాసులను మార్గ భ్రష్టులుగా చేస్తారని హితబోధ చేయబడింది.

---

## 54-74 - వాక్యాల అనువాదం :

54) మేము ఈ ఖుర్ ఆన్‌లో ప్రజలకు పలువిధాలుగా హితబోధ చేశాము. కాని మానవుడు పరమ జగడాలమారి 55) వారిముందుకు మార్గదర్శకత్వం వచ్చినపుడు, దానిని స్వీకరించకుండా, తమ ప్రభువు సన్నిధానంలో క్షమాభిక్షను కోరకుండా వారిని అసలు ఏ విషయం వారించింది ఇది తప్ప. పూర్వపు జాతుల మాదిరిగానే వారూ నిరీక్షిస్తున్నారు. లేదా శిక్షను తమ ముందుకు వస్తూ ఉండగా చూడాలని వారు కోరుకుంటున్నారు. 56) మేము ప్రవక్తలను శుభవార్తను అందజేసేందుకు, హెచ్చరించేందుకు, తప్ప మరే ఉద్దేశ్యంతోనూ పంపము. కాని అవిశ్వాసులు అసత్యం ద్వారా సత్యాన్ని ఖండించడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారు వాక్యాలనూ, హెచ్చరికలనూ హాస్యంగా తీసుకున్నారు. 57) తన ప్రభువు వాక్యాలను అతనికి వినిపించి హితోపదేశం చేయగా, వాటికి విముఖుడై తనకు తానే చేతులారా చేసుకున్న దానియొక్క దుష్టపరిణామాన్ని మరిచిపోయే వ్యక్తికంటే దుర్మార్గుడెవడు కాలగలడు. వారి హృదయాలకు మేము గలేబులు తొడిగాము. అవి వారిని ఖుర్ ఆన్‌ను అర్థం చేసుకోనీయవు. వారి చెవులకు మేము చెవుడు కలిగించాము. నావు వారిని సన్మార్గం వైపునకు ఎంత పిలిచినా, వారు ఈ స్థితిలో ఏనాటికీ సన్మార్గాన్ని పొందలేరు. 58) నీ ప్రభువు ఎంతో మన్నించేవాడు, కరుణించే వాడూను, వారి చేష్టలకు ఆయన వారిని పట్టుకోదలిస్తే, తొందరగానే శిక్షను పంపి ఉండేవాడు. కాని వారి శిక్షకోసం ఒక సమయం నిర్ణయించబడి ఉన్నది. దానినుండి తప్పించుకుని పారిపోయే ఏ మార్గాన్నీ వారు పొందలేరు. 59) శిక్షకు గురి అయిన ఈ పట్టణాలు మీ ఎదుట వున్నాయి. వారు దుర్మార్గం చేయగా మేము వారిని నాశనం చేశాము. వారిలోని ప్రతి ఒక్కరి వినాశనానికి మేము సమయం నిర్ణయించి ఉంచాము. 60) మూసా తన సేవకునితో ఇలా అన్నప్పుడు ''రెండు నదుల సంగమ స్థలానికి చేరనంత వరకు నేను నా ప్రయాణాన్ని ఆపను, లేదా నేను చాలాకాలం వరకు నడుస్తూనే ఉంటాను. 61) అయితే వారు వాటి సంగమ స్థలానికి చేరినప్పుడు వారు తమ చేపను మరచిపోయారు. అది సముద్రంలోకి సొరంగం గుండా పోయినట్లు దూసుకు

ع وَلَقَدْ صَرَّفْنَا فِيْ هٰذَا الْقُرْاٰنِ لِلنَّاسِ
مِنْ كُلِّ مَثَلٍ ۭ وَكَانَ الْاِنْسَانُ اَكْثَرَ شَيْءٍ
جَدَلًا ۝٥٤ وَمَا مَنَعَ النَّاسَ اَنْ يُّؤْمِنُوْٓا اِذْ جَاۗءَهُمُ
الْهُدٰى وَيَسْتَغْفِرُوْا رَبَّهُمْ اِلَّآ اَنْ تَاْتِيَهُمْ
سُنَّةُ الْاَوَّلِيْنَ اَوْ يَاْتِيَهُمُ الْعَذَابُ قُبُلًا ۝٥٥
وَمَا نُرْسِلُ الْمُرْسَلِيْنَ اِلَّا مُبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ ۚ
وَيُجَادِلُ الَّذِيْنَ كَفَرُوْا بِالْبَاطِلِ لِيُدْحِضُوْا
بِهِ الْحَقَّ وَاتَّخَذُوْٓا اٰيٰتِيْ وَمَآ اُنْذِرُوْا هُزُوًا ۝٥٦
وَمَنْ اَظْلَمُ مِمَّنْ ذُكِّرَ بِاٰيٰتِ رَبِّهٖ فَاَعْرَضَ
عَنْهَا وَنَسِيَ مَا قَدَّمَتْ يَدٰهُ ۭ اِنَّا جَعَلْنَا عَلٰي
قُلُوْبِهِمْ اَكِنَّةً اَنْ يَّفْقَهُوْهُ وَفِيْٓ اٰذَانِهِمْ وَقْرًا ۭ
وَاِنْ تَدْعُهُمْ اِلَى الْهُدٰى فَلَنْ يَّهْتَدُوْٓا اِذًا اَبَدًا ۝٥٧
وَرَبُّكَ الْغَفُوْرُ ذُو الرَّحْمَةِ ۭ لَوْ يُؤَاخِذُهُمْ بِمَا
كَسَبُوْا لَعَجَّلَ لَهُمُ الْعَذَابَ ۭ بَلْ لَّهُمْ مَّوْعِدٌ
لَّنْ يَّجِدُوْا مِنْ دُوْنِهٖ مَوْىِٕلًا ۝٥٨ وَتِلْكَ الْقُرٰٓى
اَهْلَكْنٰهُمْ لَمَّا ظَلَمُوْا وَجَعَلْنَا لِمَهْلِكِهِمْ
ع مَّوْعِدًا ۝٥٩ ۧ وَاِذْ قَالَ مُوْسٰى لِفَتٰىهُ لَآ اَبْرَحُ حَتّٰٓى
اَبْلُغَ مَجْمَعَ الْبَحْرَيْنِ اَوْ اَمْضِيَ حُقُبًا ۝٦٠ فَلَمَّا بَلَغَا
مَجْمَعَ بَيْنِهِمَا نَسِيَا حُوْتَهُمَا فَاتَّخَذَ سَبِيْلَهٗ
فِي الْبَحْرِ سَرَبًا ۝٦١

فَلَمَّا جَاوَزَا قَالَ لِفَتٰىهُ اٰتِنَا
غَدَآءَنَا ؗ لَقَدْ لَقِيْنَا مِنْ سَفَرِنَا هٰذَا نَصَبًا ﴿٦٢﴾
قَالَ اَرَءَيْتَ اِذْ اَوَيْنَآ اِلَى الصَّخْرَةِ فَاِنِّيْ نَسِيْتُ
الْحُوْتَ ۡ وَمَآ اَنْسٰىنِيْهُ اِلَّا الشَّيْطٰنُ اَنْ اَذْكُرَهٗ ۚ
وَاتَّخَذَ سَبِيْلَهٗ فِي الْبَحْرِ ۖ عَجَبًا ﴿٦٣﴾ قَالَ ذٰلِكَ
مَا كُنَّا نَبْغِ ۖ فَارْتَدَّا عَلٰٓى اٰثَارِهِمَا قَصَصًا ﴿٦٤﴾
فَوَجَدَا عَبْدًا مِّنْ عِبَادِنَآ اٰتَيْنٰهُ رَحْمَةً مِّنْ
عِنْدِنَا وَعَلَّمْنٰهُ مِنْ لَّدُنَّا عِلْمًا ﴿٦٥﴾ قَالَ لَهٗ

مُوْسٰى هَلْ اَتَّبِعُكَ عَلٰٓى اَنْ تُعَلِّمَنِ مِمَّا
عُلِّمْتَ رُشْدًا ﴿٦٦﴾ قَالَ اِنَّكَ لَنْ تَسْتَطِيْعَ
مَعِيَ صَبْرًا ﴿٦٧﴾ وَكَيْفَ تَصْبِرُ عَلٰى مَا لَمْ تُحِطْ
بِهٖ خُبْرًا ﴿٦٨﴾ قَالَ سَتَجِدُنِيْٓ اِنْ شَآءَ اللّٰهُ صَابِرًا
وَّلَآ اَعْصِيْ لَكَ اَمْرًا ﴿٦٩﴾ قَالَ فَاِنِ اتَّبَعْتَنِيْ
فَلَا تَسْـَٔلْنِيْ عَنْ شَيْءٍ حَتّٰٓى اُحْدِثَ لَكَ مِنْهُ
ذِكْرًا ﴿٧٠﴾ فَانْطَلَقَا ۪ حَتّٰٓى اِذَا رَكِبَا فِي السَّفِيْنَةِ
خَرَقَهَا ۭ قَالَ اَخَرَقْتَهَا لِتُغْرِقَ اَهْلَهَا ۚ لَقَدْ
جِئْتَ شَيْـًٔا اِمْرًا ﴿٧١﴾ قَالَ اَلَمْ اَقُلْ اِنَّكَ لَنْ
تَسْتَطِيْعَ مَعِيَ صَبْرًا ﴿٧٢﴾ قَالَ لَا تُؤَاخِذْنِيْ بِمَا
نَسِيْتُ وَلَا تُرْهِقْنِيْ مِنْ اَمْرِيْ عُسْرًا ﴿٧٣﴾
فَانْطَلَقَا ۪ حَتّٰٓى اِذَا لَقِيَا غُلٰمًا فَقَتَلَهٗ ۙ قَالَ اَقَتَلْتَ
نَفْسًا زَكِيَّةً ۢ بِغَيْرِ نَفْسٍ ۭ لَقَدْ جِئْتَ شَيْـًٔا نُّكْرًا ﴿٧٤﴾

منزل ٤

పోయింది. 62) ముందుకుపోయిన తర్వాత మూసా తన సేవకునితో ఇలా అన్నాడు'' మా టిఫిన్ తీసుకురా మనం ఈనాటి ప్రయాణంలో బాగా అలసిపోయూవము'' 63) సేవకుడు ఇలా అన్నాడు '' ఏమయిందో చూశారా! మనం ఆ బండరాయి వద్ద విశ్రాంతికై ఆగినప్పుడు నాకు చేప విషయమే జ్ఞాపకం లేకుండా పోయింది. షైతాను నన్ను ఏమరపాటుకు గురిచేశాడు. దాన్ని ప్రస్తావించడమే మరిచి పోయూను. చేప విచిత్రంగా బయటపడి సముద్రంలోకి వెళ్ళిపోయింది. 64) మూసా మనం వెదకుతూ వచ్చింది దీని గురించే కదా! అని అన్నాడు. వారు ఉభయులు తమ అడుగుజాడలగుండా వెనక్కి తిరిగివెళ్ళారు. 65) అక్కడ వారు మా దాసులలోని ఒక దాసుని కనుగొన్నారు. మేము అతనికి మా కారుణ్యాన్ని ప్రసాదించాము. మా తరుపునుండి ఒక ప్రత్యేక జ్ఞానాన్ని ప్రసాదించావము. 66) మూసా అతనితో ఇలా అన్నాడు. ''మీరునేర్చుకున్నాజ్ఞానానీ మీరు నాకు కూడా బోధించేందుకు నేను మీ వెంట ఉండవచ్చా? 67) అతను ఇలా అన్నాడు ''మీరు నా విషయంలో సహనం పాటించలేరు. 68) అసలు మీకు తెలియని విషయాన్ని గురించి సహనం చూపడం మీకు ఎలా సాధ్యం'' 69) ఇలా అన్నాడు '' ఇన్షా అల్లాహ్ మీరు నన్ను సహనశీలునిగా చూస్తారు. ఏ వ్యవహారంలోనూ నేను మీకు వ్యతిరేకత చూపను. 70) అతను ఇలా అన్నాడు ''మంచిది ఒకవేళ మీరు నన్ను అనుసరించదలిస్తే నేను మీతో ప్రస్తావించేవరకు నన్ను ఏ విషయం అడగకండి.'' 71) అప్పుడు వారు ఉభయులూ బయల్దేరారు. చివరకు వారు ఒక పడవ ఎక్కినపుడు ఆ వ్యక్తి పడవకు రంధ్రం చేశాడు. మూసా ఇలా అన్నాడు ''పడవలో ఉన్న వారందరినీ ముంచడడానికి మీరు దానికి రంధ్రం చేశారు. మీరు చేసింది దారుణమైన పనే. 72) అతనిలా అన్నాడు ''మీరు నాపట్ల సహనం వహించలేరని నేను మీతో చెప్పలేదా?'' 73) మూసా ఇలా అన్నాడు ''మరచిపోయి చేసినదానికి నన్ను తప్పు పట్టకండి నా విషయంలో కఠినంగా వ్యవహరించకండి 74) వారు ప్రయాణం సాగించారు. చివరకు వారికి ఒక బాలుడు కలిశాడు; ఆ వ్యక్తి ఆ బాలుణ్ని చంపివేశాడు మూసా ఇలా అన్నాడు ''మీరు ఒక అమాయకుని ప్రాణాన్ని తీశారు. వాస్తవానికి అతడు ఎవరినీ హత్యచేయలేదు కదా! మీరు చేసిన పని చాలా చెడ్డది.''

<u>వాక్యాల అనుబంధం :</u> వెనుకటి వాక్యాల్లో ఇద్దరు వ్యక్తులగురించి ప్రస్తావించబడింది. అందులో ఒకడు అవిశ్వాసి మరొకరు విశ్వాసి. ఈ వాక్యాల్లో ఇహలోకం నిలకడలేనిదని, అశాశ్వతమైనదని, నశించేదని పేర్కొనబడింది. ఆ తరువాత మూసా (అ) మరియు ఖజర్‌ల సంఘటన పేర్కొనబడింది. ఇందులో మంచి గుణపాఠం, హితబోధ వున్నాయి.

54– ఖుర్ ఆన్ మంచి ఉదాహరణలు ఇచ్చి, అనేకరకాలుగా, అనేక విధాలుగా హితబోధ చేస్తుంది. కాని మానవుడు అందులో కూడా లోపాలు వెదుకుతాడు. ఇలా అహంకారులే, ధిక్కారులే కాదు ఒక్కోసారి మంచివారు కూడా చేస్తారు.

అలీ(ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. "ఒక రాత్రి ప్రవక్త(స) మా వద్దకు వచ్చారు. మా ఇద్దరినుద్దేశించి ఇలా అన్నారు "మీరిద్దరూ తహజ్జుద్ నమాజ్ ఎందుకు చదవరు?" నేనిలా అన్నాను " ఓ అల్లాహ్ ప్రవక్తా! మా ప్రాణాలు అల్లాహ్ చేతుల్లో వున్నాయి. ఆయన మేము లేవాలని అనుకుంటే మేము లేచిపోతాము. ఇది విని ప్రవక్త(స) వెంటనే అక్కడినుండి వెనక్కి తిరిగిపోయారు. ఇంకా తన తోడపై కొట్టి ఇలా అన్నారు. కాని మానవుడు చాలా విషయల్లో జగడాలమారిగా వున్నాడు. (బుఖారి) (తైసురుర్రహ్మాన్)

57-అల్లాహ్ వాక్యాలపట్ల హీనంగా ప్రవర్తించిన వారికన్నా ఎవరూ దుర్మార్గులు కాగలరని పేర్కొనబడింది. అల్లాహ్ (త) వారిని అనేక సూచనలద్వారా సన్మార్గంలోనికి తేవడానికి హితబోధ చేశాడు. కాని వారు వాటినుండి లాభం పొందలేదు. తమ పాపాలను విడిచిపెట్టలేదు. వారు అవిశ్వాసాన్ని విశ్వాసంపై ప్రాముఖ్యతనిచ్చారు. అప్పుడు అల్లాహ్ వారి హృదయాలను కప్పివేశాడు. వారిని చెవిటివారిగా చేసివేశాడు. ఆ తరువాత తన ప్రవక్తతో "మీరు ఆ అవిశ్వాసులను సత్యసందేశాన్ని అందచేసినా వారు ఎన్నడూ స్వీకరించరని హితబోధ చేశాడు. (తైసీరుర్రహ్మాన్). మూసాలాంటి గొప్ప ప్రవక్తకు ఏంజరిగిందో మీకు గుర్తులేదా? సహీబుఖారీలో ఇలా ఉంది. ఒక సారి అందరికంటే గొప్ప జ్ఞాని ఎవరు అని మూసాని ప్రశ్నించడం జరిగింది. మూసా(అ) నేను అని సమాధానమిచ్చారు. ఎందుకంటే నేను దైవ ప్రవక్తను అందువల్లనేను అందరికంటే గొప్ప జ్ఞానిని అని మూసా (అ) భావించారు. కాని అల్లాహ్ జ్ఞానంలో మరో విషయం ఉంది. అందువల్ల "అడవిలోకి పోయి మా ఫలానా దాసుని వద్ద విద్యనభ్యసించమని మూసాను ఆదేశించాడు. ఈ సంఘటనను ఇక్కడ పేర్కొనడం జరిగింది.

మీరు దాసుడైన ఖిజర్ని కలిసి అతనివద్ద విద్యనేర్చుకోండి. మూసా తన సేవకుడ్ని వెంటబెట్టుకొని ఆ వ్యక్తి వద్దకు బయల్దేరాడు. ఆ వ్యక్తి రెండు సముద్రాలు కలిసే సంగమం వద్ద ఉంటాడని తెలియజేయబడింది. ఆ ప్రదేశం చేరే వరకు ఆగేది లేదని నిర్ణయించుకున్నారు. వారిద్దరూ ఆ ప్రదేశానికి చేరుకున్న తర్వాత అక్కడ చేపను మర్చిపోయారు. దాన్ని కోల్పోయిన చోట ఆ వ్యక్తి లభిస్తాడని ముందే తెలియజేయబడింది. ఆ చేప వింతైన రీతిలో సముద్రంలోకి వెళ్ళిపోయింది. వారు ఇంకా ముందుకు సాగారు. మూసా(అ) తన సేవకునితో మనం తెచ్చిన టిఫిన్ తెమ్మని అన్నాడు. అప్పుడు ఆ సేవకుడు " మనం విశ్రాంతి తీసుకొన్న చోట అది సముద్రంలోకి వెళ్ళిపోయింది. అని అన్నాడు. అప్పుడు మూసా(అ) ఆ ప్రదేశమే మనకి కావలసింది. అని అన్నాడు. ఇద్దరూ కలిసి వెనక్కి తిరిగి ఆ గమ్యాన్ని చేరుకున్నారు. అక్కడకు చేరుకొని ఆ వ్యక్తిని కలుగొన్నారు. అల్లాహ్(త) తన కారుణ్యం ద్వారా అతనికి దివ్యజ్ఞానాన్ని ప్రసాదించాడు. కొంత అగోచర జ్ఞానాన్ని నేర్పాడు. అలాంటిది మూసా (అ) వద్ద కూడా లేదు. చాలామంది అభిప్రాయం ఇదే. ఇబ్నెఅబ్బాస్ ఏకాభిప్రాయంగా అభిప్రాయపడుతున్నారు.

మూసా(అ) అతన్ని కలిసి నేను మీవద్ద దివ్యజ్ఞానాన్ని నేర్చుకోవాలని వచ్చాను అని అన్నాడు. అప్పుడు ఖజర్(అ) మూసాతో మీకివ్వబడిన జ్ఞానం చాలదా? మీకివ్వబడిన గ్రంథం చాలదా? మీపై దైవవాణి అవతరిస్తుంది. నాదగ్గరున్న జ్ఞానం మీకు తగదు. మీ దగ్గరున్న జ్ఞానం నాకు తగదు అన్నాడు. అక్కడే వున్న ఓ పిచ్చుక తనముక్కును సముద్రంలోకి ముంచితీసింది. అప్పుడు ఖజర్(అ) మూసాతో మీ జ్ఞానం నా జ్ఞానంకంటే గొప్పది అల్లాహ్ జ్ఞానం. అందరిజ్ఞానం కంటే గొప్పది అని అన్నారు. దీనివల్ల తెలిసిందేంటంటే అల్లాహ్ తను కోరిన వారికి దివ్యజ్ఞానాన్ని ప్రసాదిస్తాడు.

66) మూసా (అ) వినయ విధేయతలతో ఖిజర్ని తమకు దివ్యజ్ఞానం నేర్పమని ప్రాధేయపడ్డాడు. ఒక్కోసారి గొప్పజ్ఞాని కూడా తనకు తెలియని దాని నేర్చుకుంటాడు అల్లాహ్ (త) మూసాకుతౌరాతును ప్రసాదించాడు. అందులో ఆదేశాలు, ఇతర విద్యాజ్ఞానాలు ఉన్నాయి. ఇంకా అతనిపై దైవవాణి అవతరించబడేది. ఖిజర్ కి మాత్రం ప్రత్యేక జ్ఞానం ప్రసాదిస్తాడని తెలుస్తుంది.

చాలామంది మార్గభ్రష్టులు దీన్ని ఆధారంగా [illegible] వలీవలీకంటే ఉన్నతుడని ప్రగల్భాలు పలుకుతారు. కాని ఇది స్పష్టమైన అవిశ్వాసం. దీనికి సమాధానం ఒక్కోసారి [illegible] పండితుడు కూడా ఒక పండితుడి వద్ద విద్య నేర్చుకుంటాడు? అని ఫత్‌హుల్ బయాన్ రచయిత అంటున్నారు.

67–ఖజర్ ఇలా అన్నారు ''అల్లాహ్ నాకు ప్రసాదించిన జ్ఞానాన్ని నీ ముందు ప్రదర్శిస్తే నీవు సహనం పాటించలేవు. దాన్ని వ్యతిరేకిస్తావు. నాకు ఇవ్వబడినవి నాకే ప్రత్యేకం [illegible] నీకే ప్రత్యేకం. మీరు దైవప్రవక్త అందువల్ల నాకు ఇచ్చిన జ్ఞానాన్ని ప్రదర్శిస్తే మీరు సహించలేరు. ఎందుకంటే అది మీకు షరీ అత్ ప్రకారం నిషిద్ధం , చెడూను.

69–మూసా(అ) ఆ విద్య నేర్చుకోవాలని కఠిన నిశ్చయం తీసుకున్నారు. అందువల్లనే సహనం పాటిస్తానని, నాకు నచ్చకపోయినా వ్యతిరేకించనని అన్నారు.

70–ఖిజర్ ఇలా అన్నారు మీరు జ్ఞానం నేర్చుకోవాలని నావెంట ఉండడాన సిద్ధంగా ఉంటే, మీకు నచ్చని విషయాలగురించి నన్ను ప్రశ్నించకండి. నా అంతట నేనే మీకు తెలియపరుస్తాను.

71–సహీబుఖారీలో ఇలా ఉంది ''వారిద్దరూ [illegible] సముద్రతీరానికి బయలుదేరారు. ఒక పడవ కనపడింది. ఆ ఓడ యజమాని ఖిజర్‌ని గుర్తుపట్టాడు. అద్దె తీసుకోకుండా వారిని పడవపైకి ఎక్కించాడు. కొంతసేపు తర్వాత ఖిజర్ పడవలో లోపం కల్పించడానికి దానిగోడలో కన్నం వేశాడు. మూసా ఇలా అన్నారు ''మీరు ఈ పడవకు కన్నం వేసి పడవలో ఉన్న వారందరిని ముంచాలని చూస్తున్నారు. మీరు మహాపరాధం చేశారు. పడవను పాడు చేశారు. నిరపరాధులను నాశనం చేయాలని కోరారు. కృతజ్ఞతకు బదులు కృతఘ్నత చూపారు. ఖిజర్ తన షరతును మూసాకు గుర్తు చేశారు. ఇవన్నీ మీకు తెలియని విషయాలు దేన్నీ మీరు వ్యతిరేకించరాదు. మరచిపోయాను మన్నించండి అని మూసాను అన్నారు.

74– పడవప్రయాణం అనంతరం ఇద్దరూ నడుస్తూ పోయారు. ఒకచోట కొందరు యువకులు ఆడుకుంటున్నారు. ఖిజర్ వారిలోని ఒకడ్ని నరికివేశాడు. ఉబయ్ బిన్ క అబ్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ప్రవక్త(స) ఇలా ఉపదేశించారు'' ఖిజర్ చంపిన యువకుడు అవిశ్వాసి పెద్దవాడై తన తల్లిదండ్రుల్ని అవిశ్వాసాన్ని అవలంబించమని వత్తిడి చేస్తాడు మూసా దీన్ని చూచి సహనం పాటించలేకపోయారు. ఒక నిరపరాధిని మీరు చంపారు అని అన్నారు. ఇది వెనకటి దానికన్నా ఘోరమైన పాపం అని అన్నారు. ఏదో కారణం ఉంటుంది. అందుకే చంపారు అనే విషయం మూసా (అ) మరచిపోయారు.

★★★★★